

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

ఆదివారం 25-01-2026 పేజీలు : 24




# ప్రేమ మైకం.. భవిష్యత్ శూన్యం





2వ పేజీలో

- ప్రేమ పేరుతో నాశనం అవుతున్న యువత..!
- అనేక ఘటనల తో అంధకారం
- పెడదారి పట్టిస్తున్న సోషల్ మీడియా పరిచయాలు
- పరిణతి లేని నిర్ణయాలు తీసుకుంటున్న యువత
- ప్రేమ పేరుతో హింసకు బలైపోతున్న యువతులు

# అప్పన్న కొండపై

## నేడు రథసప్తమి వేడుకలు

- దివ్య వైభవంతో ఆలయం
- భక్తుల రాకకు విస్తృత ఏర్పాట్లు







3వ పేజీలో

# తీరంలో సందడి...









- మంత్రుల చేతుల మీదుగా విశాఖ ఉత్సవ్ శుభారంభం
- ఆర్కే బీచ్ వేదికగా పండుగ వాతావరణం
- సాగరం నుంచి శిఖరం వరకు నినాదంతో ఉత్సవాలు
- హెలికాప్టర్ రైడ్స్ తో ఆకాశ విహారం
- పారా గ్లైడింగ్ - అడ్వెంచర్ స్పోర్ట్స్ కు భారీ స్పందన
- జానపద కళలతో ఉత్తరాంధ్ర వైభవం
- బాణసంచాతో ఆకాశంలో రంగుల విందు
- స్థానిక కళాకారులకు పెద్ద పీట
- తొమ్మిది రోజుల పాటు పర్యాటక మహోత్సవం

2వ పేజీలో

# డిసెంబర్ రికవరీ మేళా

- ☆ డిసెంబర్ నెలలో 77 కేసులు నమోదు
- ☆ ప్రత్యేక బృందాల ఏర్పాటుతో నేరాల ఛేదన
- ☆ 44 కేసుల్లో 42 నిందితుల అరెస్టు
- ☆ రూ.1 కోటి 7 లక్షల విలువైన ఆస్తి స్వాధీనం
- ☆ బంగారం, వెండి, వాహనాలు,నగదు రికవరీ

6లో







# ప్రేమ మైకంలో భవిష్యత్తు శూన్యం

- క్షణికావేశంలో ఆత్మహత్యలు
- విషాదానికి కారణమవుతున్న సామాజిక, కుటుంబ కారణాలు
- మాయ మాటలతో మోసపోయిన ఎందరో యువతలు..!
- కాలేజ్ అధ్యాపకులు,తల్లిదండ్రులు బాధ్యత తప్పనిసరి
- అవగాహన కార్యక్రమాలతో తప్పనున్న ముప్పు..!

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

ప్రేమఅంటే రెండక్షరాల పదం మాత్రమే కాదు. ప్రేమంటే ఒకరిపై ఒకరికి కలిగే ఆకర్షణ అంతకంటే కాదు.. ప్రేమంటే ఒకరంటే ఒకరికి ఏర్పడ్డ గౌరవం, అభిమానం. 'ప్రేమంటే ఆక్రమణ కాదు.. ఆరాధన' అన్నాడు చలం. ప్రేమించటమే కాదు.. ప్రేమించబడటమూ గొప్పేనని మరో కవీశ్వరుడి మాట. మరి.. ఇంత మధురమైన, పవిత్రమైన ప్రేమ నేడు యువతకు మధుర జ్ఞాపకాలను ఇవ్వటానికి బదులు భయంకరమైన అనుభవాలను మిగుల్చుతోంది. చదువుకొని.. లైఫ్ లో సెటిల్ అవ్వాల్సిన వయసులో పెడదారి పట్టి తమ జీవితాలను కోల్పోతున్నారు. ప్రేమ,ఆకర్షణ పేరుతో నేటి యువత పరిణతి లేని నిర్ణయాలు తీసుకుంటూ, క్షణికావేశంలో ఆత్మహత్యల ఊబిలో కూరుకుపోతున్నారు. విద్యా ఒత్తిడి,సోషల్ మీడియా ప్రభావం వల్ల తప్పుదోవ పడుతూ జీవితాలను, తల్లిదండ్రుల ఆశలను నాశనం చేసుకుంటున్నారు. ఈ 'ప్రేమ' జంటలు సామాజిక, కుటుంబ కారణాల వల్ల తరచుగా విషాదకరమైన అంతానికి దారితీస్తున్నాయి. శారీరక ఆకర్షణను ప్రేమగా భ్రమపడి, పరిణతి చెందని మనసులతో నిర్ణయాలు తీసుకుని జీవితాలను కోల్పోతున్నారు. ప్రేమలో విఫలం కావడం, కుటుంబ సభ్యుల మందలింపులు లేదా సామాజిక ఒత్తిళ్లతో యువత తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియా పరిచయాలు యువతను పెడదారి పట్టిస్తున్నాయి. కులాంతర,మతాంతర ప్రేమ వ్యవహారాల వల్ల కూడా యువత హత్యలకు గురవుతున్నారు.

అలాగే పెరుగుతున్న విద్యా ఒత్తిడి, జీవనశైలి మార్పుల వల్ల యువత ఆందోళన, నిరాశకు లోనవుతున్నారు.

## తెలిసి తెలియని వయసులో..

నేటి సమాజంలోని యువత తెలిసీతెలియని వయస్సులో ప్రేమ మైకంలో పడి తమ బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు. ప్రేమ పేరుతో తొందర పాటుతో పెళ్లి చేసుకుని, అతి తక్కువ కాలంలో వారి జీవితాలను అంధకారం చేసుకుంటున్నారు. ప్రేమించి మోసం చేసాడని ఒకరు, ప్రేమించి పెళ్లి చేసుకుని ఇప్పుడు వద్దంటున్నాడని మరొకరు.. ఇలాంటి సంఘటనలు నిత్యం చూస్తూనే ఉన్నాం. ప్రేమ మైకంలో చిక్కుకుని మోసపోతున్నారు.

కొందరు మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకోవడం లేదా హత్యలు చేయడానికి కూడా వెనకడుగు వేయకపోవడం జరుగుతుంది.

## పెడదారి పడుతున్న యువత..

చదువుకుని లైఫ్‌లో సెటిల్ అవ్వాల్సిన వయసులో పెడదారి పట్టి తమ జీవితాలను కోల్పోతున్నారు.తాము ఏం చేసినా శిక్ష పడదనే ధోరణి కూడా కొన్ని వర్గాల యువతలో పెరుగుతోంది. తననే ప్రేమించాలని, లేదంటే యాసిడ్? పోస్తామని బెదిరించటం, కత్తులతో దాడి చేయటం, గొంతు నులుమి చంపటం వంటి ఘటనలను బట్టి మన యువత ఎంత బలహీన మనస్కులుగా ఉన్నారో తెలుస్తోంది. ముక్కుపచ్చలారని వయసులోనే ప్రేమ పేరుతో జరిగే హింసకు బలైపోయిన యువతుల ఉదంతాలు, పెద్దలు తమ ప్రేమను అంగీకరించరనే భయంతో ఉసురు తీసుకుంటున్న ప్రేమికుల ఆత్మహత్యలు, కులం పేరుతో జరిగే పరువుహత్యలను తలచుకున్నప్పుడు మనం 21వ శతాబ్దంలో ఉన్నామా లేదా అనే అనుమానం కలుగుతోంది.

## తొందర పాటు నిర్ణయాలు..

చిన్న వయసులో చిగురిస్తూన్న ప్రేమ వ్యవహారం కారణంగా వారు క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఏది నిజం.. ఏది అబద్ధం తెలుసుకోలేని వయసులో ప్రేమాయణం సాగిస్తున్నారు.16 ఏళ్ల నుండి 18 ఏళ్ల లోపు మైనర్ యువతల భవిష్యత్తు ప్రేమ ప్రేముతో అంధకారంగా మారుతుంది. ఏమి జరుగుతోంది తెలియక ముందే ప్రేమ



పేరుతో ఆత్మహత్యలతో తమ విలువైన జీవితాలను చిదేమేసుకుంటున్నారు. మైనర్ యువతులను ప్రేమ పేరుతో మృత్య ఒడిలోకి చేరుస్తున్న ఘటనలు చోటు చేసుకోవడం విచారకరం. కళాశాల కాలేజీల్లో కౌన్సిలింగ్ లేకపోవడంతో పిల్లలు భవిష్యత్ పై తల్లిదండ్రుల్లో ఆందోళన చెందుతున్నారు. నగరంలో అత్యధికంగా మైనర్ యువతే ప్రేమ పేరుతో నరకం బారిన పడుతున్నారు. తల్లిదం డ్రులు, ఉపాధ్యాయుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో యువత గాడి తప్పు తున్నారు.

## పెరిగిపోతున్న ఘాతుకాలు..

ఉన్మాదుల ఘాతుకాలకు ముక్కు పచ్చలారని యువతులు బలైపోయిన ఘటనను మీడియాలో చూసిన ప్రతిసారీ మన పిల్లలు సురక్షితమేనా అని ఆడపిల్లల తల్లిదండ్రుల మనసులో ఒక తెలియని భయం కలుగుతోంది.సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, కుటుంబ, ఆర్థిక వ్యవస్థలలో అనేక మార్పొలొచ్చాయి.ఈ కారణంగా విదేశీ జీవనశైలి, స్వేచ్ఛగా జీవించాలనే ధోరణి, చిన్న వయసులోనే కార్పొరేట్ కొలువులు దక్కటంతో తమకు నచ్చిన దారిలో నడవాలనే ఆలోచనతో యువత ముందుకు సాగటం నేడు మనం చూస్తున్నాం. ఈ క్రమంలో ప్రేమలో ఉన్న యువతీ యువకులు ప్రేమికులుగా కలిసి సహజీవనం చేయటం నగరాల్లో సాధారణమైన అంశంగా మారింది. దీనిని సమాజపు అంగీకారం పూర్తిగా లేకున్నా.. న్యాయ వ్యవస్థ దీనికి జై కొట్టింది. దీంతో ప్రేమికులు తమ కుటుంబాలకు పర్యవేక్షణకు దూరంగా జీవిస్తున్నారు.అయితే,ఈ సహజీవన సమయంలో వారి మధ్య అపార్థాలతో విభేదాలు తలెత్తినప్పుడు క్షణికావేశంలో ఉన్మాదులుగా మారుతున్న ప్రియుడు లేక ప్రియురాలు తమ పార్ట్నర్లను ముక్కలు, ముక్కలుగా నరుకుతున్న వైనం ఆందోళనకలిగిస్తోంది.

## కులాల పట్టింపులు..

మరోవైపు ప్రేమ వైఫల్యంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలూ పెరుగుతున్నాయి. వేరే కులం అబ్బాయిని ప్రేమించిందనే కారణంతో పరువు హత్యలకు దిగుతున్న సందర్భాలూ తక్కువేం కాదు. గతంలోని మూఢ నమ్మకాలు, పెళ్లిళ్ల విషయంలో కులాల పట్టింపులు ఇప్పుడు కాస్త



తగ్గాయి.తమ బిడ్డల భవిష్యత్తు బాగుంటుందనే నమ్మకం కుదిరిన చోట పెద్దలు సైతం కులాల పట్టింపులను పక్కన పెట్టేస్తున్నారు. పెద్దలను ధిక్కరించి ప్రేమ వివాహాలు చేసుకొని, కొంత కాలానికి పెద్దల దీవెనలు పొందుతున్నారు. అయితే, ఇలాంటి విషయంలో ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవటంలో యువత ఫెయిల్ అవుతోంది. పిరికితనంతో మరణమొక్కటే పరిష్కారం అనే ధోరణి పెరిగిపోతోంది. యువతలో పెరుగుతున్న ఈ ధోరణి కన్నవారికి కడుపుకోత మిగుల్చుతోంది. ఇక.. తమ వివాహేతర సంబంధాల గురించి నిలదీసిన జీవిత భాగస్వాములను చంపే ధోరణి కూడా బాగా పెరిగిపోతోంది. ఈ అమానవీయ రాక్షస ప్రవృత్తిని ప్రేరేపిస్తున్న అంశాలను గుర్తించి, తగిన పరిష్కారాలు కనుగొనలేకపోతే, మహిళల జీవనం మరింత కష్టతరం కానుంది.

## ప్రసార మాధ్యమాల ప్రభావం..

ప్రసార మాధ్యమాలు అలాగే సోషల్ మీడియా లలో బ్రేకింగ్ న్యూస్, షాకింగ్ న్యూస్ అంటూ ఇలాంటి హింసాత్మక ఘటనలు పదే పదే చూపటం వల్ల యువతపై దాని ప్రభావం పడుతోంది. ఈ విషయంలో టీవీ చానళ్లు స్వీయ నియంత్రణ పాటిస్తే సమాజానికి మేలు చేసినట్టే. ఇలాంటి దారుణ ఘటనలు జరిగినప్పుడు పౌర సమాజం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవటం, చట్టపరమైన చర్యల్లో తీవ్రత లేకపోవటం విచారకరం. ఈ అమానవీయ ఘటనలపై మహిళా కమిషన్ల వంటి స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన రాజ్యాంగ సంస్థలు, న్యాయ స్థానాలు సుమోటోగా స్వీకరించి, తక్కువ సమయంలో శిక్షలు వేసే విధానం లేకపోవటమూ ఇలాంటి ఘటనలు పునరావృతం కావటానికి దోహదపడుతున్నాయి.

## బాల్యం నుంచే మానవ సంబంధాలు విలువలు తెలియచేయాలి..

నిజం... నిజాయతీ.. నమ్మకం... ధైర్యం.. విజయం. ఈ ఐదు ప్రేమకు నిజమైన అర్థాలు. కానీ నేటి యువత ఆలోచనలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ప్రేమ అంటే వారి దృష్టిలో కళ్లల్లోకి కళ్లు పెట్టి చూసుకోవడం.. పబ్బులు..పార్కుల్లో తిరగడం అనుకుంటారు. ప్రియురాలు అడిగిన వెంటనే ఏదైనా కొనివ్వడం, సినిమాలకు తీసుకెళ్లడం, తన స్థోమతకు మించి తల్లిదండ్రులకు తెలియకుండా అప్పులు చేయడం వంటివి చేస్తుంటారు. చివరకు తల్లిదండ్రులకు అప్పులబాధతో పాటు కడుపుకోతకు కారణమవుతున్నారు.ప్రేమ చావుని కోరేది కాదు.. ప్రాణం పోసేదే నిజమైన ప్రేమ. అందుకే.. ఇకనైనా భారతీయ సమాజంలో వన్నె తగ్గుతున్న కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరమూ కనిపిస్తోంది.తల్లిదండ్రులు బాల్యం నుంచే కుటుంబ విలువలు, సంబంధాలతో బాటు మానవ సంబంధాలు, మానవ విలువల గురించి పిల్లలతో చర్చించాలి. సంప్రదాయాలు,ఛాంధస భావనల స్థానంలో హేతుబద్ధమైన,తార్కికమైన ఆలోచనలను పరిచయం చేయాలి. అప్పుడే ఈ అవాంఛిత ఘటనల నుంచి సమాజానికి విముక్తి లభిస్తుంది.

# సముద్ర తీరంలో ఉత్సవ్ సందడి

**(విశాఖపట్నం : మేజర్ న్యూస్)**




ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయం,ప్రకృతి సౌందర్యం,ఆధునిక పర్యాటక అవకాశాల సమ్మేళనంగా విశాఖ ఉత్సవ్--2026 శనివారం విశాఖ సముద్ర తీరాన్ని వేదికగా చేసుకొని అట్టహాసంగా ప్రారంభమైంది.'సాగరం నుంచి శిఖరం వరకు' అనే నినాదంతో తొమ్మిది రోజుల పాటు కొనసాగనున్న ఈ పర్యాటక మహోత్సవం ద్వారా విశాఖ ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చాటింది.రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్?ఛార్జ్ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామిలు కలిసి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభానికి ముందు నిర్వహించిన భారీ ర్యాలీలో మంత్రులు స్వయంగా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. నగరమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఆర్కే బీచ్ వేదికగా ఏర్పాటుచేసిన కార్నివాల్ విశాఖ ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చింది. ఉత్తరాంధ్రకు చెందిన జానపద కళారూపాలు, నృత్యాలు, సంగీత ప్రదర్శనలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేశాయి. సంప్రదాయ కళలకు ఆధునిక టచ్‌ను జోడించి నిర్వహించిన ఈ కార్యక్రమాలు విశాఖ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పాయి.ఈ ఏడాది విశాఖ ఉత్సవాల్లో హెలికాప్టర్ రైడ్స్, పారా గ్లైడింగ్, బోటింగ్, అడ్వెంచర్ స్పోర్ట్స్ ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. హెలికాప్టర్ రైడ్ ద్వారా ఆకాశ మార్గం నుంచి విశాఖ నగర అందాలు, సముద్ర తీర దృశ్యాలను వీక్షించిన పర్యాటకులు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. సాగర విహారాలు, అడ్వెంచర్ స్పోర్ట్స్ యువతను విశేషంగా ఆకట్టుకున్నాయి.ప్రారంభోత్సవం సందర్భంగా ఆర్కే బీచ్ వద్ద నిర్వహించిన అద్భుతమైన బాణసంచా ప్రదర్శన ఆకాశాన్ని రంగుల వెలుగులతో నింపి పర్యాటకులకు కన్నుల పండువగా నిలిచింది. ప్రధాన వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, సాంస్కృతిక ప్రదర్శనలకు అనువైన అద్భుత వేదికగా మార్చారు.కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ప్రముఖ యాంకర్ సుమ, మంత్రి కందుల దుర్గేష్?ను "సహృదయులు" అని సంబోధించడంతో సభా ప్రాంగణం అంతా కరతాళ ధ్వనులు, ఈలలతో మారుమోగింది. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.స్థానిక కళాకారులు, హస్తకళాకారులు, స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం కల్పించడంపై సందర్శకులు హర్షం వ్యక్తం చేశారు. విశాఖ ఉత్సవాలు పర్యాటకాన్ని మాత్రమే కాకుండా స్థానిక ఉపాధి అవకాశాలకు దోహదపడేలా రూపకల్పన చేసినట్లు స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ విశాఖను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే విశాఖ ఉత్సవాల ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. తొమ్మిది రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాలను ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆస్వాదించాలని పిలుపునిచ్చారు.

# అప్పన్న కొండపై నేడు రథసప్తమి వేడుకలు

- రథారూఢుడిగా విహరించనున్న అప్పన్న స్వామి
- కొండపై కట్టుదిట్టమైన భద్రత
- ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు
- కొత్త గోశాల వద్ద సూర్యనారాయణ స్వామి కి ప్రత్యేక పూజలు
- సీపీ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు

**సింహాచలం, జనవరి 24, మేజర్‌న్యూస్:** నేడు సింహాచలం అప్పన్న కొండపై రేపు రథసప్తమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించేందుకు దేవస్థానం సర్వసన్నద్ధమైంది. రథసప్తమిని పురస్కరించుకుని ఆలయం ఆధ్యాత్మిక శోభతో అలంకరించబడింది. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలతో వేడుకలు ప్రారంభం కానున్నాయి.రథసప్తమి సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అలంకార సేవలు నిర్వహించనున్నారు. అనంతరం స్వామివారు రథారూఢుడై ఆలయ పరిసర ప్రాంతాల్లో విహరించనున్నారని ఆలయ అధికారులు తెలిపారు. ఈ సమయంలో అప్పన్న స్వామి నామస్మరణతో కొండ ప్రాంతమంతా భక్తిమయంగా మారనుంది. ఈ పర్వదినానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశముండటంతో, దేవస్థానం ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీరు, అన్నప్రసాద పంపిణీ కేంద్రాలు, భక్తుల విశ్రాంతి కోసం తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రాథమిక వైద్య శిబిరాలను కూడా అందుబాటులో ఉంచారు.అదే విధంగా కొత్త గోశాల వద్ద సూర్యనారాయణ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.భక్తుల రాకకోసం ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరం చేశారు.అలాగే భక్తుల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నారు. కొండపైకి వెళ్లే ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేయడంతో పాటు, వాహనాల పార్కింగ్?కు ప్రత్యేక స్థలాలను కేటాయించారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించనున్నారు.రథసప్తమి రోజున అప్పన్న స్వామి దర్శనం చేసుకుంటే సకల శుభాలు కలుగుతాయన్న నమ్మకంతో భక్తులు ఈ వేడుకలో పాల్గొనడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వేడుకలు శాంతియుతంగా, సజావుగా సాగేందుకు భక్తులు ఆలయ నియమ నిబంధనలు పాటించాలని దేవస్థానం అధికారులు విజ్ఞప్తి చేశారు.



## రథసప్తమి వేడుకలకు సీపీ ముందస్తు చర్యలు

సింహాచలం అప్పన్న కొండ,కొత్త గోశాల సూర్యనారాయణ స్వామి ఆలయం వద్ద భక్తుల రాక అధికంగా ఉండడం తో భద్రత మరెంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సింహాచలం అప్పన్న కొండపై నేడు నిర్వహించనున్న రథసప్తమి వేడుకలను దృష్టిలో ఉంచుకుని నగర పోలీస్ కమిషనర్ సీపీ శంఖరబత్ర బగ్చి ముందస్తు చర్యలు చేపట్టారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా అప్పన్న స్వామిని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు సింహాచలానికి చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో కొండపైకి వెళ్లే మార్గాలు, ఆలయ పరిసర ప్రాంతాల్లో అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేయనున్నారు. కొండపైకి వెళ్లే ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను కేటాయించారు. అవసరమైతే ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణం, క్యూలైన్లు, రథోత్సవ మార్గాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ పెంచి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసు బృందాలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. భక్తులు ప్రశాంతంగా అప్పన్న స్వామి దర్శనం చేసుకునేలా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని సీపీ తెలిపారు. రథసప్తమి వేడుకలు భక్తిపూర్వకంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ బాలికల గృహంలో
# జాతీయ బాలికాల దినోత్సవం



**ఆరిలోవ, జనవరి 24, మేజర్‌న్యూస్:** విశాఖవ్యాలీ స్కూల్ సమీపంలో గల జిల్లాబాలల సంరక్షణ , విభాగం బాల సురక్షా వెల్ఫేర్ సొసైటీ మరియు ధాత్రి ఫౌండేషన్ సంయుక్తంగా జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రభుత్వ బాలికల గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాల సురక్ష వెల్ఫేర్ సొసైటీ కోఆర్డినేటర్ కోట్ల పద్మావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. బాలికలు తమ ఉన్నత భవిష్యత్తు కోసం శ్రమించి, అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని ఆమె సూచించారు. తదుపరి ధాత్రి ఫౌండేషన్ డైరెక్టర్ విశాలాక్షి మాట్లాడుతూ విద్యే బాలికల జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని, చదువుతోనే స్వావలంబన సాధ్యమవుతుందని తెలిపారు. హోమ్ సూపరింటెండెంట్ నయోమి మాట్లాడుతూ బాలికల ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యం గా ఉంటుంది అని సూచించారు.బాలల రక్షణాధికారి దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ, స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని బాలికలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. లీగల్ ఆఫీసర్ అనిజ కుమారి పోక్సో చట్టం, చైల్డ్ లైన్ మీద అవగాహన కల్పించారు. తదనంతరం బాల్యవివాహాల మీద ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ ఫర్ చేంజ్ ఎన్ జి ఓ ప్రతినిధి సత్యవేణి మరియు బాలికల గృహము సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో వృద్ధునికి తీవ్ర గాయాలు

**శృంగవరపుకోట, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని బొడ్డవర గ్రామంలో గ్రామంలో మతి స్థిమితం లేని ఒక వృద్ధుడిపై శనివారం కుక్కలు దాడి చేసి ముఖంపై తీవ్రంగా గాయపరిచాయి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది రోజులుగా బొడ్డవరలో విశాఖపట్నంలోని మత్స్యకార కుటుంబానికి చెందిన మతి స్థిమితం లేని ఒక వృద్ధుడు పది రోజులుగా సంచరిస్తున్నాడని అతని శరీరంపై రక్తం కారే గాయాలు ఉన్నాయని రోడ్డుకు పక్కన అతను పడుకుని ఉండడంతో గాయాలతో ఉన్న అతను కుక్కలు గాయపరిచాయని ఇది చూసిన పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఇందుకూరి అశోక్ 108 కి సమాచారం అందించి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారని అక్కడ ప్రథమ చికిత్స చేసిన తర్వాత మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించమన్నారు.

# విశాఖ ఉత్సవ్ లో హెలికాప్టర్ రైడ్..

- ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్,ఇన్ఛార్జ్ మంత్రి డోలా



**విశాఖపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో అత్యంత వైభవంగా జరుగుతున్న విశాఖ ఉత్సవ్ లో భాగంగా పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్?ను రుషికొండ బీచ్ లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి కందుల దుర్గేష్?తో పాటు జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్ తదితరులు హెలికాప్టర్?లో ప్రయాణించి విశాఖ నగర సౌందర్యాన్ని ఆకాశం నుండి వీక్షించారు. ఈ సందర్భంగా విహంగ్ అడ్వెంచర్స్ అండ్ సూర్య ఏవియేషన్ సీఈవో కెప్టెన్ సూర్య హెలికాప్టర్ యజమాని సూర్య రైడ్ వివరాలు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖ ఉత్సవ్ భారతదేశంలోనే అతిపెద్ద బీచ్ ఫెస్టివల్‌గా గుర్తింపు పొందిందని, దీనిని మరింత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. “సిటీ ఆఫ్ డెస్టినీ” విశాఖపట్నం ప్రకృతి సిద్ధమైన సముద్ర తీరం, కొండలతో అలరారుతుంటుందని.. ఈ అందాలను ఆకాశ వీధుల నుంచి చూసి తరించడానికి హెలికాప్టర్ రైడ్ ఒక చక్కని అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఏపీ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని వివరించారు. విశాఖ ఉత్సవ్‌కు విచ్చేసే సందర్శకులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఈ హెలికాప్టర్ రైడ్ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. వీటితో పాటు పారామోటరింగ్, స్కూబా డైవింగ్, పారా సెయిలింగ్, కయాకింగ్ తదితర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులు, ఇతర జిల్లా అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, విహంగ్ అడ్వెంచర్స్ అండ్ సూర్య ఏవియేషన్ సీఈవో కెప్టెన్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలలో అమ్మాయి అదృశ్యం

**పద్మనాభం, జనవరి 24, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పోలీసు వారి ఇచ్చిన సమాచారం మేరకు మండలంలోని అర్చకునిపాలెం గ్రామానికి చెందిన జుత్తక పూజిత(20) కనిపించడం లేదని పూజిత తండ్రి జుత్తక గణేష్ ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. కాలకృత్యాలు నిమిత్తం శనివారం ఉదయం బయటకు వెళ్లిన పూజిత ఎప్పటికీ రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలంతా వెతకగా, బంధువులు ఇళ్లల్లో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పూజిత తండ్రి గణేష్ తన కూతురు ఆచూకీ లభించలేదని ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సూర్యనారాయణ తెలియజేశారు.



# నేడు విద్యుత్ అంతరాయం

**ఆనందపురం, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం 33/11 కేవీ వెల్లంకి సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కొరకు ఆదివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకుఅంతరాయం కలుగుతుందని ఆపరేషన్ జోన్ 3, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సింహాచలం నాయుడు తెలిపారు. ఆనందపురం మండలంలో బొడ్డపాలెం ,వెల్లంకి ,గారి పేట ,రెల్లిపేట ,మన్యాల పేట,అప్పన్న కాలనీ, బొడ్డపాలెం ,జగనన్న కాలనీ తదితర ప్రాంతాల కు విద్యుత్ అంత రాయం కలుగుతుందని అనంద పురం ఎలక్ట్రికల్ ఏఈ మండల అప్పలనాయుడు తెలిపారు.



**CHANGE OF NAME**

I, **JAMI SANTOSH KUMAR,** S/o MANMADHA RAO (LATE), age 43y NJM Ajantha Enclave, FT-4, Kattiri Veedhi, SRIKAKULAM-532001. Have chaned my name from **JAMI SANTHOSH KUMAR** (Old Name) to **JAMI SANTOSH KUMAR** (New Name). shall henceforth I will be called as **JAMI SANTOSH KUMAR** (New Name) for all purpose.




## అనకాపల్లి ఉత్సవాలలో పరిశ్రమలు భాగస్వాములు కావాలి

### : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవ్ కార్యక్రమం నిర్వహణలో పరిశ్రమలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ కోరారు. శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పెందుర్తి శాసనసభ్యులు, పంచకర్ల రమేష్ బాబు, పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనకాపల్లి ఉత్సవాలలో భాగంగా ముత్యాలమ్మ పాలెం సముద్ర తీరంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొన్ని సుందరీకరణ ఆకృతులను శాశ్వత నిర్మాణాలు చేట్టడం జరుగుతుందని, అందే విధంగా సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నిర్మాణాలకు గాను పరిశ్రమలు వారి కంపెనీ లోగో, ప్రచారం కలిగే విధంగా ఆకృతుల నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ సహకరించాలని పరిశ్రమల ఉద్యోగులు వారి కుటుంబాలతో ఈ ఉత్సవాలలో పాల్గొనేలా ప్రచారం, అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూకలమ్మ ఆలయ నిర్మాణ పనుల వివరాలపై అధికారులు తో ఎమ్మెల్యే కొణతాల సమావేశం



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ నిర్మాణ పనులను పర్యవేక్షించుటకు, మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అధికారులు తో శనివారం ఆలయం లో ప్రత్యేకం గా సమావేశం అయ్యారు. త్వరలోనే పునః ప్రారంభం కానున్న అమ్మవారి దేవాలయం అభివృద్ధికి పోతురాజు గుడి, బాత్రూమ్స్, కేశఖండనశాల, మంచినీటి వసతి నిర్మాణం చేయుటకు మరియు అమ్మవారి నూతన దేవాలయ ప్రారంభోత్సవం నకు మిగిలి ఉన్న పనులను మరియు త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లుపై ఎమ్మెల్యే కొణతాల సమీక్ష చేసి తగు సూచనలు చేశారు, ఈ సందర్భంగా ఆలయంలో చేయవలసిన పనులకు సూచనలు చేశారు. డీఈవో సుధారాణి,ఏపీ ఈపీడీసీఎల్ డి ఇ, డీఈవో సుధారాణి, సూపర్డెంట్ ఇంజనీర్ దుర్గేష్ కుమార్, డిప్యూటీ సపతి శ్రీనివాస్ చారి, ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను మరియు ధర్మకర్తలు సూరే సతీష్, పొలిమేర ఆనంద్, దాడి రవికుమార్, మజ్జి శ్రీనివాసరావు, కాండ్రేగుల రాజారావు,వడ్డాది మంగ మరియు కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్, ఏఈ లు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పించాలి
- స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పై ముఖ్యమంత్రి ప్రత్యేక శద్ధ
- హోం మంత్రి వంగలపూడి అనిత



**కసింకోట, జనవరి 24, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శనివారం ఉదయం కశింకోట మండలం తేగాడ మోడల్ పాఠశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పారిశుద్య సిబ్బందిని సన్మానించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల రాష్ట్రంలో ఏదో ఒక నియోజకవర్గంలో పాల్గొంటున్నారని, ప్రతిచోట మంత్రులు, శాసనసభ్యులను కూడా భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వినియోగించాలని, మరుగుదొడ్డి లేనిచోట్ల మరుగుదొడ్డి నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి ఇంటినుండే ప్రారంభం కావాలని, పరిసరాల పరిశుభ్రత ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి, వారితో సరదాగా ముచ్చటించారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందని తెలిపారు. బాలికలు ధైర్యంగా ఉండాలని, కొంతమంది పిల్లలు సోషల్ మీడియాకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, చిన్న, చిన్న పొరపాట్లు వలన పిల్లల జీవితాలను నాశనం చేసుకోకూడదని, మంచిగా చదువుకొని మహోన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. చట్టాలపై అవగాహన చేసుకోవాలని తెలిపారు. విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులు క్రీడా మైదానం కావాలని కోరగా, త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత చిన్నతనం నుండే అలవరచుకోవాలని తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు తమ వంతుగా సహకారం అందించాలన్నారు. పర్యావరణం పరిరక్షణ అందరిభాద్యత అని పరిసరాల పరిశుభ్యతపై విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

## గ్రామ స్థలం ఆక్రమణను తొలగించండి

### - అధికారులకు కె.ఎం పాలెం సర్పంచ్ ఫిర్యాదు



**దేవరాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని కె.ఎం. పాలెం పంచాయితీ శివారు యండపల్లిపాలెంలో కమ్యూనిటీ భవనానికి ఆనుకొని ఉన్న గ్రామ స్థలం ఆక్రమణలను తక్షణమే తొలగించాలని గ్రామస్తులు కోరారు. డిప్యూటీ తహసీల్దార్ కె. అప్పారావుకు కె.ఎం. పాలెం సర్పంచ్ గంధం రామకృష్ణ, ఉప సర్పంచ్ యండపల్లి సాంబశివరావు శనివారం లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. స్థానిక జెడ్పీటీసీ కర్రి సత్యం, ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణతో కలిసి గ్రామంలో గ్రామ కంఠం స్థలం ఆక్రమణల పర్వాన్ని డిప్యూటీ తహసీల్దార్కు వివరించారు. ఈ స్థలాన్ని గత కొన్నేళ్లుగా స్థానిక ప్రజలంతా సామూహిక కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నామని, ఈ స్థలాన్ని గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమించి ఇళ్లు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని డీటికి తెలియజేశారు. వెంటనే ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి స్థలాన్ని రక్షించాలని వారు కోరారు. ఇదే విషయమై ఎంపీడీవో కార్యాలయ ఏవో డి.వి. లక్ష్మీనారాయణకు పిర్యాదు చేసినట్లు సర్పంచ్, ఉప సర్పంచ్ తెలిపారు.

## ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై పి ప్రసాద్ రావు

**మునగపాక, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మెయిన్ రోడ్డు మీద శనివారం ఎస్సై పి ప్రసాద్ రావు సారధ్యంలో హెల్మెట్ లేని,రికార్డు లేని, వాహనాలపై ఫైన్ లు విధించారు, ఈ సందర్భంగా ఎస్ఐ పి ప్రసాద రావు మాట్లాడుతూ మైనర్లకు వారు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపరాదని, అలాగే హెల్మెట్ లేకుండా, ప్రయాణం చేయరాదని, ద్విచక్ర వాహనాలకు సి బుక్కు, పొల్యూషన్, ఇన్సూరెన్స్ రికార్డులు , తప్పనిసరిగా ఉండాలని ఎస్సై పి ప్రసాద్ రావు అన్నారు, ఈ వాహనాల తనిఖీ కార్యక్రమంలో సిబ్బంది రమణ, ధనరాజ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.






# పకడ్బందీగా మహాశివరాత్రి ఉత్సవాలు

## – సామాన్య భక్తుల దర్శినానికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు – మద్యం రహిత జాతర నిర్వహణకు చర్యలు
## – జాతరలో షాపులకి ఏర్పాటుకు ఫిక్స్ డ్ రేటు అమలు – ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**నెల్లిమర్ల, జనవరి 24, మేజర్ న్యూస్ :** రామతీర్థం శివరాత్రి ఉత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలని, సామాన్య భక్తుల దర్శినానికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అధికారులను ఆదేశించారు. రామతీర్థంలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా సాంప్రదాయకంగా మహాశివరాత్రి ఉత్సవాలు జరపడానికి అన్ని చర్యలూ చేపడతామని ఎమ్మెల్యే చెప్పారు. భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ మాట్లాడుతూ గత జాతరలో జరిగే తప్పిదాలను పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకి చెప్పారు. 130 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. విజయనగరం నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు కల్యాణ మండపం ఆవరణలోనూ, శ్రీకాకుళం నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులకు తూర్పు వైపు స్థలం ఎర్పాటు చేయనున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం వైపు నుంచి వచ్చే ప్రయివేటు వాహనాలను ప్రకృతి లేఅవుట్ వద్ద, విజయనగరం, నెల్లిమర్ల వైపు నుంచే ప్రయివేటు వాహనాలను సీతారామునిపేట జంక్షన్ వద్ద నిలుపుదల చేయనున్నట్లు చెప్పారు. అలాగే జాతరలో ఏర్పాటు చేసే షాపులకు ఫిక్స్ డ్ రేటు నిర్ణయించకపోవడం వల్ల పంచాయతీలో వేలం పాటపాడిన వారు షాపుల ఏర్పాటు చేసిన వారిని నిలుపు దోపిడీ చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గత శివరాత్రి జాతరలో చిన్న చిన్న షాపులు పెట్టిన వారి నుంచి కూడా రూ.6 వేలు వరకూ వసూలు చేసినట్లు తన దృష్టికి వచ్చిందని సిఐ వివరించారు. దీనిపై ఎమ్మెల్యే డిప్యూటీ ఎంపీడీ శంకర్ జగన్నాథంను వివరణ కోరగా ఈ ఏడాది షాపులకు సంధించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి షాపులకు ఫిక్స్ డ్ రేట్లు పెట్టడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గతంలో అనధికారికంగా మద్యం షాపు ఏర్పాటుకు వేలం పాట వేసి జాతరలో మద్యం ఏరులై పారించారని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మద్యం రహిత జాతర నిర్వహణకు చర్యలు చేపట్టాలని అబ్కారీశాఖ డిఎస్పీ దొరని కోరారు. శ్రీకాకుళం డిపో నుంచి 40. బస్సులు, విజయనగరం డిపో నుంచి 40 బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు చెప్పారు. రద్దీ పెరిగితే బస్సులు సంఖ్య పెంచుతామని చెప్పారు. అలాగే రెండు ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేస్తామని సంబంధిత అధికారులు చెప్పారు. పారిశుధ్య నిర్వహణకు రూరల్ మండలంతో పాటు నగరపంచాయతీ పారిశుధ్య కార్మికులను కేటాయిస్తామని డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ జగన్నాథం, కమిషనర్ జనార్ధన రావు చెప్పారు. 8 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ ద్వారా జాతరకి విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు. సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అలాగే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బంది అందుబాటులో ఉంచుతామని వైద్యశాఖ అధికారులు వెల్లడించారు.



ఎమ్మెల్యే మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పోలీసుశాఖని కోరారు. రామ కోనేరు వద్ద భక్తుల రక్షణార్థం గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఆలయ భద్రతపై ప్రత్యేక నిఘా ఉంచాలని చెప్పారు. సమావేశంలో ఆలయ ఈఓ వై శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రీకాంత్, వివిధశాఖల అధికారులు, నాయకులు చనమల్లు వెంకటరమణ, అంబళ్ల అప్పలనాయుడు, యడ్ల గోవిందరావు, ఎఎంసి డైరెక్టర్ ఎంఎం నాయుడు, కరిమజ్జి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆకులకట్ట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## – ఎద్దుల బండిని ఢీకొన్న గుర్తు తెలియని వాహనం.. స్పాట్‌లోనే వ్యక్తి, ఎద్దు మృతి

**బాడంగి, జనవరి 24, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆకులకట్ట గ్రామ పరిధిలో రాజాం–రామభద్రపురం ప్రధాన రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం విషాదాన్ని మిగిల్చింది. అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఎద్దుల బండిని ఢీకొనడంతో



సంఘటన స్థలంలోనే ఎద్దుల బండిని నడుపుతున్న వ్యక్తి, ఒక ఎద్దు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం ముగడ గ్రామానికి చెందిన మత్స శత్రుజ్ఞుడు (51) శనివారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో తన బావ తెంటు రాముతో కలిసి రెండు నాటుబళ్లతో కూనయవలస కర్రల డిపోకు కర్రలు తీసుకెళ్లేందుకు ఎద్దుల బండిపై బయలుదేరారు. ఈ క్రమంలో ఆకులకట్ట గ్రామ జంక్షన్ సమీపంలో రాజాం వైపు నుంచి అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఎద్దుల బండిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందగా, బండిపై ఉన్న మత్స శత్రుజ్ఞుడు తీవ్ర గాయాలపాలై స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే డీఎస్పీ భవ్య రెడ్డి, రామభద్రపురం ఎస్ఐ ప్రసాద్‌తో పాటు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని బావ తెంటు రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌సీ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషాద ఘటనతో మృతుని కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మెరుగైన సేవలు అందించాలి



## – కమిషనర్ అప్పలరాజు

**విజయనగరం కార్పొరేషన్, జనవరి 24, మేజర్ న్యూస్ :** మెరుగైన పౌర సేవలు అందించి సచివాలయాల ఔన్నత్యాన్ని మరింత విస్తృత పరచాలని కమిషనర్ కిల్లాన అప్పలరాజు అన్నారు. నగరంలోని 20, 21, 22 నెంబర్ల సచివాలయాలను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను, మూమెంట్ రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలను ప్రజలకు వివరించడంతో పాటు లబ్ధిదారులకు పథకాలు సంపూర్ణంగా అందేవిధంగా చూడాలన్నారు. అలాగే ప్రజా సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని సరిదిద్దాలన్నారు.

# నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం



**విజయనగరం, జనవరి 24 (మేజర్ న్యూస్) :** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆదివారం కలెక్టరేట్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత ముఖ్య అతిథిగా హాజరవుతారని, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్, ఇతర అధికారులు పాల్గొంటారని తెలిపారు. ముందుగా స్థానిక మహిళా పోలీసు స్టేషన్ నుంచి కలెక్టరేట్ వరకు ఓటర్ల అవగాహనా ర్యాలీ జరుగుతుందని, అనంతరం ఆడిటోరియంలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## నేడు "పెదబాబు" ఆద్వర్యంలో రథసప్తమి వేడుకలు



**మెరకముడిదాం, జనవరి 24 (మేజర్ న్యూస్) :** సోమలింగాపురం శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం లో రథ సప్తమి వేడుకలు ఆలయ ధర్మకర్త, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిరివూరి వెంకటరమణ రాజు పెద బాబు ఆద్వర్యంలో నేడు ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ ధర్మకర్త పెదబాబు తమ సోదరులు కృష్ణ మూర్తి, బానులతో కలసి ఆదివారం సోమలింగాపురంలో ప్రత్యేక పూజలులో పాల్గొంటారు. శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి పాలాభిషేకం నిర్వహించ నున్నారు. ఈ వేడుకులకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సూర్య నారాయణ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మ కర్త పెదబాబు విజ్ఞప్తి చేశారు.

## 9వ వార్డు కౌన్సిలర్ బొత్స రవణమ్మని
# పరామర్శించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జనవరి 24: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణం, 9వ వార్డు కౌన్సిలర్ బొత్స రవణమ్మ భర్త గత వారం స్వర్గస్తులైనారు. శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) అప్పుడు అందు బాటులో లేనందున, శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శిం చడం జరిగింది. ఎమ్మెల్యే బేబినాయన వెంట టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావ, 18వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి బొత్స అప్పులు తదితరులు ఉన్నారు.

# ఉత్సవ్ దోపిడీ...?

వివాదాల నడుమ విశాఖ ఉత్సవ్.. ⇨ శ్రేయాస్ మీడియా సంస్థకు నిర్వహణ బాధ్యతలు ?మహిళ వ్యాపారుల వద్ద స్టాల్స్ కోసం భారీగా డబ్బులు వసూలు ⇨ సమయానికి స్టాల్స్ ఇవ్వకుండా ఇబ్బందులు ⇨ ఆందోళన చేపట్టిన వ్యాపారులు ⇨ శ్రేయాస్ మీడియా సంస్థ తీరుపై ఆగ్రహం..!



(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విశాఖ ఉత్సవ్ చుట్టూ వివాదాలు నెలకొంటున్నాయి.ఈ ఉత్సవ్ కు సంబంధించి తీసుకున్న ఏకపక్ష నిర్ణయాల పట్ల విమర్శలు వస్తున్నాయి.రాజకీయ నేతల ఒత్తిళ్లు స్పష్టంగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి.ఈనెల 24వ తేదీ నుంచి 31వ తేదీ వరకు విశాఖ నగరంలోని తొమ్మిది వేదికలలో ఈ విశాఖ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం అధికారికంగా ఈ ఉత్సవ్ ను రాష్ట్ర మంత్రులు ప్రారంభించారు.విశాఖ నగరం తో పాటు వివిధ జిల్లాల నుంచి అలాగే ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ఈ ఉత్సవ్ ని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రానున్నారు.నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది.ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రధాన 9 వేదికల వద్ద ఘనంగా ఏర్పాట్లు చేయడం జరిగింది.అయితే ఇక్కడ వరకు అంత బాగానే ఉంది.కానీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించి కొన్ని లోటుపాట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ప్రధాన వేదికల వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి కొంతమంది వద్ద పెద్ద ఎత్తున నగదు తీసుకొని మోసం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.నేరుగా బాధితులే మీడియా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని వెల్లడిస్తున్నారు. దీంతోవిశాఖ ఉత్సవాల్లో గందరగోళం ఏర్పడింది. ఈవెంట్ మేనేజ్ మెంట్ నిర్వాకంతో స్టాల్స్ నిర్వాహకుల ఆగ్రహం చేయడంతో అసలు అక్కడ ఏం జరుగుతుందో అనేది తెలియని పరిస్థితి ఏర్పడింది. అయితే బాధితులు చెప్పిన వివరాలు ప్రకారం ఒక్కో స్టాల్ కు రూ. 70 వేలు వసూలు చేశారని ఆరోపించారు. ఉత్సవాలు ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో స్టాల్స్ ఏర్పాటు చేయలేదని బాధితులు మండిపడ్డారు. నిర్వాహకులను నిలుదీస్తే వారి నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో మహిళా బాధిత వ్యాపారులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి అక్కడ పరిస్థితి మరింత ఉద్దేశం కాకుండా సద్దుమణిగేలా ప్రయత్నాలు చేశారు.

## శ్రేయాస్ మీడియా సంస్థ ఘరానా మోసం..!!

విశాఖ ఉత్సవ్ ప్రధాన నిర్వహాకులైన శ్రేయాస్ మీడియా సంస్థ పలువురు వ్యాపారుల నుంచి స్టాల్స్ ఏర్పాటు కోసం భారీ ఎత్తున డబ్బులు వసూలు చేసింది అని ఆరోపణలు వచ్చాయి. మహిళ వ్యాపారులు నేరుగా శ్రేయాస్ మీడియా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉత్సవ్ లో స్టాల్స్ అమ్ముకొని భారీగా సొమ్ము చేసుకున్న శ్రేయాస్ మీడియా సంస్థ ప్రతినిధులపై పలువురు మండిపడుతున్నారు. వ్యాపారం నుంచి భారీగా డబ్బులు తీసుకుని వారికి సమయానికి స్టాల్స్ ఇవ్వకపోవడంతో వ్యాపారులు ఆందోళన చేయడం జరిగింది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని భావించిన క్రమంలో నేడు శ్రేయాస్ సంస్థ అవేమీ పట్టించుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటూ, నిబంధనలకు తూట్లు పొడుస్తూ, విశాఖలో ఉన్న స్థానిక వ్యాపారులను ఇబ్బందులు పెట్టడం జరిగింది. కొందరు వ్యాపారులకు అప్పు ఘర్ సమీపంలో స్టాల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పి అక్కడ ఏర్పాటు చేయడం పట్ల కూడా మహిళ వ్యాపారులు మండి పడుతున్నారు. తమకు ఒకటి చెప్పి నిర్వాహకులు మరొకటి చేస్తున్నారని ధ్వజమెత్తారు.స్థానిక అధికారులు, అలాగే ప్రజాప్రతినిధులు ఇక్కడ ఇంత జరుగుతున్న సరే ఎవరు పట్టించుకోవడంలేదని, మహిళా వ్యాపారులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటారా అని నిలదీస్తున్నారు.

## రూ.8 కోట్లతో నిర్వహించే ఉత్సవ్ బాధ్యతను శ్రేయాస్ మీడియా సంస్థకు అప్పగింత..?

ఈ నెల 24 నుంచి తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లను హైదరాబాద్ కు చెందిన శ్రేయాస్ మీడియా సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.8 కోట్ల ను ప్రభుత్వం కేటాయించింది. ఇటీవల నిర్వహించిన విజయవాడ ఉత్సవ్ కూడా సదరు సంస్థకే ప్రభుత్వం కట్టబెట్టింది. 2014--19 మధ్యకాలంలో చంద్రబాబు ప్రభుత్వం ఏ ఉత్సవాలు నిర్వహించినా ఈ-ఫ్యాక్టర్స్ అనే సంస్థకు అప్పనంగా ఇచ్చేసేది. ఇప్పుడు శ్రేయాస్ మీడియా సంస్థకు అప్పగించింది.విశాఖ ఉత్సవ్ నిర్వహించాలని దాదాపు ఏడాది క్రితమే ప్రభుత్వం నిర్ణయించింది. ఎప్పటి మాదిరిగానే డిసెంబర్ నెలలో నిర్వహించాలన్న ఆలోచన కూడా చేసింది. కానీ నిర్వహణ బాధ్యతలు అప్పగించే విషయంలో మాత్రం అడ్డగోలుగా వ్యవహరించింది. అత్యవసర పనులకు మాత్రమే నామినేషన్ పద్ధతిలో కట్టబెడుతుంటారు. కానీ.. ముందస్తు కార్యక్రమమే అయినా పర్యాటక శాఖ కనీసం టెండర్లు పిలవకుండా కేవలం నామినేషన్ పద్ధతిలో భారీ మొత్తంలో నిర్వహణ బాధ్యతని శ్రేయాస్ మీడియాకు అప్పగించేసింది. ఏ సంస్థలు వచ్చినా.. శ్రేయాస్ మీడియాకే విశాఖ ఉత్సవ్ బాధ్యత ఇవ్వాలంటూ పర్యాటక శాఖ అధికారులకు చంద్రబాబు కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. అంతే మరోమాట లేకుండా ఆగమేఘాల మీద నామమాత్రపు నామినేషన్ పద్ధతిలో టెండర్లు పిలిచి సదరు సంస్థ చేతిలో విశాఖ ఉత్సవ్ ను పెట్టేశారు.అయితే ఈ సంస్థ మాత్రం ఏకపక్షంగా వ్యవహరిస్తూ స్థానిక వ్యాపారులను పట్టించుకోకుండా కొనసాగిస్తున్న నిర్వాకం పట్ల విశాఖపట్నం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చాలావరకు బయట వ్యక్తులకు కీలక ఉత్సవ్ వేదికల వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించారనే ఆరోపణలు మూటగట్టుకుంది.ఈ క్రమంలోనూ కొందరు స్థానిక మహిళ వ్యాపారుల నుంచి స్టార్స్ ఏర్పాటు కోసం భారీగా డబ్బులు వసూలు చేసి వారిని మోసం చేసిందని ఆ వ్యాపారులు బయటకు వచ్చి ఆరోపించడం జరిగింది.



# డిసెంబర్ రికవరీ మేళా






(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖ నగరంలో డిసెంబర్ నెలలో ఆస్తి సంబంధిత నేరాలపై ఉక్కుపాదం మోపిన నగర పోలీసులు, ప్రత్యేక రికవరీ మేళా ద్వారా గణనీయమైన విజయాన్ని సాధించారు. డిసెంబర్ నెలలో నగర పరిధిలో ఆస్తి నేరాలకు సంబంధించి మొత్తం 77 కేసులు నమోదుకాగా, వీటిని ఛేదించేందుకు విశాఖ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.సాంకేతిక పరిజ్ఞానం, నిశితమైన దర్యాప్తు, నిరంతర నిఘాతో పనిచేసిన ఈ బృందాలు, పోలీస్ కమిషనర్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో, క్రైం డీసీపీ పర్యవేక్షణలో డిసెంబర్ నెలలో 44 కేసులను విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులకు సంబంధించి 42 మంది నిందితులను అరెస్టు చేసి, రూ. 1 కోటి 7 లక్షల 17 వేల 800 రూపాయల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.ఛేదించిన కేసుల్లో ఒక దోపిడీ కేసు, మూడు పగటిపూట గృహ దొంగతనాలు, రెండు రాత్రిపూట గృహ దొంగతనాలు, ఒక గొలుసు లాక్కునే కేసు, ఒక బస్సు దొంగతనం, పదిహేను ద్విచక్ర వాహన దొంగతనాలు, ఒక ఆటో దొంగతనం, మూడు తీగల దొంగతనాలు, పదిహేడు సాధారణ దొంగతనాలు ఉన్నాయి.ఈ దర్యాప్తులో భాగంగా 294 గ్రాముల బంగారం, 301 గ్రాముల వెండి, రూ.1 లక్ష 72 వేల నగదు, 15 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, 12 ఆటో బ్యాటరీలు, ఒక బస్సు, రెండు మెట్రిక్ టన్నుల బొగ్గుతో పాటు దొంగిలించబడిన మరియు పోగొట్టుకున్న 336 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



కేసు ఆస్తి విలువ రూ.56 లక్షల 77 వేల 800 రూపాయలు కాగా, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల విలువ రూ.50 లక్షల 40 వేలుగా అధికారులు వెల్లడించారు.బృందాల కఠోర శ్రమ, నిరంతర ప్రయత్నాలు, సమన్వయంతో కూడిన దర్యాప్తు ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. నివారణ చర్యలతో నేరాలకు అడ్డుకట్ట నేరాల నివారణలో భాగంగా డిసెంబర్ నెలలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో 168 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, నేర అవగాహనపై 178 సమావేశాలను నిర్వహించి ప్రజలకు నేరాలపై అప్రమత్తత కల్పించారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో పగలు, రాత్రి వేళల్లో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు, ఏకాంత ప్రాంతాల్లో డ్రోన్ నిఘాను కొనసాగిస్తున్నారు. పోగొట్టుకున్న మొబైల్స్ రికవరీలో మరో ముందడుగు డిసెంబర్ నెలలో మాత్రమే 336 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందించారు. ఇప్పటివరకు మొత్తం 8,875 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసి, బాధితులకు అప్పగించగా, వాటి విలువ రూ.13 కోట్ల 31 లక్షలుగా అధికారులు తెలిపారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన సందర్భాల్లో ప్రజలు తప్పనిసరిగా ప్రభుత్వ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. నగరంలో నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని అధికారులు స్పష్టం చేశారు.

# నేడు సూర్య నారాయణుడు రథసప్తమి

- అరసవల్లిలో భక్తిశ్రద్ధల మధ్య సూర్యనారాయణ స్వామి రథసప్తమి - దిత్యుని దివ్య రథయాత్రతో శుభకాంతుల్లో శ్రీకాకుళం - పొరుగు జిల్లాల నుంచి భారీగా తరలిరానున్న భక్తులు - పోలీస్-దేవస్థాన సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు - ఆధ్యాత్మిక కాంతులతో విరాజిల్లిన అరసవల్లి క్షేత్రం

**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్‌న్యూస్:** సకల లోకాలకు వెలుగునిచ్చే ఆదిత్య దేవుడు అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి పర్వదినాన్ని నేడు ఆలయ క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సూర్యజయంతిగా పరిగణించే ఈ పవిత్ర దినాన వేలాది మంది భక్తులు అరసవల్లి క్షేత్రానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొనున్నారు. ఆదివారం తెల్లవారుజామునే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, సూర్యనమస్కారాలతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం పుష్పాలంకరణతో సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై శ్రీ సూర్యనారాయణ స్వామిని ఆసీనులను చేసి దివ్య రథయాత్రను ప్రారంభిస్తారు. “ఓం సూర్యాయ నమః” మంత్రోచ్ఛారణలు, భజనలు, వేదపారాయణలతో ఆలయ పరిసరాలు మారుమోగతాయి. రథం కదిలే ప్రతి క్షణాన్ని భక్తులు పండుగగా మలుచుకుంటారు. పూల వర్షం కురిపిస్తూ, మంగళహారతులు ఇచ్చుతూ భక్తులు స్వామివారికి ఘన స్వాగతం పలికి, మహిళలు, చిన్నారులు, వృద్ధులు సహా అన్ని వర్గాల భక్తులు రథయాత్రలో ఉత్సాహంగా పాల్గుటారు. రథసప్తమి సందర్భంగా ఆలయం పరిసర ప్రాంతాల్లో దేవస్థాన అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, అన్నదానం, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ... రథసప్తమి రోజున సూర్యనారాయణ స్వామిని దర్శించుకుంటే ఆరోగ్యం, ఆయుష్షు, ఐశ్వర్యం లభిస్తాయని భక్తుల విశ్వాసమని తెలిపారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో భక్తుల కష్టాలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఆదిత్య దేవుని రథసప్తమితో అరసవల్లి క్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో విరాజిల్లి, శ్రీకాకుళం జిల్లాలో భక్తి ఉత్సవంగా నిలిచింది.

### -అరసవల్లికి వచ్చే వాహనాలకు ‘రూట్ మ్యాప్’ పోలీసుల కీలక సూచనలు!

అరసవల్లి క్షేత్రంలో సూర్యజయంతి వేడుకలకు వచ్చే భక్తుల వాహనాలతో నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసు శాఖ స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. వాహనాల రకం, వచ్చే మార్గాలను బట్టి ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు.



**వాహన పాస్ ఉన్న వారికి (విఐపి):** వాహన పాస్ కలిగిన భక్తులు మిల్ జంక్షన్ - మామిడి తోట మార్గంగా ఆలయ ప్రధాన ఆర్చ్ వద్దకు చేరుకోవాలి. తమ వాహనాలను సూర్యతేజ కల్యాణ మండపం వద్ద కేటాయించిన వీఐపీ పార్కింగ్?లో నిలపాలి. దర్శనం ముగిశాక గుండ రమణ పెట్రోల్ బంక్, ఆదిత్య నగర్ కాలనీ, డీఈఓ కార్యాలయం మీదుగా ఉమెన్స్ కాలేజీ రోడ్డు ద్వారా సూర్య మహల్ జంక్షన్ వైపు వెళ్లాల్సి ఉంటుంది.

**నాలుగు చక్రాల వాహనాలు:** సూర్య మహల్ అలాగే సెవెన్ రోడ్ జంక్షన్ మార్గంగా వచ్చే భక్తులు తమ ఫోర్ వీలర్లను 80 ఫీట్ రోడ్డులోకి ప్రవేశించి, తెలుగు ముసలయ్య కాలనీ మీదుగా ఎల్.ఎస్. ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ చేయాలి. తిరుగు ప్రయాణంలో వాటర్ ట్యాంక్ పక్క నుంచి 80 ఫీట్ రోడ్డుకు చేరి, వాంబే కాలనీ, పొట్టి శ్రీరాములు జంక్షన్ మీదుగా వెళ్లాలి.

**ద్విచక్ర వాహనాలు :** ద్విచక్ర వాహనాలపై వచ్చే భక్తులు 80 ఫీట్ రోడ్డు ద్వారా తెలుగు ముసలయ్య కాలనీకి చేరుకుని, విలువిద్య శిక్షణా కేంద్రం లేదా ఎల్.ఎన్. కల్యాణ మండపం వద్ద గల ఖాళీ స్థలాల్లో వాహనాలను నిలుపుకోవాలి.

**ఇతర మార్గాల నుంచి వచ్చే వారికి:** గార, అంపోలు మార్గం: ఈ మార్గంలో వచ్చే భక్తులు వాడాడ జంక్షన్ వద్ద నిర్దేశించిన ప్రదేశంలోనే పార్కింగ్ చేయాలి. వారు అసిరితల్లమ్మ ఆలయం వద్ద నుంచి రూ.100 లేదా ఉచిత దర్శనం లైన్లలోకి ప్రవేశించవచ్చు. వీరు తమ వాహనాలను వాడాడ జంక్షన్ వద్దే నిలపాలి. రూ.500 లేదా డోనర్ టికెట్లు ఉన్న గార మండలం భక్తులు మాత్రం వారి వాహనాలను అక్కడే నిలిపి కాలినడకన గుండ రమణ పెట్రోల్ బంక్ మీదుగా మామిడి తోట సమీపంలోకి చేరుకోవాలి. కుందువానిపేట, పీజే పేట: కలెక్టర్ ఆఫీస్ వెనుక వైపు నుంచి వచ్చే వారు కాజీపేట, అరసవల్లి వెలమ వీధి వద్ద వాహనాలు నిలిపి దర్శనానికి వెళ్లాలి. బస్సులకు సూచన: పలాస - నరసన్నపేట మార్గంలో వచ్చే బస్సులు గురజాడ కాలేజీ వద్ద డైవర్షన్ తీసుకుని, అంపోలు గ్రామం, అంపోలు జంక్షన్ మీదుగా వాడాడ జంక్షన్ వరకు వచ్చి భక్తులను దింపాలి. తిరిగి అదే మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.

# పేట పంచాయితీలో ఫ్లెక్సీల రగడ....

⇨ డివైడర్లో ప్రమాద భరితంగా ఫ్లెక్సీలు ⇨ తొలగింపుకు ఎందుకో ఈవో నిరాకరణ ⇨ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు ⇨ చిన్న వివాదంపై పెద్ద రగడ ⇨ పంచాయితీ అధికారుల తీరుపై పట్టణ ప్రజల నిరసన



**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ ప్రధాన రహదారిలోని డివైడర్ మధ్యలో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, అడ్వర్టైజ్మెంట్ బోర్డుల వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు స్పందించాలని గత కొన్నాళ్లుగా పట్టణ ప్రజల నుండి వస్తున్న విజ్ఞప్తులను మేజర్ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నామన్న మేజర్ పంచాయతీ అధికారులు తొలగించేందుకు వెనకాడుతున్నారు. ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తొలగింపు ప్రక్రియపై ఎటువంటి చర్యలు చేపడుతారో తెలియజేసేందుకు ఈవో ఎందుకో సుముకత వ్యక్తం చేయడం లేదు. పేట పంచాయతీలో ఫ్లెక్సీల రగడపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు. కరగాం గ్రామానికి చెందిన యాళ్ల మల్లేశ్వరరావు ఈ హోర్డింగ్ల విషయమై గ్రామపంచాయతీ ఈవోకు ఈనెల 9వ తేదీన ఫిర్యాదు చేశారు. చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుకు స్పందనగా ఈవో ఒక ప్రకటన విడుదల చేస్తూ డివైడర్ మధ్యలో హోర్డింగులు ఏర్పాటు చేసిన వారు వెంటనే తొలగించాలని పత్రికల ద్వారా విన్నపం చేశారు. తొలగించిన యెడల తామే గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగిస్తామని ప్రకటన ఇచ్చి ఉన్నారు. బోర్డులు ఏర్పాటు చేసిన వారు స్పందించకపోవడంతో సదరు ఫిర్యాదారుడు గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించాలని పలుమార్లు విజ్ఞప్తి చేశారు. పండగ రద్దీ వల్ల తొలగించడానికి వీలులేదని, సంక్రాంతి అనంతరము తొలగిస్తామని ఈవో సమాధానం ఇచ్చినట్లు తెలియజేశారు. సంక్రాంతి అనంతరము మల్లేశ్వరరావు తన ఫిర్యాదు పై చర్యలు చేపట్టాలని ఈఓ కు ప్రతిరోజు విజ్ఞప్తి చేస్తున్నారు. బోర్డులు తొలగించేందుకు మాత్రం స్థానిక మేజర్ పంచాయతీ ఈవో ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. సదరు ఫిర్యాదారుడు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్కు, జిల్లా పంచాయతీ అధికారికి, నరసన్నపేట ఎంపీడీవోకు, మేజర్ పంచాయతీ ఈవో కు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదులను పంపించారు. ఫ్లెక్సీలు తొలగింపులో పంచాయతీ అధికారుల పనితీరుపై పట్టణ ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలువురు స్పందిస్తూ పట్టణ ప్రజలందరికీ ఇబ్బందికరంగా ఉన్న ఫ్లెక్సీలను, హోర్డింగ్లను వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న ఫ్లెక్సీలను, హోర్డింగ్లను తొలగించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




# పరిసరాల పరిశుభ్రత... ప్రతి పౌరుని బాధ్యత

- ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యతని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లు పేర్కొన్నారు. శనివారం స్విచ్ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా శ్రీకాకుళం నగరం స్థానిక కోడి రామ్మూర్తి స్టేడియంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుట ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని, అలా దగ్గరమైన వాతావరణం, ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండేందుకు వాహపడుతుందని ప్రజలందరూ విధిగా ఇంటి పరిసరాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్, శానిటేషన్ సిబ్బంది, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జనవరి 24, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి వర్యులు నిర్వహించిన ‘ప్రజాదర్బార్’ కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పోటెత్తారు. సమస్యలు విన్నవించేందుకు వచ్చిన ప్రజలకు మంత్రి స్వయంగా వినతులు స్వీకరిస్తూ భరోసా కల్పిస్తున్నారు. ఈ ప్రజాదర్బార్‌కు సాధారణ ప్రజలతో పాటు పలువురు ఉద్యోగులు, కూడా హాజరవుతున్నారు. గతంలో ప్రజల ఆస్తులు, భూములు దోచుకుని, వాటిని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించి జైళ్లకు పంపిన పరిస్థితులు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని, బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాలను వెల్లడిస్తున్నారని తెలిపారు. ప్రజల నుంచి అధికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్ద ఎత్తున వినతలు వచ్చారు. నాలుగు మండలాల తెలుదేశం పార్టీ నాయకలు కార్యకర్తలు ఉన్నారు.




## ఐటీడీఏలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర



**సీతంపేట జనవరి 24మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఎలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను శనివారం పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ కార్యాలయ పరిసరాల్లోని చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఏవో వి.సునీల్ పిహెచ్ఓ గణేష్, డిఈఈ నాగభూషణ్ సూపరెండెంట్ అప్పారావు,డి ఈఈ నాగభూషణ్, ఉమామహేశ్వరరావు, ప్రసాద్, రమ, వసంత లక్ష్మి, రాధాకృష్ణ, ఆదినారాయణ, శ్రీనివాసరావు, ఏఏంఓ చిరంజీవులు, రాములమ్మ, సత్యారావు, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఆర్ అండ్ బి అధికారులు తీరు

- ఆర్ అండ్ బి అధికారుల వ్యవహార శైలిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి అసహనం - మక్కువ - సాలూరు రోడ్డు మరమ్మత్తుల నిర్లక్ష్యంపై కలెక్టర్‌కి తెలిపిన మంత్రి
- మక్కువ - సాలూరు రోడ్డు మీదగా ప్రయాణించాలని కలెక్టర్ సూచించిన మంత్రి - పార్కింగ్ ప్రదేశాల్లో తక్షణమే లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశం
- పార్కింగ్ ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచన - జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన హోర్డింగులకు రుసుము వసూళ్లు చేయాలని డిపిఆర్ఓ కీ కలెక్టర్ ఆదేశం
- సిరిమాను తిరిగే రోడ్లను నీటితో శుభ్రపరిచి రంగులు వేయాలి కలెక్టర్ సూచన - జాతర సందర్భంగా ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేయాలి
- శంబర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ప్రభాకర్ రెడ్డి, మంత్రి సంధ్యారాణి





**మక్కువ, జనవరి 24,(మేజర్ న్యూస్) :** రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారుల పని తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉందని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆర్ అండ్ బి అధికారులు తీరిపై జిల్లా కలెక్టర్ ముందు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా రాకపోకలకు ఇబ్బంది లేకుండా మక్కువ – సాలూరు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని చెప్పిన పట్టించుకోవడం లేదు. మీరు వెళ్లేటప్పుడు మక్కువ – సాలూరు రోడ్డు మీదగా వెళితే రోడ్డు పరిస్థితి మీకే తెలుస్తుందని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కలెక్టర్ ముందు వాపోయారు. శనివారం నాడు జిల్లా కలెక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి తో పాటు మంత్రి గుమ్మడి సంధ్యారాణి సోమవారం నుండి జరగనున్న శంబర శ్రీ పాలమాంబ అమ్మవారి జాతర ఏర్పాట్లు స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా చదురు గుడి, వనం గుడి ప్రయాంగణంలో ఏర్పాట్లును స్వయంగా పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. జాతర సందర్భంగా పారిశుధ్య, తాగునీటి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పార్కింగ్ ప్రదేశంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశంలో ఆరు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆలయ కార్య నిర్వహణ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. ప్రతి చోట బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్లకు రుసుం వసూళ్లు చేయాలని డిపిఓ కొండలరావుకి కలెక్టర్ ఆదేశించారు.

చదురు గుడి నుండి వనం గుడి వరకు కాలినడకనే నడిచి సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. జాతరకు కేవలం రెండు రోజుల గడువు ఉన్నందున ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. జాతర సందర్భంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ సాలూరు రూరల్



సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణను కలెక్టర్ తో పాటు మంత్రి గుమ్మడి సంధ్యారాణి అడిగి తెలుసుకున్నారు. వనం గుడి వద్ద ఏర్పాటుచేసిన క్యూలైన్లు ఏర్పాటుపై కలెక్టర్ అసహన వ్యక్తం చేశారు. అనంతరం వనం గుడిలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి తో పాటు జిల్లా కలెక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. చక్కగా ఉన్న దేవాలయంను పునర్మించడం ఎందుకంటూ మంత్రి సంధ్యారాణి కలెక్టర్ ముందు ప్రస్తావించారు. దేవాలయం పునర్ నిర్మాణం చేపడితే శ్రీ పోలమాంబ అమ్మవారి విగ్రహం స్వరూపం మారిపోయే అవకాశం ఉంటుందని ఆమె ఈ సందర్భంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న చైర్మన్ నైదాన తిరుపతి రావు ను మంత్రి గుమ్మడి సంధ్యారాణి పొగడ్తలతో ముంచారు. గతంలో చైర్మన్లు హుండీలు కోసం చూసేవారు. ఇప్పుడు మా చైర్మన్ తమ స్వంత డబ్బులు వెచ్చిస్తూరని ఆమె చైర్మన్ ఉద్దేశించి కలెక్టర్ ముందు ప్రస్తావించడం విశేషం.! అనంతరం గ్రామంలో సిరిమను తిరిగే ప్రదేశాలను పరిశీలించారు. సిరిమను తిరిగే రోడ్లన్నీ నీటితో శుభ్రం చేసి ఆరు రంగులతో డిజైన్ వేయాలని ఆదేశించారు. జాతర సందర్భంగా ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసే విధంగా తెలియపరుస్తూ దండోరా వేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ , మంత్రి సంధ్యారాణి వెంట జాతర ఇంచార్జ్ ఇంచార్జ్ , పార్వతీపురం సబ్ కలెక్టర్ వైశాలి, ఏ ఎస్ పి మనీషా వంగనపూడి, సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మక్కువ ఎస్సై, ఎం వెంకటరమణ , ట్రస్ట్ చైర్మన్ నైదాన తిరుపతిరావు , కమిటీ సభ్యులతో పాటు తదితర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డ్యాన్స్ వల్ల మానసిక ఉల్లాసం

### - ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**సీతంపేట జనవరి 24మేజర్ న్యూస్ :** జిల్లా కలక్టర్ ప్రవేశపెట్టిన మన్యంలో డ్యాన్స్ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. శనివారం ఆయన మల్లి బాలుర ఆశ్రమ పాఠశాల, సీవోఈ కళాశాలలో మన్యంలో డాన్స్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి డాన్స్ వేశారు. ఈ డాన్స్ వల్ల విద్యార్థుల్లో చురుకుదనం అలవడుతుందని అన్నారు. అలగే తరగతినీ సందర్శించి విద్యా ప్రమాణాలు పరిశీలించారు. ప్రతీ శనివారం అన్ని పాఠశాలల్లో మన్యంలో డ్యాన్స్ కార్యక్రమం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈవో నారాయుడు, పాఠశాల హెచ్ఎం ఏవి శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాలకొండ నగర పంచాయతీ మేనేజర్‌గా సూర్య నవీన్ చంద్ర



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నగర పంచాయతీ మేనేజర్‌గా పసుపులేటి సూర్య నవీన్ చంద్ర బాధ్యతలు స్వీకరించారు. ఈయన గొల్లప్రోలు నగర పంచాయతీలో సీనియర్ అసిస్టెంట్ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తు పదోన్నతి పై పాలకొండ నగర పంచాయతీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## బాలికలు అన్ని రంగాలలో ఎదగాలి

### - మండల ప్రత్యేక అధికారి రాధాకృష్ణ



**పాచిపెంట, జనవరి 24, మేజర్ న్యూస్ :** బాలికలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిగమించాలని మండల ప్రత్యేక అధికారి రాధాకృష్ణ తెలిపారు. మండలంలో పాంచాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రాధాకృష్ణ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు విద్య, ఆరోగ్యం, సాధికారత, బాల్య వ్యవహారాలు నిర్మూలన, సామాజిక రాజకీయ రంగాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. సమాజంలో ప్రతి ఒక్కరూ బాలికలను గౌరవించడం నేర్చుకోవాలని తెలిపారు.

అనంతరం విద్యార్థులతో బాలికల జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాత్రో, ఐసిడిఎస్ సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాకారిణికి ఉపాధ్యాయుల ఆర్థిక చేయూత



**బాడంగి, జనవరి 24 (మేజర్ న్యూస్) :** బాడంగి పీఎం శ్రీ జడ్పీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మరడాన ప్రసన్న ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 2 వరకు మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో జరిగే అండర్-19 బాలికల సాఫ్ట్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరఫున ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రసన్నకు రవాణా ఖర్చుల నిమిత్తం పాఠశాల పీడీలు రాము, రత్నాకర్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది రూ.5,000లను హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో రాణించి రాష్ట్రానికి, జిల్లాకు, బాడంగి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, శ్రీనివాసరావు, రాము, రత్నాకర్ పాల్గొన్నారు.

## పిన్నవలస స్వర్ణ గ్రామం పరిశీలించిన ఎంపీడీఓ



**బాడంగి, జనవరి 25, మేజర్ న్యూస్ :** రెగ్యులర్‌గా నిర్వహిస్తున్న స్వర్ణ గ్రామం విజిట్స్‌లో భాగంగా ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ శనివారం పిన్నవలస స్వర్ణ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వర్ణ గ్రామానికి సంబంధించిన అన్ని రికార్డులను ఆయన పరిశీలించారు. శాఖల వారీగా స్వర్ణ గ్రామ ఉద్యోగులు నిర్వహించవలసిన రికార్డుల నిర్వహణపై తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న యునైటెడ్ ఫ్యామిలీ సర్వే, అక్షర ఆంధ్ర కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. స్వర్ణ గ్రామంలో గత ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ-సర్వీసెస్ అమౌంట్ రూ.2, 300ను తక్షణమే పాత సెక్రటరీతో మాట్లాడి చెల్లించాలని ఆదేశించారు. లేనిపక్షంలో ప్రభుత్వ పైకాన్ని తమ వద్ద ఉంచుకున్న ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు. యునైటెడ్ ఫ్యామిలీ సర్వేను వేగవంతం చేయాలని సూచించిన ఎంపీడీఓ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిరోజూ ప్రతి ఉద్యోగి కనీసం 10 కుటుంబాల సర్వే పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

## స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన

**– పాల్గొన్న ఎంపిడిఓ రవికుమార్**





**బొబ్బిలి, జనవరి 24 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి మండల బొబ్బిలి మండలంలో స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛఆంధ్రా కృష్ణాపురం గ్రామంలో చెత్త సంపద కేంద్రాలు ద్వారా మరియు వర్మీ విడుదల పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు జరిగినవి. స్థానిక ఎంపీడీవో రవికుమార్ మరియు డిప్యూటీ ఎంపీడీవో అదనపు ఛార్జీ డి.వి.అప్పారావు, పంచాయతీ కార్యదర్శి, సచివాల సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్ పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం వద్ద జీరో గ్యాప్ శానిటేషన్‌పై ప్రతిజ్ఞ చేయడం జరిగిందని తెలిపారు.

# సంఘాల బలోపేతం కోసం ఈ నారీలకు శిక్షణ

**నాలుగో రోజు శిక్షణలో ఏపీఎం రాజ శేఖర రావు**




**మెరకముడిదాం జనవరి 24 మేజర్ న్యూస్ :** స్వయం సహాయక సంఘాల బలోపేతం కోసం ఈ నారీలు, విఓఏలకు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని మండల వెలుగు ఏపిఎం రాజశేఖర్ రావు అన్నారు. శనివారం మెరకముడిదాం మండలం లోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం ఎం.వి.రాజశేఖర్ రావు అధ్యక్షతన 4వ రోజు ఈ నారీ, సిఆర్‌పి మరియు విఓఏలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నారీ బాధ్యతలు, సీఆర్పీ బాధ్యతలు విపులంగా తెలియ పరుస్తూ రానున్న రోజుల్లో స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలని కోరారు.

అన్ని సంఘాలతో సమన్వయం తో పని చేయాలని, ప్రభుత్వ పథకాలు పట్ల వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ అధ్యక్షులు టి.స్వాతి, సిసిబి సూర్యారావు విఓఏలు ఈ నారీలు, సిఆర్పీలు నాలుగో రోజు శిక్షణా కార్యక్రమం నకు హాజరయ్యారు.

# యేసు క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శం

**– విజయవంతంగా జరుగుతున్న ఆత్మీయ ఉజ్జీవ సభలు – సభల్లో యేసుక్రీస్తు బోధనలపై ప్రభావవంతమైన సందేశాలు**







**విజయనగరం (జామి) జనవరి 24 (మేజర్ న్యూస్) :** యేసు క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శంమని ఎస్.కోట జీసస్ ఇవాంజికల్ మినిస్ట్రీస్ ఆర్చ్ బిషఫ్ డా.రెవ.డి.ఎస్.దేవ ప్రసాద్ అన్నారు. జామి మండలం అన్నమరాజుపేటలో జరుగుచున్న క్రైస్తవ ఆత్మీయ ఉజ్జీవ సభలలో ఆయన మాట్లాడుతు యేసుక్రీస్తు త్యాగ జీవితం, ప్రేమ మార్గం, క్షమాశీలత గురించి వివరించారు. దేవునికి సంపూర్ణంగా లోబడిన జీవితమే నిజమైన ఆశీర్వాదాలకు మార్గమని, ప్రతి విశ్వాసి తన జీవనంలో క్రీస్తు స్వభావాన్ని ప్రతిబింబించాలని పిలుపునిచ్చారు. యేసుక్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, సేవా భావనలను ప్రస్తావించారు. కుటుంబాల్లో ఐక్యత, సమాజంలో సహోదర భావం పెరగాలంటే క్రీస్తు బోధనలను ఆచరించాలని అన్నారు. మానవత్వం, కరుణ, సేవ ద్వారానే దేవుని రాజ్యాన్ని అనుభవించగలమని వివరించారు. ఆత్మీయ ఉజ్జీవ సభలు భక్తిశ్రద్ధలతో, విశేష ప్రజాస్పందనతో విజయవంతంగా జరుగుతున్నాయి. ఈ సభల్లో ప్రముఖ దేవుని సేవకులు యేసుక్రీస్తు బోధనలపై లోతైన, హృదయాన్ని తాకే సందేశాలు అందించారు. సభలలో స్తోత్ర గీతాలు, ప్రార్థనలు, ఆత్మీయ ఆరాధనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనేక మంది విశ్వాసులు ఈ సభల్లో పాల్గొని ఆత్మీయ ఉత్సాహం పొందారు. ముందుగా సభల ఏర్పాట్లు సంఘ వ్యవస్థాపకులు కి.శే. చిప్పాడ జోసఫ్ రామారావు కుమారులు చిప్పాడ అమృతరావు (అప్పారావు), చిప్పాడ ప్రభుదాస్ పరిశీలించి నిర్వహకులను అభినందించారు. ఈ కార్యాక్రమంలో విశాపట్నం గ్లోరియస్ మినిస్ట్రస్ పాస్టరు చంద్రశేఖర్, అంతర్జాతీయ క్రైస్తవ ప్రసంగీకులు డా.వి.స్టీవెన్, యేసు క్రీస్తు ప్రార్థన మందిరం పాస్టరు, జామి మండల పాస్టర్స్ ఫెల్ షిఫ్ ప్రెసిడెంటు రెవ కోటాన డేవిడ్, దయమణి, ప్రశాంత్ కుమర్, సాల్మన్ రాజ్ కుమార్, మండల పాస్టర్లు, సంఘ సభ్యులు, క్రీస్తు ఆరాధకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ బాలికా దినోత్సవ అవగాహనా కార్యక్రమం




**కొత్తవలస, జనవరి 24 (మేజర్ న్యూస్) :** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల డా.బి.ఆర్.అంబేద్కర్ బాలికలు గురుకులం లో ప్రిన్సిపాల్ ఎన్. వి. ఎస్. లక్ష్మీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని లకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు హెల్త్ అసిస్టెంట్ ఎల్.సత్యారావు తెలిపారు. బాలికల విద్య, ఆరోగ్యం, సమానత్వం, లింగ వివక్ష, భద్రత, బాలికల అక్రమ రవాణా, భ్రూణ హత్యలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, బాలికలు చట్టాలుపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

ఆడ పిల్లను పుట్టనిద్దాం.-ఎదగ నిద్దాం, భేటీ బచావో-భేటీ పడావో, ప్రతీ ఆడపిల్లని శక్తి వంతం చేయండి-విద్యను అందించండి. ఆడ బిడ్డను రక్షించండి-దేశాన్ని రక్షించండి అని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి.పద్మావతి, హెచ్.ఎస్.ఈశ్వర రావు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వర రావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ.ఎన్.ఎమ్. లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే బలమైన పోషకాహారం తీసుకోవాలి

**– అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రోహిణి రావు**



**బొబ్బిలి, జనవరి 24 (మేజర్ న్యూస్) :** ఆడపిల్లలు ఆరోగ్యం గా ఉండాలంటే బలమైన పోషకాహారం తీసుకోవాల్సి ఉందని బొబ్బిలి జూనియర్ సివిల్ జడ్జి ఎం. రోహిణి రావు తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలికల పాఠశాల లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ప్రచారం "ప్రోహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, 2006, డయాగ్నస్టిక్ అండ్ ప్రి-నేటల్ టెక్నిక్స్ (ప్రోహిబిషన్ ఆఫ్ సెక్స్ సెలెక్షన్ యాక్ట్, 1994) గురించి పోషకాహారం తీసుకోవాల్సిన అవసరం, ఆడపిల్లలకు ఆరోగ్యం గా ఉండాల్సిన అవశ్యకత, చదువు మరియు వాటి ప్రయోజనాలు , ఉద్యోగం తెచ్చుకొని సమాజ అభివృద్ధి లో భాగం పంచుకోవడం, బహిష్టు పరిశుభ్రత కోసం పిల్లలకు అవగహన కల్పించారు. ప్రభుత్వ బాలికా శిశు సంక్షేమ పథకాలు కోసం అవగాహన కల్పించుకోవాలని పలు సూచనలు చేశారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు



**చీపురుపల్లి జనవరి 24 మేజర్ న్యూస్ :** అర్హులకు తప్పనిసరిగా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు హామీ ఇచ్చారు. చీపురుపల్లి క్యాంప్ కార్యాలయంలో శనివారం 'ప్రజా దర్బార్' నిర్వహించారు. స్థానిక ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపాలనే లక్ష్యంతో 'ప్రజా దర్బార్' నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కి వినతులు అందజేశారు. పించన్లు, రేషన్ కార్డులు, సాగునీటి సమస్యలు, భూ వివాదాలు, వ్యక్తిగత ఆర్థిక సహాయం కోరుతూ ప్రజలు అర్జీలు సమర్పించారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని కళా ఆదేశించారు.

ప్రభుత్వం ప్రజల కోసం ఉంది, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని బాధితులకు ఎమ్మెల్యే కళా వెంకటరావు భరోసా ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాలను తీర్చడమే ప్రజాప్రతినిధిగా తన ప్రథమ కర్తవ్యమన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను అధిగమించి, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ఇంటింటికీ చేరుస్తామని చెప్పారు. ప్రతి వినతిపై ప్రత్యేక శ్రద్ధ వహించి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ అవినీతిమయం

- అధికార కూటమి ఎమ్మెల్యే ధర్నాలో కూర్చోవడం.. - ప్రభుత్వ వ్యవస్థల పనితీరుకు అద్దంపడుతోంది..
- జగన్మోహన్ రెడ్డి చేపట్టిన రీ సర్వే పై దుష్ప్రచారం చేస్తూ.. - అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం..
- ఇప్పుడు అదే రీ సర్వేను తప్పులు తడకగా మార్చేసింది.. - వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు



**కొత్తవలస, జనవరి 24 మేజర్ న్యూడ్ :** కూటమి ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అవినీతిమయం అయిపోయిందని, స్వయంగా అధికార కూటమి ఎమ్మెల్యే ఒక ధర్నాలో కూర్చోవడం ప్రభుత్వ వ్యవస్థల పనితీరుకు అద్దంపడుతోందని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను)విమర్శించారు. ఎన్నికలకు కొద్దీ రోజుల ముందు జగన్మోహన్ రెడ్డి చేపట్టిన రీ సర్వే పై దుష్ప్రచారం చేస్తూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు అదే రీ సర్వేను తప్పులు తడకగా మార్చేసిందని ధ్వజమెత్తారు. ఇందుకు శుక్రవారం ఎల్ కోట తహసిల్దార్ కార్యాలయం ఎదుట టీడీపీ నాయకులు చేసిన ధర్నాలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కూర్చోవడాన్ని ఆయన ఉటంకించారు. . శనివారం కొత్తవలసలోని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి గొరపల్లిశివ. నక్కల నాయుడు బాబు తో కలిసి ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈరోజు పత్రికలు, ఛానెల్స్, సోషల్ మీడియాలో ప్రముఖంగా అధికార కూటమి ఎమ్మెల్యే లలిత కుమారి స్వయంగా ధర్నా లో పాల్గొన్నట్టు వార్తలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈరోజు జిల్లా రెవెన్యూ వ్యవస్థలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయడానికి ఎల్ కోట తహసిల్దార్ కార్యాలయం ఎదుట తెలుగుదేశం కార్యకర్తలు చేసిన ధర్నాలో స్వయంగా స్థానిక అధికార పార్టీ కూటమి ఎమ్మెల్యే పాల్గొనడంతో తేటతెల్లమవుతోందన్నారు.

కూటమి ప్రభుత్వం ఒక వైపు పీజీఆర్ఎస్ అనే ఒక ప్రత్యేకమైన వ్యవస్థను తీసుకువచ్చి అధికారులు, ఎమ్మెల్యేలతో ప్రజా సమస్యలపై గ్రీవెన్స్ తీసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం గ్రీవెన్స్ నిర్వహిస్తూ ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తూ వాటిని నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తామని ఒక టైమ్ బాండ్ కూడా ప్రజల్లో విస్తృత ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యల కోసం పీజీఆర్ఎస్ అనే ఒక పెద్ద వ్యవస్థనే ఏర్పాటు చేసుకున్నామని ఈ కూటమి ప్రభుత్వం చెప్పుకుంటోందని ఆయన ఉటంకించారు. ఎమ్మెల్యేలు సైతం కలెక్టరేట్ కి వెళ్ళి అధికారులకు గ్రీవెన్స్లు ఇవ్వడం హాస్యాస్పదం అన్నారు. వాస్తవానికి ప్రజలు తమ సమస్యలు కోసం ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్ళడం సర్వసాధారణం. వాటిని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించడం ప్రజాప్రతినిధుల విధి విధానం అన్నారు. అయితే అధికార పార్టీ ఎమ్మెల్యే స్వయంగా ధర్నాలో కూర్చోవడం అంటే ఈ జిల్లాలో ప్రభుత్వ వ్యవస్థలు సక్రమంగా పనిచేయడం లేదని స్పష్టమవుతోందన్నారు. ఈ ప్రభుత్వంలో అధికార వ్యవస్థలన్నీ అవినీతిమయం అయిపోయానడానికి ఇంత కన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదని అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో సామాన్యుడు తన భూమిని తాను నమోదు చేసుకోవడానికి వీఆర్వో స్థాయి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఏ విధమైన అవినీతిమయం అయిందనడానికి ప్రత్యక్షంగా ప్రజలను అడిగితే చెబుతారని అన్నారు. స్పష్టమవుతోందన్నారు. అంటే ఈ జిల్లాలో అధికార యంత్రాంగాన్ని ఏదో మూడో శక్తి నియంత్రిస్తుందన్న వాదన బలపడుతోందన్నారు. ఇక్కడ ఎన్నికైన శాసన సభ్యులకే అధికారులు మాట వినడం లేదంటే, వారిని ఇంకేదో శక్తి ఎక్కడ నుంచో మానిటరింగ్ చేస్తున్నట్టు స్పష్టమవుతోంది అన్నారు. ఆధునిక సాంకేతికతను జోడించి డ్రోన్ కెమెరాలతో ఆనాడు జగన్మోహన్ రెడ్డి రీ సర్వే చేస్తే, దాన్ని అధికారం కోసం ప్రజల్లో దుష్ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు అదే రీ సర్వేను తప్పులు తడకగా మార్చేసిందన్నారు. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, రెవిన్యూ యంత్రాంగం అవినీతిమయం అయిపోయిందని మజ్జి శ్రీనివాసరావు విన్నవించారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నెక్కల నాయుడు బాబు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ గొరపల్లి శివ, జిల్లా జనరల్ సెక్రెటరీ గొర్లె రవికుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు. మదిన అప్పల రమణ. ప్రకాష్. వెలగల వెంకటరమణ పిఎస్ఎన్ పాత్రుడు. పెదిరెడ్ల శ్రీనివాసరావు.పీతల కృష్ణ. లంక భాస్కర్, భూసాలు దేవుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరవీరులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బేబీనాయన

**బొబ్బిలి, జనవరి 24: మేజర్ న్యూస్ :** 1757, జనవరి 24వ తేదీన బొబ్బిలి సంస్థాన సైన్యానికి మరియు ఫ్రెంచ్, విజయనగర సంస్థాన సంయుత సైన్యానికి మధ్య జరిగిన యుద్ధంలో వీరోచితంగా పోరాడి అమరులైన వీరసైనికులకు శనివారం ఉదయం యుద్ధస్థంభం వద్ద గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ బొబ్బిలి యుద్ధం ఆంధ్ర చరిత్రలో వీరత్వానికి, పౌరుషానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. బొబ్బిలి సైన్యం తమకున్న తక్కువ సంఖ్యతోనే తీవ్రంగా ప్రతిఘటించి విజయనగరం మరియు ఫ్రెంచ్ సైన్యాన్ని ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రాణాలు కోల్పోవడం ఖాయమని తెలిసినవెంటనే, రాణీ మల్లమ్మదేవి సహా మహిళలు, పిల్లలు ఆత్మత్యాగం చేసుకున్నారని అన్నారు. అంతటి మహా యుద్ధంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, కోట దగ్గర ఉన్న రాజా శ్రీ రంగారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి రాజకుటుంబం అభిమానులు, నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆకులకట్ట, కోటిపల్లిలో పసువైద్య శిబిరాలు



**బాడంగి, జనవరి 24 (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం–పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 31 వరకు బాడంగి మండలంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆకులకట్ట మరియు కోటిపల్లి గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 62 చూడు పరీక్షలు నిర్వహించగా, 180 పశువులకు నట్టల నివారణ మందులు, 45 పశువులకు గర్భకోశ చికిత్సలు అందించారు. అదేవిధంగా 200 గొర్రెలకు వ్యాక్సినేషన్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గోకులాలు–పల్లె పండగ, బహు వార్షిక పశుగ్రాసాల సాగు– హరితగోపాలం, పశు బీమా పథకం, పశుకిసాన్ క్రెడిట్ కార్డు, నాణ్యమైన ఇన్పుట్ సరఫరా, లింగ నిర్ధారిత వీర్య పంపిణీ వంటి ప్రభుత్వ పథకాలపై డా. శ్రీనివాస్ గారు (సహాయ సంచాలకులు, ప్రాంతీయ పశువైద్యశాల, తెర్లాం) రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బాడంగి మండల పశు వైద్యాధికారి డా. ఎం. సతీష్ కుమార్ నాయుడు, ఆకులకట్ట, కోటిపల్లి గ్రామాల ప్రజా నాయకులు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులకు బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన




**బాడంగి, జనవరి 24, మేజర్ న్యూస్ :** స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో శనివారం బాలికల దినోత్సవం సందర్భంగా బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంపై విద్యార్థులుకు అవగాహన సమావేశం నిర్వహించారు. బాడంగి మండలానికి చెందిన అంగన్వాడీ సూపర్వైజర్లు ఎస్.కె.గౌరమ్మ, వై.వి.నాగమణి, ఏ.శ్రీదేవి ఆద్వార్యంలో నిర్వాహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తుపై పడే ప్రభావాలను వారు వివరించారు.బాలికలకు సరైన విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని, బాల్య వివాహాలను సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు. బాలికలు తమ హక్కులపై అవగాహన కలిగి ధైర్యంగా ముందుకు సాగాలని ప్రిన్సిపాల్ జి.హరిత సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొని బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

# ఆశజనకంగా మామిడి పూతలు

## సీజన్లో మామిడి దిగుబడులు పెరుగుతాయన్న ఆశల్లో రైతులు



**పూసపాటిరేగ (మేజర్ న్యూస్) :** మామిడి రైతుల్లో ఈ సీజన్లో దిగుబడులు పెరుగుతాయన్న ఆశలు చిగురిస్తున్నాయి. ఇంకా తయాడాది మంచు అధికంగా కురవడంతో మామిడి పోత వచ్చినప్పటికీ మంచు దెబ్బకు పోత మాడిపోవడంతో దిగుబడలు అంతంత మాత్రంగానే వచ్చినప్పటికీ ట్రంపు విధానాల వలన పీకుమతులు గత ఏడాది నిలిచిపోయాయి. ఇతర రాష్ట్రాలకు కూడా అనుకున్నంతగా ఎగుమతులు లేకపోవడం వలన రైతులు మామిడి వలన రైతులు నష్టపోయారు. తాజాగా మామిడి పూతలు ఆశాజనకంగా రావడంతో ఈసారైనా మామిడి దిగుబడులు పెరుగుతాయన్న ఆశలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. గతంలో కంటే ఈ ఏడాది తాజాగా మంచు తక్కువగా కురవడం వలన పిందే నిలబడుతుందన్న ఆశలు రైతుల వ్యక్తం అవుతున్నాయి. మామిడి దిగుబడులు పెరిగితే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎగుమతులకు అవకాశాలు కల్పించి గిట్టుబాటు ధర కల్పించే విధంగా మామిడి రైతులమంతా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని మామిడి రైతులు చెబుతున్నారు.

## కర్లాంలో అఖండ హరినామ సంకీర్తన



**చీపురుపల్లి జనవరి 24 మేజర్ న్యూస్ :** మండలంలోని కర్లాం గ్రామంలో రామ మందిరం వద్ద అఖండ హరినామ సంకీర్తన శుక్రవారం ప్రారంభించారు. అఖండ హరినామ సంకీర్తన వారం రోజులపాటు 29 వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సంకీర్తనలో పలు గ్రామాలకు చెందిన భక్తులు, భజన బృందాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి, బాణాన శ్రీనివాసరావు, వెంకటరమణ, కెల్ల రామారావు, రామకృష్ణ నాయుడు, దుగ్గ రామకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆంజనేయపురంలో పట్టపగలే చోరీ

**- తులం బంగారం, రూ.50 వేల నగదు అపహరణ**



**చీపురుపల్లి జనవరి 24 మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆంజనేయపురం శివారులో నివాసం ఉంటున్న డి వెంకట లక్ష్మి ఇంటిలో శుక్రవారం సాయంత్రం సమయంలో దొంగ తనం జరిగింది. ఈ చోరీలో బాధితరాలుకి చెందిన తులం బంగారు ఆభరణాలతో పాటు రూ.50 వేల నగదు పోగొట్టుకున్నట్టు శనివారం పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. దీంతో విజయనగరం నుంచి క్లూస్ బృందం వచ్చి ఆధారాలను సేకరించారు. ఎస్ఐ ఎల్.దామోదరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటలక్ష్మి రహదారి పక్కన చిన్నా చితకా వ్యాపారం చేసుకుంటూ రూపాయి రూపాయిగా పోగుచేసిన మొత్తాన్ని ఎత్తుకుపోవడంతో ఆమె భోరుమంటుంది.

## ప్రజలందరి సహకారంతోనే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' సాధ్యం : ఎమ్మెల్యే కోళ్ల




**లక్కవరపు కోట జనవరి 24 (మేజర్ న్యూస్) :** సమాజంలో అందరి సహకారంతోనే స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని ఎస్ కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఖాసాపేట పంచాయతీ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి ఎంపీడీఓ ఎస్.అప్పారావు ఇతర అధికారులు పాల్గొనగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా అధికారులతో కలిసి పరిసరాలను పరిశీలించారు అవగాహనా ర్యాలీ నిర్వహించడం తో పాటు స్వయంగా చీపురు పట్టి శుభ్రత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. "స్వచ్ఛమైన గ్రామాలే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్?కు పునాదని ప్రతి ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారి నుండి కాపాడుకోవచ్చన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ పంచాయితీ పరిధిలో మొక్కలు నాటడం, డ్రైనేజీల శుభ్రతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. 2047 నాటికి ఆంధ్ర ప్రదేశ్ సంపూర్ణ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడం కోసం సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమం కి శ్రీ కారం చుట్టారు అని ఈ కార్యక్రమం లో ప్రజలు అందరు భాగస్వామ్యం కావాలి అని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపాల్ నాయుడు వార్డ్ మెంబెర్స్ టీడీపీ నాయకులు కొటాన విజయ్ వైస్ ప్రెసిడెంట్ కొటా న శ్రీను టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వర రావు కోళ్ల హసీతా నాయుడు కోళ్ల రాము నాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' సాధ్యం: ఎమ్మెల్యే



**చీపురుపల్లి జనవరి 24 మేజర్ న్యూస్ :** సమాజంలో అందరి సహకారంతోనే స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని మాజీ మంత్రి, శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎడ్ల రూప్నీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కళా స్వయంగా అధికారులతో కలిసి పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. "స్వచ్ఛమైన గ్రామాలే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు పునాదని ప్రతి ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారి నుండి కాపాడుకోవచ్చన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ పంచాయితీ పరిధిలో మొక్కలు నాటడం, డ్రైనేజీల శుభ్రతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగళగిరి సుధా రాణి, ఎంపిడిఓ ఐ.సురేష్, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కె త్రిమూర్తులరాజు, మండలానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ రాజ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 29 నుంచి హజరత్ ఖాదర్ బాబా 67వ ఉరుసు మహోత్సవాలు







**విజయనగరం జనవరి 24 (మేజర్ న్యూస్) :** తమిళనాడు రాష్ట్రం తిరుచునాపల్లి నవాబ్ ఖాదర్ ఖాన్ కి సర్దార్ ఖాన్, ముహమ్మద్ ఆలీ ఖాన్ అనే ఇద్దరు కుమారులు. ఖాదర్ ఖాన్ పుట్టుకతోనే నవాబ్ అయినప్పటికీ, దైవోపాసనలో ఆయన ఫకీర్ జీవితం గడిపే వారు. ఆయనకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య బీఅమ్మ కు పదిహేను మంది కుమారులు, ఆరుగురు కుమార్తెలు. ఇక రెండో భార్య ఒక హిందూ స్త్రీ. ఇక తిరుచునాపల్లి ఖాదర్ ఖాన్ జమీనా ఆమెకే హక్కైంది. బీఅమ్మ కుమారుల్లో సర్దార్ ఖాన్, అలీఖాన్ లు ప్రత్యేకత కలిగిన వారు. సర్దార్ ఖాన్ విశాఖపట్నం వచ్చి స్థిరపడ్డారు. సోదరుడు ముహమ్మద్ ఆలీఖాన్ బ్రిటిష్ సైన్యంలో పనిచేసి రిటైర్మెంట్ అనంతరం విజయనగరం వచ్చి ఇక్కడ ఒక మసీదులో దైవ కార్యక్రమాలు నిర్వహించేవారు. ఆయన భార్య బీమాబీబీకు నెలలు నిండిన తర్వాత కంటోన్మెంట్ లోని గోశాల వద్ద గల తాత గారి ఇంట హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా వారు 1900 సంవత్సరం, నవంబర్ 23 న జన్మించారు. భగవంతుడు లోక కళ్యాణం కోసం ఒక సర్వోత్తమునిని మానవ రూపంలో అవతరింప చేయడం కోసం ఒక ఉత్తమమైన మానవ వంశాన్ని ఎంచుకుంటాడనేది అక్షర సత్యం. ఖాదర్ వలీ బాబా వారి తండ్రి ముహమ్మద్ ఆలీఖాన్ వారి వంశం, జీవితం ఒక మహా యజ్ఞ వేదిక వంటిది. అందుకే తాను చేసిన సూఫీ ఆధ్యాత్మిక యాగంలో యజ్ఞఫలంగా ముహమ్మద్ ఆలీఖాన్ వారికి బాబా ఖాదర్ వలీ జన్మించారు. ఖాదర్ బాబా బాల్యంలోనే ఆయనొక దైవిక అంశలో పుట్టారని దానికి అనేక మహిమలు గోచరమయ్యాయి. యుక్త వయసులోకి వచ్చిన ఖాదర్ వలీ తన తండ్రి అంపశయ్య పై ఉండగా ఆయన కోరిన కోర్కె మేరకు నాగపూర్‌లోని హజరత్ తాజ్ బాబా వారి దర్శనార్థం వెళ్ళారు. వెళ్లిన మూడు రోజుల్లోనే తాజ్ బాబా వారి ప్రియ శిష్యునిగా ఖాదర్ షా ఆయన ఆశీస్సులు పొందుకుని గురోపదేశంతో తూర్పున ఉన్న బాబామెట్ట కీకారణ్యంలో దశాబ్దాల పాటు కఠోరమైన తపస్సును ఒనర్చారు. ఖాదర్ బాబా గారిని మహర్షిగా ప్రస్తుతించిన నాటి విజయనగరం పూసపాటి మహా రాజులు బాబామెట్టలో ఖాదర్ బాబుకు నివాసంగా ఒక ఆశ్రమంను, దాని చుట్టూ కొంత భౌగోళిక ప్రాంతాన్ని హక్కుగా కల్పించారు. ఇక అప్పటి నుంచి ప్రజలు బాబా దర్శనార్థం వచ్చి ఆయనచే మేలులు పొందేవారు. అలా ఖాదర్ బాబా మహిమా ప్రాశస్త్యం నలుదిశలా వ్యాపించి నేడు విశ్వ వ్యాప్తితమై ప్రతీ ఏటా వేలాది మంది భక్తుల తాకిడితో ఆధ్యాత్మిక సూఫీ మహా క్షేత్రంగా ఖ్యాతి గాంచింది. 1961 లో ఖాదర్ బాబా తనకు తానుగా భగవంతుని సన్నిధిని వెళ్ళేందుకు సమయం నిర్ణయించుకుని తెర చాటు (పవిత్ర దివ్య సమాధి) లోకి వెళ్ళారు. 1961 నుంచి తూర్పున ఎత్తైన శిఖరం బాబామెట్టపై వెలసిన ఖాదర్ బాబా వారి దర్గా(దివ్య సమాధి) ఈ నగరానికి సూఫీ ఆధ్యాత్మిక కాంతులను ప్రసరిస్తోంది. ఇక నాటి నుంచి భక్తులు, దర్గా, దర్బార్ నిర్వాహకులు ప్రతీ ఏటా బాబా వారికి సుగంధ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. తొలిలో ఎన్నో ఏళ్ళ పాటు నిరాధారణకు గురైన ఖాదర్ బాబా వారి క్షేత్రం..అటు తర్వాతా తన ప్రియశిష్యులైన హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా (చీమలపాడు బాబా) వారి అకుంఠిత దీక్షతో మహోన్నత క్షేత్రంగా తీర్చిదిద్దబడింది. గురు ఉపదేశంతో ఖాదర్ బాబా దర్గాను, దర్బార్ ను అభివృద్ధి చేయడంతో పాటు ఆరున్నర దశాబ్దాలు(66ఏళ్ళు)గా ఖాదర్ షా వారు ప్రారంభించిన దివ్యన్న సమారాధనను ఒక యజ్ఞంలా హజరత్ అతావుల్లా షరీఫ్ షా బాబా..ఆయన తదనంతరం బాబా వారి తనయుడు ఖలీల్ బాబు నిర్విరామంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఉరుసు మహోత్సవాల సమయంలో మరింత ఘనంగా లక్షలాది మందికి అన్న సమారాధన ద్వారా బాబా ప్రసాదాన్ని అందిస్తూ వస్తున్నారు. అతావుల్లా బాబా సూఫీ పరంపరలో ఆయన కుమారులు మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ చీమలపాడు పీఠాధిపతిగా ఉండగా, మరో కుమారుడు మానవతా వాది, సామాజిక సేవకుడైనటువంటి డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబు(ఖలీల్ బాబు) సేవలను గుర్తించి రాష్ట్ర వక్ఫ్ బోర్డు విజయ నగరం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ కు ధర్మకర్తగా బాధ్యతలు అప్పగించింది. ఖలీల్ బాబు (ముతవల్లి) ధర్మకర్తృత్వంలో గత కొన్నేళ్లుగా ప్రశాంతత, మత సామరస్యత వాతావరణంలో జరుగుతున్న హుజూర్ హజరత్ ఖాదర్ బాబా వారి 67వ ఉరుసు మహోత్సవాలు ఈ నెల అనగా 2026 జనవరి29 నుంచి ప్రారంభమై 3 రోజుల పాటు అత్యంత ఘనంగా జరగనున్నాయి. ఈ ఉరుసు మహోత్సవాలకు ప్రతీ ఏటా దేశ విదేశాలతో పాటు దక్షిణాది, తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో ఖాదర్ బాబా ఉరుసు ఉత్సవాలు జాతీయ సమైక్యతకు తార్కాణంగా నిలుస్తున్నాయి. గత అరవై ఏళ్లుగా జరుగుతున్న..ఈ ఉరుసు మహోత్సవాల్లో ఇప్పటి వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార, పోలీస్ యంత్రాంగంతో పాటు దర్గా దర్బార్ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజల సహకారంతో ఘనంగా జరుగుతూ వస్తున్నాయి.

## అగ్ని ప్రమాదంలో పాన్ షాప్ దగ్ధం.. పలువురికి గాయాలు



**తెర్లాం, జనవరి 24 (మేజర్ న్యూస్) :** స్థానిక ఎస్.సి.కాలనీలో శనివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో పాన్ షాప్ దగ్ధ మైంది. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ప్రమాదంలో చింతాడ చిన్నమ్మలు భర్త రామారావు పాన్ షాప్ లో ఉన్న సామాన్లు కాలి బూడిదయ్యాయి. ఎగసిన మంటలను అదుపు చేసేందుకు వెళ్లిన పలువురికి తీవ్రగాయాలయ్యాయి. .గాయాలు తగిలిన వారికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రెడ్డి స్వాతి చికిత్సలు అందించారు.

జరిగిన విషయం తెలుసుకున్న ఎఫ్ ఏ సి తహశీల్దార్ గొంగాడ సత్య నారాయణ ఆర్.ఐ ఎం.కృష్ణ మూర్తి నాయుడు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని వీక్షించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని జరిగిన నష్టం పైన అంచనా తయారు చేయాలని ఆర్ఐని ఆదేశించారు. వీఆర్వో డి.రాము ఇచ్చిన సమాచారం మేరకు నివేదికలు తయారు చేశారు.

# దుగ్గేరు పవర్ ప్రాజెక్ట్ రద్దుపై మంత్రి సంధ్యారాణి ప్రకటన చేయాలి

- ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాడుతుంటే తప్పుడు ప్రచారమని ఆరోపణలా?
- పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే పనసభద్ర, కొదమ పంచాయతీలో గిరిజన గ్రామాలు ఖాళీ చేయాల్సిందే!
- వేలాది ఎకరాల గిరిజన భూములకు నష్టం – గిరిజనులకు జీవనాధారమైన సురాపాడు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి
- వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ రాయల సుందర్రావు – కూటమి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు పీసా చట్టం ఉల్లంగానే
- రాష్ట్ర రైతు కూలీ సంఘం కార్యదర్శి దంతులూరు వర్మ







**మక్కువ, జనవరి 24, (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , సాలూరు నియోజకవర్గ పరిధిలో గల దుగ్గేరు గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ రద్దు చేస్తున్నట్టు మంత్రి సంధ్యారాణి ప్రకటన చేయాలని పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ రాయల సుందర్రావు డిమాండ్ చేశారు. శనివారం దుగ్గేరు ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న పంపుడు పవర్ స్టోరేజ్ నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ కోకన్వీనర్ పీడిక అసిరి ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ రాయల సుందర్రావు మాట్లాడుతూ.. పంపుడు పవర్ స్టోరేజ్ ప్రాజెక్టు ను వ్యతిరేకిస్తూ ఈ ప్రాంత గిరిజనులు అనేక చోట్ల పంచాయతీ స్థాయిలో సదస్సులు నిర్వహిస్తుంటే. గిరిజనలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. మేము తప్పుడు ప్రచారం చేసినట్లయితే , మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఈ ప్రాంతంలో ఫ్లవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయట్లేదని. జీవో నెంబర్ 84 విడుదల చేయలేదని మంత్రివర్గ తీర్మానం జరగలేదని బహిరంగ ప్రకటన విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. గిరిజనులకు జీవనాధారమైన సురాపాడు మినీ రిజర్వాయర్ కావాలని ఎమ్మెల్యేలను, ఎంపీలను కలిసి మొరపెట్టుకుంటే కనీసం పట్టించుకోలేదు. ఇప్పుడు రైతులకు ఆడారు గెడ్డ పరివాహక ప్రాంతానికి తీవ్ర నష్టం కలిగించే పవర్ ప్రాజెక్టును తీసుకువస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే కొండల్లో బతుకుతున్న పనస భద్ర, కొదమ పంచాయతీలో ఉండే అనేక గిరిజన గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుంది. చుట్టు పక్కల ఉండే గ్రామాల్లో కూడా ఈ ప్రాజెక్టు ప్రభావంతో అనేక మంది గిరిజనులు తమ భూములు కోల్పోవాల్సి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఈ ప్రాంత గిరిజనులంతా ఏకమై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు.

**కూటమి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు పీసా చట్టాన్ని ఉల్లంఘించడమే :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటు వ్యక్తులకు ఉపయోగపడే రైతు కూలీ సంఘం(ఆం.ప్ర) రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ ఈ విధంగా ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని పోగొట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేద్దాం వలసలను అరికడదాం అనే ఆలోచనలను ప్రభుత్వాలు చేయడం లేదని కేవలం ప్రైవేట్ వ్యక్తులకు ఉపయోగపడే ఈ హైడ్రో పవర్ ప్రాజెక్టులకు ఈ కూటమి ప్రభుత్వం విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నదని అన్నారు. ఈ అనుమతులు ఇవ్వడం ఏజెన్సీలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ హక్కులను, పిసా చట్టం, అటవీ హక్కుల చట్టం, ఆదివాసీలు పోరాడి సాధించుకున్న 1/70 చట్టంలను ఉల్లంఘించడమే అని అన్నారు.

బడా కార్పొరేట్ సంస్థలకు, హైడ్రోపవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి వేల ఎకరాల జిరాయితి, అటవీ భూములను కేటాయిస్తూ గిరిజనుల జీవన భద్రతకు, పర్యావరణానికి, సాగునీటి వనరులకు నష్టం కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ల నిర్మాణం కోసం జీవోలు 51, 13, 2లను విడుదల చేసింది. వీటిని రద్దు చేయాలని అల్లూరి జిల్లాలో ఇప్పటికే వేలాదిమంది కదలి ఆందోళన చేస్తున్నారు. అయినా ఈ ప్రభుత్వం దుగ్గేరు వద్ద చింత గ్రీన్ ఎనర్జీ అని ప్రైవేట్ కంపెనీకి 2000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పంపుడు స్టోరేజ్ హైడ్రోపవర్ ప్లాంట్కు జీవో ఎంఎస్ 84ను విడుదల చేసింది. దీనికి వ్యతిరేకంగా, రాజకీయాలకు అతీతంగా అందరూ ఐక్యమై ఉద్యమించాలని ఆదివాసీలు, రైతులు, ప్రజాస్వామికవాదులు, మేధావులు ఈ పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గిరిజన గ్రామాలకు, పర్యావరణానికి, పంట భూములకు నష్టం కలిగించే పంపుడు స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ స్థానంలో పవన, సౌర విద్యుత్ వంటి ప్రత్యామ్నాయ ప్రాజెక్టులపై దృష్టి సారించాలి అని అన్నారు. ఈ కార్యక్రమానికి దుగ్గేరు పంపుడు స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కోకన్వీనర్లు ఊయక ముత్యాలు, మగ్రి చెంచు?, మార్కొండ పుట్టి సర్పంచ్ గారి భర మెల్లిక రాము, తుండ సర్పంచ్ సీదరపు నూకరాజు, చోర వాసు, కూర్జంగి సింహాచలం, మగ్రి నారప్ప, పీడిక సింహాచలం, వాసిరెడ్డి పెదమాకులు, సీదరపు సూరి తదితరులతో పాటు దుగ్యారి ప్రాంతానికి చెందిన సుమారు 200 మంది గిరిజనులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరశీను ప్రారంభించిన ఎంపీపీ రామారావు

- ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి – వైద్య శిభిరంను ప్రారంభించిన ఎంపీపీ రామారావు
- పోస్టర్లను ఆవిష్కరించిన ఎంపీపీ రామారావు





**గరుగుబిల్లి, జనవరి 24, మేజర్ న్యూస్ :** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు వినియో గించుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరమును శనివారం ఎంపీపీ రామారావు ప్రారం భించారు. అదే విధంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎంపీపీ రామారావుతో పాటు పశువైద్యాధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ తదితరులు ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ ఉరిటి రామారావు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరంలో పశు వులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ పాల ఉత్పాదకతను పెంచడానికి వ్యాధులను నియం త్రించడానికి ప్రభుత్వం గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని ఎంపీపీ రామారావు పేర్కొన్నారు. ఈమేరకు పశుసంవర్ధ కశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో రైతులు తమ పశు వులకు చికిత్సలు నిర్వ హించాలని కోరారు. ఉల్లిభద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఈనెల 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాల ను ఆయా గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచిత పశు వైద్య శిబిరాలలో పశువులకు వైద్య చికిత్సలతో పాటు నట్టల నివారణ మందులు పంపిణీ,గర్భకోశ వ్యాధు లకు చికిత్స, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు,వ్యాధినిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి

# పని హక్కు గ్యారెంటీ చేయాలి



**పార్వతీపురం, జనవరి 24, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి, పని హక్కు గ్యారెంటీ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం గరుగుబిల్లి శ్రీనివాసరావు అధ్యక్షతనఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని డిమాండు చేస్తూ ప్రచార కార్యక్రమం కరపత్రం విడుదల చేసారు. ఈ సందర్భముగా సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు మాట్లాడుతూ మోడి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసిందని, మహాత్మా గాంధీ పేరు తీసివేయడం అంటే భారత ప్రజానీకాన్ని అవమాన పరచినట్లేనని అన్నారు, పేరు మార్పే కాకుండ పని హక్కు గ్యారెంటీ లేదని గత చట్టంలో పని అడిగితే ఖచ్చితంగా ఇవ్వాలని ఇప్పుడూ తీసుకు వచ్చిన విబిజి రామ్ జి.చట్టంలో ఇచ్చినా ఇవ్వకపోయినా పర్వాలేదని ఇది పని హక్కు గ్యారెంటీ లేక పోవడమేనని అన్నారు అలాగే గత చట్టంలో రాష్ట్ర ప్రభుత్వం 10/ శాతం నిధులు వాటా అయితే ఇప్పుడు 40/ శాతం పెంచారని దీనివలన రాష్ట్రా ప్రభుత్వాలపై భారం పడుతుందని భారమే కాకుండ, కూలీలకు పని కల్పించడం కష్టం అవుతుంది అని అన్నారు. సంవత్సరంలో 60 రోజులు పని కల్పించమని ప్రత్యేకంగా చట్టంలో చేర్చారని ఇది అవసరం లేదని ఇప్పుడు కూడా సంవత్సరంలో జనవరి నుండి జూన్ వరకే పనులు కల్పిస్తున్నారన్నారు కూలీలకు అన్ని రకాలుగా ఉపయోగపడుతున్న చట్టాన్ని మార్చడం అంటే ఉపాధి పనులు ను పూర్తిగా ఎత్తివేయడానికి మోడి ప్రభుత్వం వేసిన ఎత్తుగడ అని అన్నారు పాత చట్టాన్ని పునారుద్ధరించాడని ప్రజలు అంతా కలసి రావాలని పిలుపు ఇచ్చారు ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 5 వ తేదీ వరకు కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనాలని కోరారు జనవరి 31 జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బైక్ ర్యాలీలు చేయాలనీ కోరారు అప్పటికీ ప్రభుత్వము వెనక్కు తగ్గక పోతే ఛలో లోక్ నాయక్ భవన్ కార్యక్రమం చేపడతామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొల్లి గంగు నాయుడు, జిల్లా నాయికులు బూటాల మోహన్ రావు, కృష్ణ, పి.సీతారాం, కొర్ర రామారావు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

- కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి
- బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దాలి
- బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ తవిటినాయుడు





**గరుగుబిల్లి, జనవరి 8, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,అదే విధముగా బాల్య వివాహాలు చేయ డం చట్టరీత్యా నేరమని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి అన్నారు. మండల పరిధిలోని పెదగుడబ గ్రామంలో బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా గ్రామ ములోని అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా కొమరాడ ఐసిడిఎస్ పిఓ గొట్టాపు సుగుణ కుమారి మాట్లాడుతూ బాల్య వివాహరహిత మండ లంగా గరుగుబిల్లి మండలంను తీర్చిదిద్దాలని కోరారు. 18 సంవత్సరాలు పూర్తికాని బాలికలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా పిఓ సుగుణ కుమారి హెచ్చరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నెంబర్కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలు అనర్థదాయకమని, చట్ట విరుద్ధమని తెలిపారు. ఈకార్యక్ర మంలో జిల్లా బాలల సంరక్షణ కౌన్సిలర్ జి.తవిటినాయుడు, అంగన్వాడి వర్కర్ చింతాడ గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రసాయన, ఎరువుల మంత్రిత్వ శాఖ హిందీ సలహా మండలి సభ్యులుగా మంచిపల్లి



**పార్వతీపురం, జనవరి 24,మేజర్ న్యూస్ :** పార్వతీపురంమన్యం జిల్లా పార్వతీపురంకు చెందిన విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు, శ్రీ రాజా హిందీ పండిట్స్ ట్రైనింగ్ కాలేజ్ కరస్పాండెంట్, సంఘ సేవకులు మంచిపల్లి శ్రీరాములు కేంద్ర ప్రభుత్వ రసాయన, ఎరువులు మంత్రిత్వ శాఖ హిందీ సలహా మండలి సభ్యులుగా నామినేట్ అయ్యారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్ నామినేషన్ మేరకు కేంద్ర ప్రభుత్వం శనివారం గెజిట్ విడుదల చేసింది. మంచిపల్లి శ్రీరాములు 1942లో విజయనగరం జిల్లా నెల్లిమర్లలో జన్మించారు. 1966 నుండి హిందీ ఉపాధ్యాయునిగా జాతీయ భాష హిందీ ప్రచారాన్ని ప్రారంభించారు. 36 ఏళ్ల పాటు హిందీ ఉపాధ్యాయునిగా సేవలందించారు. పార్వతీపురం లోని శ్రీ రాజా హిందీ శిక్షక్ ప్రశిక్షణ్ మహావిద్యాలయం రెస్పాండెంట్ గా ఉన్నారు. గత 20 ఏళ్లుగా లైన్స్ క్లబ్ సభ్యునిగా కొనసాగుతున్నారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. లైన్స్ క్లబ్ పార్వతీపురం జిల్లా చైర్మన్‌గా సేవలందిస్తున్నారు. మంచిపల్లి శ్రీరాములు గత 40 ఏళ్లగా జాతీయ భాష హిందీ ప్రచారానికి చేస్తున్న సేవలకు గాను హిందీ సలహా మండలి సభ్యులుగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ తరపున నామినేట్ చేశారు.హిందీ సలహా మండలి సభ్యులుగా నియమితులైన మంచిపల్లి శ్రీరాములను కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ హిందీ సలహా మండలి సభ్యులు, హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్ గైబువల్లి, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ హిందీ సలహా మండలి సభ్యులు కోనే శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు సి.ఎల్. నాయుడు, ఎం.పార్థసారథి తదితరులు శనివారం అభినందించారు.

## సరస్వతీ దేవి విగ్రహా నిర్మాణ పనులు పరిశీలన

**– పరిశీలించిన ఎంఈఓ జామి నారాయణస్వామి**

**– కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు ఆధ్వర్యంలో ఏర్పాటు**



**గరుగుబిల్లి, జనవరి 20 (మేజర్ న్యూస్) :** అర్తం మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణ లో ఏర్పాటు చేస్తున్న సరస్వతీ దేవి విగ్రహం పనులను మండల విద్యా శాఖ అధికారి జామి నారాయణ స్వామి శనివారం పరిశీలించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహము ఏర్పాటుకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు మరియు పాఠశాల ప్రధానో పాధ్యాయులు కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు ఆధ్వ ర్యంలో ఇటీవల భూమి పూజ చేశారు.ఈమేరకు ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త మరియు భగవద్గీత ఉపాసకు లు అయిన రామ్మోహనరావు మాస్టారు ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహాశీను ఏర్పాటు చేయడం అభి నందనీయమని మండల విద్యాశాఖ అధికారి జామి నారాయణస్వామి పేర్కొన్నారు.గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న రామ్మోహనరావు మాస్టారు పాఠశాల అభివృద్ధికి పలు కార్యక్ర మాలు చేపట్టడం పట్ల ఈసందర్భం గా ఎంఈఓ అభినందించారు.అదే విధంగా రామ్మోహనరావు మాస్టారు ఏగ్రామంలోని పాఠశాలలో పని చేసినా అగ్రామంలోని పాఠశాల అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని పేర్కొన్నారు.దాతల సహకారంతో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్ర మాన్ని రామ్మోహనరావు మాస్టారు చేపట్టడం జరుగుతుందని తెలి పారు.ప్రస్తుతం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యా యులు కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేస్తున్న సరస్వతి దేవి విగ్రహం నిర్మాణం పనులు ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి.పూర్తయిన అనం తరం ప్రతిష్టా కార్యక్రమమును చేపట్ట నున్నామని రామ్మోహనరావు మాస్టారు తెలిపారు.

## డ్వాక్రా మహిళలు అంతా వ్యాపారావేత్తలుగా తయారవ్వాలి

**– డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ యం.సుధారాణి**



**పార్వతీపురం, జనవరి 24, మేజర్ న్యూస్ :** డ్వాక్రా మహిళలు అంతా వ్యాపార వేత్తలుగా తయారవ్వాలని మండల ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ యం.సుధారాణి అన్నారు. శనివారం పార్వతీపురం మండలం మహిళా సమైక్య కార్యాలయంలో మూడవరోజు ఎపియం సన్ని బాబు ఆధ్వర్యంలో స్వర్ణంద్రా కార్యక్రమంలో బాగంగా ఈనారి శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి ఎం.సుధారాణి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనారీలు విధులు బాధ్యతలు తెలియజేస్తూ ప్రతి కుటుంబము ఒక ఎంటర్ పెన్యూర్‌గా అలాగే పారిశ్రామిక వేత్తగా తయారవ్వాలని జీవనోపాదులు పెంపొందించుకోవాలని తెలియజే యడం జరిగింది. మహిళకు ఫ్యామిలీ ముస్తాబ్‌పై అవగాహన కల్పించారు. ఇందులో ఏపిఎం బి.సన్నిబాబు సీసీలు వివోఏలు ఏడు పంచాయతీలు వీఈ నారీలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మంచి ఆరోగ్యం కోసమే "ముస్తాబు"కార్యక్రమం

**– శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి – పరిశుభ్రత పాటించే విద్యార్థులకు ప్రోత్సాహం**

**– శ్రీతిరుమల సాయి హైస్కూల్‌లో విజయవంతంగా "ముస్తాబు" – అకడమిక్ కోఆర్డినేటర్ రౌతు వెంకటరమణ**






**గరుగుబిల్లి, జనవరి 24, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మంచి ఆరోగ్యం ఇవ్వడం కోసం"ముస్తాబు" కార్యక్రమమును పగడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జియ్యమ్మవలస మండలం పెదమేరంగి జంక్షన్ లోని శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు జియ్యమ్మవలస మండలం పెదమేరంగి జంక్షన్‌లోని శ్రీ తిరుమల సాయి హైస్కూల్‌లో కరెస్పాండెంట్ రౌతు సరళ కుమారి ఆధ్వర్యంలో "ముస్తాబు" కార్యక్రమంను విజయవంతంగా నిర్వహిస్తు న్నారు. ఈసందర్భంగా శ్రీతిరుమల సాయి హైస్కూల్లో అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమంలో భాగముగా ప్రతి తరగతి నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేసి బహుమతులను అంద జేయడం జరుగుతుందని కరస్పాం డెంట్ సరళకుమారి తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళకుమారి మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, మంచి అలవాట్లు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచే లక్ష్యముతో శ్రీతిరుమల సాయి హైస్కూల్లో అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమమును విజయ వంతం చేయడం జరుగుతోందన్నారు. ఈకార్యక్రమంలో భాగముగా సోమవారము నుంచి శనివారం వరకు నర్సరీ నుండి పదవ తరగతి వరకు ప్రతి తరగతి నుండి పరిశు భ్రత మరియు ఆరోగ్యం వంటి విషయంలో ఈవారం రోజులు పాటిం చిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులను అందజేస్తున్నామన్నారు.

విద్యార్థుల యొక్క "ముస్తా బు, పరిశుభ్రతను పరిశీలించిన అనంతరం ప్రతి తరగతికి ఒక విద్యార్థిని ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందని శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి వెల్లడించారు.విద్యార్థులకు రోజు వ్యక్తిగత పరిశుభ్రతను అల వాటుగా మార్చడంతో పాటు భోజనంకు ముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు కడుక్కునేలా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ముస్తాబు కార్యక్రమంలో విద్యార్థు లను ప్రోత్సహించడంతో పోటీ తత్వం పెరిగి ప్రతిరోజు చక్కగా తయారై పాఠశాలకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో శ్రీతిరుమల సాయి హైస్కూల్ అకడమిక్ కోఆర్డినేటర్ రౌతు వెంకటరమణ, ప్రిన్సిపాల్ సతివాడ శంకర్రావు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులు 2026 ఆర్థిక సవత్సరానికి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావాలి

**– జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వై.నాగేశ్వరావు**





**పార్వతీపురం, జనవరి 24, మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వై. నాగేశ్వరావు పేర్కొన్నారు.ఈ సమావేశం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు ఆధ్వర్యంలో ఇంటర్‌కు సంబంధిం చిన ప్రాక్టికల్ పరీక్షల ఎగ్జామినర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌ల సమావేశాన్ని శనివారం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, మన్యం కళావేదిక లోనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా పరీక్షల నిర్వహణ కన్వీనర్ వై.నాగేశ్వరరావు నిర్వహించారు. వృక్ష శాస్త్రము, జంతు శాస్త్రము, భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము సబ్జెక్టులకు చెందిన సుమారు 300 మంది లెక్చరర్లు మరియు 80 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఎగ్జామినర్ల సమావేశము పూర్తి అయిన తర్వాత ఆయా సబ్జెక్టుల జూనియర్ లెక్చరర్‌లకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహించబోయే ప్రాక్టికల్ పరీక్షలలో నూతనంగా జరిగిన మార్పులు మరియు పాటించవలసిన నియమాల గురించి జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ (డిఈసి) కన్వీనర్ వై. నాగేశ్వరరావు డిఈసి సభ్యులు సవరపు రవాణ, వేమూరు హర గోపాల్, ఆకుల రాజు, బోటు రాజేష్‌లు హాజరైన వారందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం





**పాలకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ బాలికల దినోత్సవం పివి ఆర్ పురం ఎంపియుపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరడాన సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కని ప్రదర్శన నిర్వహించారు చేయి చేయి కలుపుతాం భవిష్యత్తు వైపు అడుగులు వేస్తాం మేమంతా ఒక్కటే అని చాటి చెబుతాం అని చదువే కాదు యోగాలోను ముందుండి మా ఆరోగ్యాన్ని మేము కాపాడుకుంటాం మా భద్రత మా భవిష్యత్తు మా చేతుల్లోనే నినదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మావతి, లక్ష్మి, జనార్ధనరావు, సరస్వతి, సురేష్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకీ పునాది.. వారి రక్షణ మా బాధ్యత

– స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పని చేయాలి – గ్రామస్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలి

– నిత్యం ప్రజల్లో ఉన్న వారే నిజమైన నాయకులు – మక్కువ మండల టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి సంధ్యారాణి





**మక్కువ, జనవరి 24,(మేజర్ న్యూస్) :** కార్యకర్తలే పార్టీకి పునాది. వారి రక్షణ మా బాధ్యతని రాష్ట్ర స్త్రీ శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం నాడు స్థానిక సాయి భగవాన్ కళ్యాణ మండపంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాల నాయుడు అధ్యక్షతన మండల తెలుగుదేశం పార్టీ విస్తృత సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కార్యకర్తలే పార్టీకి పునాదని వారి రక్షణ బాధ్యత తమదని ఆమె భరోసా ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.

గ్రామస్థాయి నుండి తెలుగుదేశం పార్టీని బలోపాతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పని చేయాలని ఆమె సూచించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ.. ప్రజల కష్ట సుఖాల్లో పాలకుంచుకున్న వారే నిజమైన నాయకుడని ఆమె నాయకత్వం లక్షణాలను కార్యకర్తలకు వివరిస్తూ దిశ నిర్దేశం చేశారు. యువత సీనియర్ నాయకుల సలహాలు సూచనలతో ఉత్సాహంగా పనిచేయాలని ఆమె కోరారు.

కష్టించి పని చేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని ఆమె ఈ సందర్భంగా కార్యకర్తలకు గుర్తు చేశారు. పార్టీలో విభేదాలు విన్నాడు సమిష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతంగా ముందుకు నడపాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను కోరారు. ఈ విస్తృత సమావేశానికి మండలంలో గల 21 గ్రామపంచాయతీ నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు టిడిపి వస్త్రాలు ధరించి హాజరైనారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కార్యకర్తలతోనే మంత్రి సంధ్యారాణి గడిపి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# ఈనెల 26వ తేదీ నుంచి చిన శంబర పోలమాంబ జాతర

– ఎంపీపీ ఉరిటి రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మల వెల్లడి – 26, 27, 28 తేదీల్లో మరుపెంటలో పోలమాంబ జాతర



**గరుగుబిల్లి, జనవరి 24, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరు పెంట గ్రామంలో ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు చిన శంబర పోలమాంబ జాతరను ఘనంగా నిర్వహించేందుకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేస్తు న్నారు.ప్రతి సంవత్సరం మక్కువ మండలం శంబర గ్రామంలో పోల మాంబ జాతరను నిర్వహించిన తేదీలలో మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో చిన శంబర పోలమాంబ జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు మరుపెంట గ్రామంలో చిన శంబర పోలమాంబ జాతరను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మలలు తెలిపారు.చిన శంబర పోలమాంబ జాతర 27 వ తేదీ మంగళవారం జరుగుతుందని చెప్పారు. ఈజాతరకు గరుగుబిల్లి మండలంతో పాటు, జియ్యమ్మవలస, వంగర, వీరఘట్టం, కురుపాం తదితర మండలాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించు కోవడం జరుగుతుంద న్నారు. చిన శశీబర పోలమాంబ జాతరకు కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి హాజరుకానున్నారని ఎంపీపీ రామారావు వెల్లడించారు. చిన శంబర పోలమాంబ జాతరకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఉండేలా అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్‌కు కోరడం జరిగిందన్నారు.

# కూటమి పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం

– టీడీపీ వి.బ్లాక్ మెయిల్ రాజకీయాలు – మండల విస్తృతస్థాయి సమావేశంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర





**పాచిపెంట, జనవరి 24, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర అన్నారు. మండల కేంద్రం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు గోట్టాపు ముత్యాలు నాయుడు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మరిచర్ల బాపూజీ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజన్న దొర మాట్లాడుతూ... కేంద్ర పార్టీ ఆదేశాలు మేరకు గ్రామస్థాయి కమిటీలు ఫిబ్రవరి 18 నాటికి పూర్తి చేయాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయా లని సూచించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాల న్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి మాత్రమే భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో తాను మంజూరు చేయించి తీసుకు వచ్చిన రోడ్లు నేడు పూర్తి చేయటా నికి, ఆయా గ్రామాల ప్రజలు వైసీపీ నుంచి టీడీపీలోకి వస్తేనే పూర్తి చేస్తామని మంత్రి మాట్లా డడం సిగ్గుచేటు, అలాంటి వారికి 2029 లో రానున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. టిడిపి నాయకులు వేధింపులకు భయపడవలసిన అవసరం లేదని, కార్యకర్తలకు, నాయకులకు, ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుంద న్నారు. బాపూజీ నాయుడు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలు పాటించి, పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికే పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. కమిటీలు ఏర్పాటు సకాలంలో పూర్తి చేయాలని, టిడిపి ప్రభుత్వ అరాచక పాలనపై ప్రజలను అప్రమత్తం చేయవలసిన బాధ్యత కార్యకర్తలు నాయకులు పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సమన్వయకర్త పాచిపెంట వీరం నాయుడు, ఎంపీపీ బి.ప్రమీల, వైస్ ఎంపీపీలు మీసాల నారాయణ, కొరిపల్లి రవీంద్రనాథ్, మాజీ జడ్పిటిసి గొర్లె గణపతి రావు, మాజీ వైస్ ఎంపీపీలు తట్టికాయల గౌరీశ్వరరావు, గండిపల్లి రాము, సీనియర్ నాయకులు దండి ఏడుకొండలు, చింత సీతయ్య ఇజ్జాడ అప్పలనాయుడు సత్తారపు రాము తదితరులు పాల్గొన్నారు.

## "బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు" సిఐటీయు మద్దతు



**సీతానగరం జనవరి 24 మేజర్ న్యూస్ :** జనవరి 27న బ్యాంకు ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెకు సిఐటియు మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియ తెలియజేసింది. బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు సంబంధించిన ప్రచార కరపత్రాలను చినబోగిలలో విశాఖ గ్రామీణ బ్యాంకు వద్ద సిఐటియు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల, ఉద్యోగుల సంక్షేమాన్ని వదిలేసి యాజమాన్యాలకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తున్నారని,అందులో భాగంగానే బ్యాంకు ఉద్యోగులకు అమలు చేయవలసిన వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు, బ్యాంకింగ్ రంగం ప్రభుత్వ ఆధీనంలో ఉన్నంతవరకు భారతదేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉన్నదని ఇప్పుడు బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించిన తర్వాత ప్రజల యొక్క డబ్బుకి, సంపదకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రోజు రోజుకి ఆన్లైన్ వ్యాపారం విస్తరించిన క్రమంలో బ్యాంకు ఉద్యోగులపై పని భారం కూడా పెరుగుతున్నదని, టార్గెట్లు విధించి యాజమాన్యాలు వేధింపులకు గురి చేస్తున్నాయని విమర్శించారు.. జనవరి 27న బ్యాంకు ఉద్యోగులు అధికారులు తమ సమస్యలు పరిష్కారంకై చేపట్టనున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తున్నదని, ఈసమ్మె కార్యక్రమాలలో సిఐటియు నాయకులు, కార్యకర్తలు ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయుకులు ఆర్.రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, ఆర్.రమణమూర్తి, సి.హెచ్.కృష్ణ, బి.అప్పారావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులు 90 శాతం కేంద్రమే భరించాలి

– కాంగ్రెస్ పార్టీ డిమాండ్



**సీతానగరం జనవరి 24 మేజర్ న్యూస్ :** మండలంలో లక్ష్మీపురం గ్రామపంచాయతీలో బచావో సంగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం, చెల్లమనాయుడు వలస గ్రామాలలో ఉపాధి కార్మిక మహిళలతో, వేతనదారులతో పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహన్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ జి రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకు వచ్చిందని ఈ చట్టంలో పూర్తిగా ఉపాధి హామీ పథకం ప్రైవేట్ వ్యక్తుల చేతులలోకి వెళ్లే ప్రమాదం ఉందని తెలియజేశారు మహాత్మా గాంధీ పేరు తొలగించి చట్టాన్ని మార్చవలసిన అవసరం ఎందుకు వచ్చిందని కారణాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే విధానాన్ని మహాత్మా గాంధీజీ పేరుతోనే ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రతి కుటుంబానికి 400 రూపాయలు వేతనం చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాగాన భాస్కర రావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మహిళలు గ్రామ కార్యకర్తలు తీల్లా నర్సం నాయుడు, దొడ్డి శంకరరావు, పార్వతీపురం మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీల్ల గౌరీ శంకరరావు, పట్ల సింగు రవికుమార్, టి.సుధాకర్, కొప్పర మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి సేవలో బి.వి.పురం సేవకులు



**గరుగుబిల్లి, జనవరి 24, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో సేవ నిమిత్తం ప్రతి శనివారం ఆయా గ్రామాల నుంచి స్వామివారి సేవకు అధిక సంఖ్యలో తరలి వెలుతున్నారు. ఈమేరకు తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అధికారులు పిలుపుమేరకు గరుగుబిల్లి మండలంతో పాటు పరిసర మండలాల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి శ్రీవెంకటేశ్వర స్వామి సేవ నిమిత్తం ప్రతి శనివారం సేవకులు రావడం జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు శనివారం మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామము నుంచి స్వామివారి సేవ నిమిత్తం సేవకులు తరలి రావడం జరిగిందని పేర్కొన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవ నిమిత్తం బురదవెంకటాపురం గ్రామం నుంచి పత్తిగూల నారాయణదాసు,పి వరలక్ష్మి బి.రాధ, బి.తిరుపతిరావు, జి.దివ్యశ్రీ, బి.లలిత తదితర సేవకులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను సంపదగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

## - స్వచ్ఛ రథం ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

**రణస్థలం, జనవరి 24, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం కోష్ట గ్రామ పంచాయతీ లో స్వచ్ఛ రథం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జడ్పీ సిఈఓ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడుతూ స్వచ్ఛ రథం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్న కార్యక్రమని, దీని ద్వారా ప్రజలు తమ ఇంట్లోని ప్లాస్టిక్, పేపర్లు, గాజు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వంటి వ్యర్థాలను ఇంటింటికీ వచ్చే రథానికి ఇస్తే, వాటిని తూకం వేసి, వాటి విలువకు సరిపడా నిత్యావసర సరుకులు (సబ్బులు, కిరాణా సరుకులు) అందిస్తారని, దీని ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, వ్యర్థాలను సంపదగా మార్చడం లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకున్నది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిషిణి జగన్నాథం నాయుడు, పైడి అప్పడదొర, పిసిని అసిరి నాయుడు, డిజిఎం ఆనందరావు, పిన్నింటి బానోజీ నాయుడు, మండపాక కనకరావు, రౌతు శ్రీనివాసరావు, కోరాడ



వెంకటరమణ,పైడియ్యరెడ్డి, మైలపల్లి పోలీస్, దుమ్ము అశోక్,రెడ్డి కోటేశ్వరరావు, సూరాడ రాముడు, కొత్తకోట్ల సత్యం అప్పడు, వడ్డాది శ్రీను, దన్నాన రవీంద్ర, దన్నాన చిరంజీవి, పిసిని కోటేశ్వరావు, నారాయణశెట్టి శ్రీను, దన్నాన మహేష్,గురాన రామారావు, పిసిని అప్పలనాయుడు, జనతా లక్ష్మణ రావు తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# పాఠ్యాంశాల బోధన, విద్యార్థుల్లో అంతర్గత ప్రేరణ కల్పించాలి

## : ఎంఈఓ, కె. రాంబాబు



**హిరమండలం, జనవరి 24, మేజర్‌న్యూస్:** తరగతి గదిలో ఉపాధ్యాయుడు సాగించే, పాఠ్యాంశాల బోధన, ఆయా విద్యార్థుల్లో, అంతర్గత ప్రేరణ కల్పించాలని, మండల విద్యాశాఖ అధికారి కె. రాంబాబు కోరారు. శనివారం మధ్యాహ్నం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ,నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ,ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలకు,˜శీ ప్రభుత్వం అందించిన, 75 రోజుల యాక్షన్ ప్లాన్ వల్ల, ప్రతి విద్యార్థికి తెలుగు, ఇంగ్లీషు, ధారాళంగా చదవడం, రాయడం, పూర్తిస్థాయిలో నేర్పించాలని, ఆయన ఆదేశించారు. అదేవిధంగా ఈ యాక్షన్ ప్లాన్ లో, ఫలితాలు సాధించిన, పాఠశాలలకు, గ్యారెంటీ ఇంప్లిమెంటేషన్ సర్టిఫికేట్, ఇవ్వబడుతుందని ,ఆయన పేర్కొన్నారు. ఈ యాక్షన్ ప్లాన్ శత శాతం, అమలకై ,ప్రతి ఉపాధ్యాయుడు మరింత శ్రద్ధతో పనిచేయాలని, ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఈఓ2 ఎస్. దాలయ్య మాట్లాడుతూ, టెన్త్ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన, 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రణాళిక, వచ్చే నెల 9వ తేదీన జరగనున్న, ఫ్రీ ఫైనల్ పరీక్షల్లో బాగా ఉపయోగపడుతుందని, ఆయన అన్నారు, దీనివల్ల స్లో లెర్నర్స్ పై మరింత మంచి ఫలితాలు కనిపిస్తాయని, ఆయన సూచించారు, పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న కొద్దీ, ఆయా సబ్జెక్టు టీచర్లు, విద్యార్థుల ను, అనుసరిస్తూ ఉండాలని ,ఆయన సూచించారు. విద్యార్థి భవిష్యత్తు కు పదో తరగతి ఒక టర్నింగ్ పాయింట్ అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో గవర్నమెంట్ హై స్కూల్ హెచ్ఎం. మరియు కాంప్లెక్స్ చైర్మన్, టి. కేశవరావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఏదైనా ఒక అంశాన్ని బోధించినప్పుడు, తన అనుభవాలను అనువాయించి, బోధిస్తే, విద్యార్థులకు మరింత గుర్తు ఉంటాయని, ఆయన పేర్కొన్నారు. ఇందుకై, టీచర్ హ్యాండ్ బుక్స్ ఎంతో ఉపయోగపడతాయని, ఆయన పేర్కొన్నారు అదేవిధంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల అభ్యసనాన్ని, మరింత ఇంప్రూవ్మెంట్ చేస్తూ, ఈ విద్యా సంవత్సరాన్ని, విజయవంతంగా పూర్తి చేయాలని, ఆయన సూచించారు .ఈ సమావేశంలో మండలంలో గల వివిధ హై స్కూల్స్, మరియు ప్రాథమిక పాఠశాల నుండి ,సుమారు 150 మంది టీచర్లు పాల్గొన్నారు.

# రమణ బాబుకు శ్రీ పద సితార పురస్కారం..




**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం గోదావరిఖని కి చెందిన శ్రీపదాలు సాహితీ వేదికవారు నరసన్నపేటకు చెందిన ఉదంద్రావు రమణబాబు అత్యుత్తమమైన శ్రీపదాలు రచించి ప్రతిభ కనబరిచినందుకుగాను "శ్రీపద సితార" పురస్కారంతో గౌరవించి ప్రశంసాపత్రాన్ని అందజేసారు. సమూహ ప్రధాన అడ్మిన్ జె.వి.రాజు, శ్రీపదాలు రూపకర్త శ్రీమతి అనుశ్రీ గౌరోజు స్నేహలత సమూహ సభ్యులు ఉదంద్రావు రమణబాబుని అభినందించారు.

# పద్మావతి కళాశాలలో ఘనంగా సంకల్ప దీక్ష



**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** పద్మావతి జూనియర్ కళాశాలలో శనివారం వసంత పంచమి వేడుకలలో భాగంగా సంకల్ప దీక్ష నిర్వహించారు. సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు దీక్షా కంకణాలు కట్టి పరీక్షలు వరకు పాటించాల్సిన నియమాలు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైకాలజిస్ట్ డాక్టర్ సతీష్ మాకేన మాట్లాడుతూ జ్ఞానానికి అధిదేవత అయిన సరస్వతీ దేవి ఆశీస్సులు విద్యార్థులందరికీ ఉండాలని, క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చున్నారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వసంత పంచమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించే రోజని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఈఎం నాయుడు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, ఏఓ దాసు నాయుడు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వైసిపి జిల్లా సోషల్ మీడియా వింగ్ జనరల్ సెక్రటరీగా సురేష్



**ఆమదాలవలస, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి సనపల సురేష్ వైసిపి జిల్లా సోషల్ మీడియా వింగ్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి వివరాలు తెలియజేశారు. జిల్లా కార్యవర్గంలో స్థానాన్ని కల్పించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ స్పీకర్,పార్లమెంటరీ పరిశీలకులు తమ్మినేని సీతారాం, ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జి చింతాడ రవికుమార్, పార్టీ ముఖ్య నాయకులకు సురేష్ ధన్యవాదములు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని వివరించారు. సోషల్ మీడియా ద్వారా పార్టీని ముందుకు నడిపించేందుకు, అందరి సహకారంతో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ నియామకం పట్ల సురేష్ ను ఆమదాలవలస యువత, వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జ్ఞానజ్యోతి లో జాతీయ బాలిక దినోత్సవం...



నరసన్నపేట జనవరి 24 మేజర్ న్యూస్: జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం స్వామిబాబు ఒ వజ్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ (రాఎజు) వారి ఆధ్వర్యంలో పడాల చారిటబుల్ ట్రస్ట్(రాజు) వారి నేతృత్వంలో నరసన్నపేట శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్లో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుండి 9వ తరగతి బాలికలకు సంరక్షణ హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల, మొదలైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్ కార్యక్రమం గురించి స్త్రీ శిశు సంక్షేమ శాఖ గురించి అలాగే పోషణ, అసమానత్వం, విద్యా, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, భద్రతా, గౌరవం, బాల్యవివాహాలు, అలాగే సమాజంలో బాలికలకు ప్రోత్సహించటం కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల యాజమాన్య ప్రతినిధులు వెలమల భాస్కరరావు, బోర రామారావు, పాగోటి లక్ష్మి, తర్ర సత్యనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరు చోట్ల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు..



**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం ఉర్లాం, బాడం, సత్యవరం, మడపాం, నరసన్నపేట, బోరిగివలస ఉన్నత పాఠశాలలో క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్స్ శనివారం నిర్వహించారు. ఈ సమావేశాలకు నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల పేడాడ దాలినాయుడు అన్ని క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించారు. సత్యవరం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను డైట్ లెక్చరర్ సనపల మురళి సందర్శించి ఉపాధ్యాయులతో క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల ఉపయోగాలను వివరించారు.

## స్వచ్ఛ రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**మునగపాక, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం. వద్ద స్వచ్ఛ రథాలను శనివారం స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యుత్తమ విజన్ తో, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి రాష్ట్రం మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధతో ప్రజారోగ్య పరిరక్షణకై పంచాయతీలలో ఎన్నో సంస్కరణలుతీసుకువస్తున్నందుకు కృతజ్ఞతలుతెలుపుతున్నానన్నారు. పారిశుధ్య నిర్వహణలో రాష్ట్ర నాయకులను ఆదర్శంగా తీసుకొని ఇప్పటికే యలమంచిలి నియోజకవర్గంలో కాలువలలో పూడికతీత పనులు, తడి పొడి చెత్త వేరు చేయుట, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, భద్ర పరచడం వంటివిచేస్తున్న మనీ అన్నారు, నియోజకవర్గంలో ప్లాస్టిక్ సేపరేటింగ్ యూనిట్లు రెండు ప్రారంభిస్తామన్నారు. ఇంట్లో చెత్తను బయట వేయకుండా నిల్వ చేసుకుని, స్వచ్ఛ రథాలు వచ్చినప్పుడు వారికి ఇచ్చి తమకు కావాల్సిన వస్తువులు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జిల్లా పరిషత్ సీఈవో,ఎంపీడీవో ఎం ఉషారాణి, తహసిల్దార్ పి సత్యనారాయణ,ఏపీఎం బాలరాజు,జేఈఎంఎన్ గులాబ్, ఆర్డబ్ల్యుసీఈ మానస, ఏపీవో శివ, జడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచులు దిమ్మల అప్పారావు, ఇందల సింహాచలం నాయుడు,కూటమి నాయకులు టెక్కలి పరశురాం, కాంగ్రెగుల గాంధీ, ఏవి సత్యనారాయణ, మొల్లేటి ఆనంద్, ఎల్లపు భాస్కరరావు, ఆడారి గోవిందరావు , బొడ్డేడ అప్పలనాయుడు, మల్ల నరసింగరావు, ఆడారి గణేష్,మల్ల కాళేశ్వరరావు, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, పల్లి నరసింగరావు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము,మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు, మల్ల కాశి సురేష్, బొడ్డేడ బుజ్జి, బి గణేష్, కర్రి మురళి, తదితరులుపాల్గొన్నారు.

## కళాకారుల శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

**- ఫిబ్రవరి 1న తాడేపల్లిగూడెంలో - రాష్ట్ర బహుజన కళామండలి పిలుపు**




**దేవరాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** ప్రజా చైతన్యం కోసం పాట చాలా శక్తివంతమైనది. వంద ప్రసంగాలు కంటే ఒక పాట గొప్పది. మహనీయుల ఆశయాలకై కళాకారులు మరింత సాహిత్యంను పదునెక్కించాలని రాష్ట్ర బహుజన కళామండలి సంకల్పించింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 1న తాడేపల్లిగూడెంలో జరిగే శిక్షణ తరగతులకు కళాకారులు హాజరై జయప్రదం చేయాలని రాష్ట్ర బహుజన కళామండలి ప్రధాన కార్యదర్శి ఆతవ ఉదయ భాస్కర్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ కాటపల్లి అప్పారావు పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెంలోని అంబేద్కర్ భవనంలో కళాకారుల శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు ఈ సందర్భంగా శనివారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఆసక్తిగల కళాకారులు హాజరుకాగలరని కోరారు. వివరాలకు : 9704125989, 9491332885 ఫోన్ నెంబర్ల కోసం సంప్రదించాలని తెలిపారు.

## సిమెంట్ రోడ్డునకు భూమి పూజ



మునగపాక మండల కేంద్రమైన మునగపాక గ్రామపంచాయతీ పరిధిలో గల 12 వార్డులో ఎంపీటీసీ నిధులు,మరియు పంచాయతీ ని దులతో కలిపి లక్ష రూపాయలు సిసి రోడ్లు కు శనివారం సర్పంచ్ ది మ్మల అప్పారావు భూమి పూజ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పెంటకోట స్వామి శ్రీ సత్యనారాయణ ,ఎంపీటీసీ భి గణేష్,ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ, ఆడారి గణపతి అచ్చం నాయుడు, కోనపల్లి రామ్మోహన్ రావు, పంచాయతీ పంచాయతీ పాలకవర్గం సభ్యులు బలిరెడ్డి సూరప్పారావు, బొడ్డేడ మహేష్, పిల్లి అప్పారావు, కాంగ్రెగుల పైడికొండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## బాలిక కోన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం



**నర్సీపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఐ.సి.డి.ఎస్, జనవిజ్ఞాన వేదిక సంయుక్తంగా స్థానిక బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక జడ్పీటీసి శ్రీమతి సుకల రమణమ్మ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లోనూ సత్తా చూపించడం హర్షించదగ్గ పరిణామ మన్నారు, చదువుల్లో ఉద్యోగాల్లో ఆడ,మగ సరి సమానంగా పోటీ పడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఆడపిల్లలు ప్రశ్నించే తత్వాన్ని మరింత పెంచు కోవాలని జడ్పీటీసి ఆకాంక్షించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె. త్రిమూర్తులురెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి తో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీమతి పి.అప్పలనరస ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల రక్షణకు, సంక్షేమానికి కృషి

**- ఐసిడియస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ రాజేశ్వరి**



**రావికమతం, జనవరి 24, మేజర్‌న్యూస్:** బాలికల సంక్షేమానికి రక్షణకు సాధికారతకు ఐసిడిఎస్ ప్రాజెక్టు నిత్యం శ్రమిస్తుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ రాజేశ్వరి తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శనివారం గుడివాడ ప్రాథమిక పాఠశాలలో బాలికల రక్షణ కోసం రాజ్యాంగం రూపొందించిన చట్టాలను వివరించారు. బాలికల నూరు శాతం అక్షరాస్యత , లింగ వివక్షత, పోషకాహారం పై అవగాహన బాల్య వివాహాల నిరోధం పై స్త్రీ శిశు సంక్షేమ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



**మునగపాక, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి గ్రామంలో కస్తూరిబాయ్ స్కూల్లో శనివారం జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కే అన్నపూర్ణ, మీరాబాయి, విద్యార్థినిలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను( ఆడ, మగ) వేర్వేరుగా చూడకుండా , ఆడపిల్లని తక్కువ చూడడం, చదువు మానిపించడం, వంటి లింగ వివక్షత చూడకూడదని,బాల్య వివాహాలు నిరోధించడం, చదువు మధ్యలో ఆపేసి నా వారికి వివాహాలు చేయడం వంటివి దానివలన జరిగే అనర్థాలను వివరించారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే రాణి, ఉపాధ్యాయురాలు ఎం పరమేశ్వరి, అంగన్వాడి టీచర్ బి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యల వినతులు స్వీకరణ

**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 24, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక అనకాపల్లి నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.



## నేడు మామిడిపల్లిలో మరిడిమాంబ తీర్థ మహోత్సవం

**దేవరాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఆదివారం (నేడు) శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి అమ్మవారి ఆలయం వద్ద ధూప దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి జిల్లాస్థాయి ఎడ్ల పరుగుల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ. 15 వేలు, రూ. 10 వేలు, రూ 8 వేలు, రూ. 6 వేలు, రూ. 4 వేలు, 2000 రూపాయలు చొప్పున బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సాయంత్రం నాలుగు గంటల నుండి క్రికెట్ టోర్నమెంట్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. రాత్రికి డ్యాన్స్ హంగామా తో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు ఆ ప్రకటనలో తెలిపారు.



# రెండు బైకులు ఢీ ఒకరి మృతి

## - ఇద్దరికి గాయాలు




**డుంబ్రిగుడ, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని అంత్రిగూడ, పంతలచింత జాతీయ రహదారి మలుపు వద్ద ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఒకరి మృతి చెందిన సంఘటన. దీనికి సంబంధించి స్థానిక ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు కితలంగి పంచాయతీ పింపోలుగుడ గ్రామానికి చెందిన గొల్లోరి సుబ్బారావు (24) అనే యువకుడు డుంబ్రిగుడ నుంచి అరకు వైపునకు వెళ్తుండగా, అరకు నుంచి పాడేరువైపు వస్తున్న బైకు మలుపులో బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో సుబ్బారావు అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందారన్నారు. మరో ఇద్దరు గాయాలతో కొట్టుమిట్టడాడుతుండగా అరకు హాస్పిటల్ కు తరలించగా క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతకే ప్రాధాన్యం ఇవ్వాలి



**అరకులోయ, జనవరి 24, మేజర్‌న్యూస్:** ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన అంద చందాల అరకులోయలో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పర్యాటకులు, వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, స్థానికులు, గిరిజనులను అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం కోరారు.స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియం ఆవరణలో స్వచ్ఛ రథంను అరకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర,పాడేరు ఐటిడిఏ పిఓ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కలిసి ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ ఆంధ్రా ఊటీగా ఖ్యాతిగాంచిన అరకులోయ ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తా చెదారాలను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల అపరిశుభ్రత పెరిగి వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ఆయన చెప్పారు. ప్రజలంతా ప్రతిరోజూ ఉదయం సమయంలో తడి చెత్త,పొడి చెత్తను వేరుచేసి ప్లాస్టిక్ వ్యర్థాలను విడిగా స్వచ్ఛ రథం సిబ్బందికి అందజేయాలని ఆయన సూచించారు.అలా అందజేస్తే ప్రతిగా నిత్యావసర సరుకులు పొందే అవకాశం ఉంటుందన్నారు. పర్యటక ప్రాంతమైన అరకులోయ పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛ రథం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం తెలిపారు.ఈ కార్యక్రమంలో పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్. కుమార్,స్థానిక ఎంపీడీవో ఎ. లవరాజు, పెదలబుడు, పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచులు పెట్టెలి. దాసు బాబు, పెట్టెలి. సుస్మిత, వైసిపి నాయకులు పట్టాసి. సంపత్,తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శెట్టి.బాబురావు,పలు శాఖల ప్రభుత్వ అధికారులు, టిడిపి, బిజెపి,జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 28 నుంచి గిరిజన కార్మికుల సమ్మె!



**అరకులోయ, జనవరి 24, మేజర్‌న్యూస్:** సమస్యల సాధన కోసం గిరిజన కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. అపరిస్కృత సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్ తో సమ్మె బాట పడుతున్నట్టు సంబంధిత అధికారులకు కార్మికులు శనివారం నోటీసులు అందజేశారు. పాడేరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) పరిధిలోని గిరివజన సంస్కృతి మ్యూజియం,పద్మాపురం ఉద్యానవన కేంద్రంలలో పనిచేస్తున్న గిరిజన కార్మికులు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి సమ్మెబాట పట్టేందుకు రంగం సిద్ధం చేశారు.ఈనెల 8వ తేదీన సంబంధిత అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చిన గిరిజన కార్మికులు మరో మారు సమ్మెను గుర్తుచేస్తూ ఈనెల 24వ తేదీన సమ్మెకు దిగుతామని హెచ్చరించి నోటీసులు సమర్పించారు. స్థానిక పద్మాపురం ఉద్యానవన కేంద్రం,గిరిజన సంస్కృతి మ్యూజియం నిర్వాహకులకు నోటీసులు అందజేసి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.గత కొంతకాలంగా వేతనాలు పెంచాలని, కనీస వేతనం 26,000 రూపాయలు చెల్లించాలని, సీనియార్టీ ప్రకారం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, చట్ట ప్రకారం పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెన్ఫిట్ స్కీం, మృతి చెందిన కార్మికులకు మట్టి ఖర్చులకు గాను 20,000 రూపాయలు ఇవ్వాలన్న ప్రధానమైన డిమాండ్లతో సమ్మెలోకి వెళుతున్నట్లు ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా కార్యదర్శి దాడి రాజు, గౌరవ అధ్యక్షుడు వి. ఉమామహేశ్వరరావు విలేకరులకు తెలిపారు. అనేకసార్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు అభ్యర్థించినప్పటికీ పట్టించుకోలేదని, ఈ నేపథ్యంలో గత్యంతరం లేక తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు దిగుతున్నట్టు వారు చెప్పారు. ఇప్పటికైనను సంబంధిత అధికారులు స్పందించి యూనియన్ నాయకులను ఆహ్వానించి వారితో సంప్రదింపులు చర్చలు జరిపి డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వంతల. రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత



**మెలియాపుట్టి, జనవరి 24, మేజర్‌న్యూస్:** పరిసరాల శుభ్రత ప్రజలందరి బాధ్యతని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర లో భాగంగా మెలియాపుట్టి మండలంలోని బందపల్లి గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ విధిగా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో మొక్కలను నాటారు. ప్లాస్టిక్ బ్యాగులు వద్దు పేపర్ బ్యాగులు ముద్దు, గ్రామాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర ..స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం సెక్రెటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి గూడ ఎండయ్య, వసంత కుమారి, ఎరుసు శ్రీనివాసరెడ్డి,బైరి సింగి లక్ష్మీనారాయణ, బైరసింగి ధరణి, కదంబల పైడిరాజు, టిడిపి నాయకులు ,కార్యకర్తలు, అధికారులు ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో ప్లాట్ ఫామ్ నిర్మాణానికి శంకుస్థాపన



**డుంబ్రిగుడ, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని జైపూర్ జంక్షన్ వద్ద గల ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాలలో భోజనశాల ఎదురుగా ప్లాట్ఫామ్ నిర్మాణానికి ఎంపీ నిధులు రూ 20 లక్షలతో శనివారం స్థానిక మండల ఎంపీపీ బీఈశ్వరి,, జడ్పిటిసి సిహెచ్ జానకమ్మ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేందుకు గాను ఈ ప్లాట్ఫామ్ నిర్మాణానికి ఎంపీ తనుజరాని నిధులు మంజూరు చేసిందని ఎంపీపీ ఈశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనందరావు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు పీ పరశురాం, నాయకులు బి సింహాచలం, కృష్ణారావు, వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మురళి, సర్పంచులు నాగేశ్వరరావు, అపాచీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర పురుగుకు జాగ్రత్తలు తప్పనిసరి



**ఆమదాలవలస, జనవరి 24, మేజర్‌న్యూస్:** రబీ పంటగా మొక్కజొన్న వేసిన రైతులు కత్తెర పురుగు పట్ల జాగ్రత్త వహించాలని ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.చిట్టిబాబు రైతులకు సూచించారు. సైంటిస్ట్ సునీతతో కలిసి శనివారం సరుబుజ్జిలి మండలం పెద్ద సలాపురం, వీరమల్లి పేట గ్రామాల్లో జీరో టిల్లేజ్ విధానంలో పండిస్తున్న మొక్కజొన్న పంటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగుతో పాటు మొవ్వ పురుగు ఎక్కువగా ఆశించి నష్ట పరుస్తున్నట్టు గుర్తించామన్నారు. మొవ్వ పురుగు ఆశించడం వలన మొవ్వ ఎండిపోయి మొక్క చనిపోతుందన్నారు. దిగుబడి తగ్గిపోతుందన్నారు. మొవ్వ పురుగు నివారణకు క్లోరాంత్రా నిలిప్రోల్ మందు లీటరు నీటికి 0.3 మీ. లీ చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. తదుపరి అన్నంపేట, వెన్నెలవలసలో సాగు చేస్తున్న కట్టెజనుము పంటను పరిశీలించి అధిక దిగుబడికి రైతులకు సూచనలు సలహాలు అందించారు. క్షేత్ర సందర్శనలో రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి లావణ్య, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిమ జాతి గిరిజన పిల్లలకు దుస్తులు పంపిణీ



**అరకులోయ, జనవరి 24, మేజర్‌న్యూస్:** స్థానిక ఆదిమ జాతి గిరిజన కుటుంబాల కాలనీలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ఆర్ఏసిఏ)రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి శనివారం దుస్తులు పంపిణీ చేశారు.అనేక సమస్యలతో సతమతమవుతున్న ఆదిమ జాతి గిరిజన కుటుంబాల చిన్నారుల ఇబ్బందులను గుర్తించిన కృష్ణకుమారి తన వంతు స్వయంగా బట్టలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన వైద్యాధికారి కృష్ణమూర్తి,హెచ్ ఆర్ ఎ సి ఎ సభ్యులు పాల్గొన్నారు.

# సంచలనాలు కోసం అవాస్తవాలను ప్రసారం చేయవద్దు

### : కొత్తకోట సీఐ కోటేశ్వరరావు



**రావికమతం, జనవరి 24, మేజర్‌న్యూస్:** సంచలనాలు, రేటింగ్ ల కోసం అవాస్తవాలను సోషల్ మీడియా ద్వారా ప్రసారం చేయవద్దని కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు హితవు పలికారు. శనివారం ఆయన సర్కిల్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు కొత్తకోట గ్రామానికి చెందిన వివిధ కేసుల్లో నిందితుడైన కొంకిపూడి శివ కొత్తకోట స్టేషన్ పరిధి టి.అర్జాపురంలో పాన్ షాప్ యజమాని పై ఈనెల 16న దౌర్జన్యానికి పాల్పడ్డారని ఫిర్యాదు మేరకు శుక్రవారం విచారణకు కొత్తకోట పోలీస్ స్టేషన్ కు ఎస్సై పిలిచేరన్నారు. ఈ రోజునే చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు కళ్యాణపులోవ లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో పోతురాజు బాబు ఉత్సవాలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్సై శ్రీనివాస్ వెళ్లారని సీఐ తెలిపారు.. సమావేశం ముగిసిన అనంతరం ఎస్సై శ్రీనివాస్ సాయంత్రం ఐదు గంటలకు స్టేషన్ కి చేరుకొని. విచారణకు పిలిచిన కొంకిపూడి శివ ను హాజరు పరచాలని సిబ్బందికి ఆదేశించగా ఇంటి వద్ద భోజనం చేసి తిరిగి స్టేషన్ కి వస్తానని నమ్మించి ఇంటికి వెళ్లారని సిబ్బంది తెలిపారు. సమయం గడుస్తున్న స్టేషన్ కు రాకపోగా కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ తనను విచారణకు పిలిచి వెన్నుముక విరిగే విధంగా దాడి చేశారని కట్టు కదను సృష్టించి మీడియా దృష్టికి శివ తీసుకెళ్లారని సీఐ కోటేశ్వరరావు వివరించారు.. దీనిపై మీడియా మిత్రులు తనను వివరణ కోరగా ఎస్సై శ్రీనివాస్ కళ్యాణపు లోవ లో ఉన్నారని వాస్తవాలు ఆధారాలతో సహా చూపడంతో ఈ కట్టు కథను ప్రింట్ మీడియా ప్రచురించలేదని తెలిపారు. అయితే సోషల్ మీడియా అత్యుత్సాహంతో తన వివరణ కోరకుండా కొంకి పూడి శివ సృష్టించిన కట్టు కథను సోషల్ మీడియాలో ప్రసారం చేశారని చెప్పారు. పోలీసులు తప్పు చేస్తే ప్రశ్నించే అధికారం ఎవరికైనా ఉన్నదని అసత్యాలను ప్రచురించడం ప్రసారం చేయడం సరికాదన్నారు దీనివలన నేరస్తులు మరింత చెలరేగిపోతారని తెలిపారు.. కొంకిపూడి శివ 2018, 2019 లలో హత్యాయత్నం కేసులో నిందితుడు అయి ఉన్నారన్నారు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ దామోదర్ నాయుడు పై కూడా ఇదేవిధంగా కట్టుకథలతో కేసుల నుంచి బయటపడాలని బ్లాక్ మెయిల్ చేశారని గుర్తు చేశారు.

# వైభవంగా సత్యనారాయణ స్వామి తీర్థ మహోత్సవం

### - రసవత్తరంగా ఎడ్ల పరుగు ప్రదర్శన



**దేవరాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో శ్రీ విజయ వెంకట సత్యనారాయణ స్వామి తీర్థ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఉత్తరాంధ్రలోనే అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈ తీర్థ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తజనం తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, ఆలయ ధర్మకర్త ఓరుగంటి సత్యనారాయణ, స్థానిక నాయకులు కొరుప్రోలు రామలింగ స్వామి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, దొగ్గ దేముడు నాయుడు, మాజీ అధ్యక్షులు బండారు రామారావు, పోతల రాజు నాయుడు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని మధ్యాహ్నం 2 గంటల నుంచి జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 25 వేలు, రెండవ బహుమతి 20 వేలు, మూడో బహుమతి 15 వేలు, నాలుగో బహుమతి 10 వేలు, ఐదో బహుమతి 5 వేలు చొప్పున బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ఈ పోటీలను మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ప్రారంభించారు. అనంతరం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

# ఎస్ఎస్సీలో శతశాతం ఉత్తీర్ణత సాధించిలి

### - జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి - డీఈఓ గిడ్డి అప్పారావు నాయుడు



**అనకాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** స్థానిక జీవీఎంసీ ఎంహెచ్ స్కూల్ మెయిన్ నిర్వహిస్తున్న క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగును అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఆకస్మికంగా సందర్శించారు. ముఖ్యంగా ఎస్ఎస్సి 100 డేస్ యాక్షన్ ప్లాన్ పక్కగా అమలు జరగాలని, శత శాతం ఉత్తీర్ణత సాధించి అనకాపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని, ఈ క్లస్టర్ సముదాయం లో అజెండా ప్రకారం నేర్చుకున్నటువంటి అంశాలను స్కూల్లో టీచర్స్ పక్కాగా అమలు జరపాలని, ప్రైమరీ స్కూల్ కి సంబంధించి జిఎఫ్ ఎల్ఎన్ 75 డేస్ యాక్షన్ ప్లాన్ అన్ని పాఠశాలలో పక్కాగా అమలు జరపాలని, పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంపుదలకు ఇప్పటినుంచే ప్రయత్నాలు చేయాలని, పాఠశాలలో ఉన్న విద్యార్థులను మధ్యలో డ్రాప్ కాకుండా చూడాలని సూచించారు. కాంప్లెక్స్ మీటింగ్స్ ను సద్వినియోగం చేసుకొని సృజనాత్మకత నైపుణ్యం విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాజీ, సీసీ వెంకటేశ్వరరావు, ఆర్పీలు గోవిందరావు, సిఆర్పిలు నేలవేణి తదితరులు పాల్గొన్నారు.

# నువ్వులు సమగ్ర యాజమాన్యంతో నాణ్యమైన దిగుబడులు



**మునగపాక, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో నువ్వులలో సమగ్ర యాజమాన్య చర్యల ద్వారా దిగుబడులు రెట్టింపు చేసుకొని అధిక నికర ఆదాయాన్ని పొందవచ్చునని బిసిటీ – కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రాఅన్నారు. శనివారం బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రంలో నువ్వు సాగు చేసే రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సమగ్ర నూనె గింజల అభివృద్ధి పథకంలో భాగంగా.నూనె గింజల పంటలలో దిగుబడి పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. భూసార శాస్త్రవేత్త బుర్ల శ్రీహరి రావు మాట్లాడుతూనూనె గింజల పంటలలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ రూపంలో భాస్వరాన్ని ఎకరాకు 50 కిలోలు ఆఖరి దుక్కిలో వాడడం ద్వారా నూనె శాతాన్ని పెంచవచ్చునని వివరించారు. విత్తిన 48 గంటలలోపు ఎకరాకు ఒక లీటరు పెండిమితాలిన్ కలుపు మందును పిచికారి చేయడం ద్వారా వెడల్పాకు కలుపు మొక్కలను రాకుండా చేయవచ్చునని సూచించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నరసింగరావు, మల్ల శంకర్, ఎల్లపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక కోన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం



**నర్సీపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఐ.సి.డి.ఎస్, జనవిజ్ఞాన వేదిక సంయుక్తంగా స్థానిక బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక జడ్పిటిసి శ్రీమతి సుకల రమణమ్మ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లోనూ సత్తా చూపించడం హర్షించదగ్గ పరిణామ మన్నారు, చదువుల్లో ఉద్యోగాల్లో ఆడ,మగ సరి సమానంగా పోటీ పడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఆడపిల్లలు ప్రశ్నించే తత్వాన్ని మరింత పెంచు కోవాలని జడ్పిటిసి ఆకాంక్షించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె. త్రిమూర్తులురెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి తో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీమతి పి.అప్పలనరస ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జీడిపిక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**దేవరాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో లక్ష ఎకరాలలో నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాల్లో గిరిజనులందరూ ప్రధానంగా జీడి పంటను జీవనాధారంగా పండిస్తున్నారని నాన్ షెడ్యూల్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. టి దొర అన్నారు. జీడిపిక్కల పండించే ప్రతి రైతు ప్రతి ఏడాది తుప్పలు తొలగించడానికి జీడి పిక్కలు కొనుగోలు చేసే షావుకారుల దగ్గర డబ్బు వడ్డీ లకు తీసుకొని తెచ్చిన అప్పు తీర్చలేక వడ్డీలు చక్రవడ్డీలవుతూ గిరిజనులకు జీడిపంట కు సరైన ధర లేక చేసిన అప్పు ఎలా తీర్చాలో తెలియక సతమతమవుతున్నారు. గరిసింగి, వాలాబు పంచాయతీలో జీడి పిక్కల గిట్టుబాటు ధర కల్పించాలని విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ప్రభుత్వమే జిసిసి ద్వారా కొనుగోలు చేయాలని, జీడి పిక్కలకు రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని, జీడి పండించేటువంటి రైతులకు ప్రభుత్వ బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించాలని, జీడి పంటకు ఈక్రాప్ నమోదు చేయాలని, జీడిపంట పండక పోతే ప్రభుత్వమే నష్టపోయిన రైతుకు ఆదుకోవాలి నష్టపరిహారం చెల్లించాలి. జీడిపిక్కలు కేజీ 200 రూపాయలు చేసి కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జీడిపిల్లకు సరైన ధర లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీను, జన్ని భైరవమూర్తి, జన్ని దేవుడు, ఏనుకల గంగరాజు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే

**– ఐటిడిఎ పిఓ తిరుమణిశ్రీ పూజ**



**అరకులోయ, జనవరి 24, మేజర్‌న్యూస్:** మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ పేర్కొన్నారు. స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల ప్రాంగణంలో అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ తో కలిసి ఆమె శనివారం మేలు రకపు జాతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణిశ్రీ పూజ ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య సూత్రాలు నిరంతరం పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. చేతులను శుభ్రంగా ఉంచుకున్న నాడు ఏ రోగాలు దరిచేరవని ఆమె చెప్పారు. పరిశుభ్రత ద్వారా అనేక రకాల రోగాల నుండి రక్షణ పొందవచ్చన్నారు. భోజనానికి ముందు ప్రతి ఒక్కరూ చేతులను నీటితో శుభ్రపరచుకోవాలని ఆమె సూచించారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై అలవాటు చేసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలలో మరుగుదొడ్లను పరిశుభ్రంగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. తమ చుట్టుపక్కల చెత్తాచెదారాలు పేరుకుపోకుండా ఉండేటట్టు చూసుకోవాలని, అదేవిధంగా మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఉతికిన బట్టలు ధరించాలని, నిల్వ పదార్థాలు భుజించకుండా జాగ్రత్తలు పాటించాలని, నిర్ణీత వేళల్లో భోజనం చేయాలని, కలుషిత నీటికి దూరంగా ఉంటూ కాచిన నీళ్లను వినియోగించాలని, సమయానికి నిద్రించాలని ఇటువంటి సూత్రాలు ప్రతిరోజు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని తిరుమణి శ్రీ పూజ తెలిపారు. అనంతరం పారిశుధ్య నిర్వహణపై పాఠశాలలలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్. దొన్నుదొర తో కలిసి ఐటీడీఏ పీవో బహుమతులు ప్రధానం చేశారు. స్థానిక ఎంపీడీవో ఎ. లవరాజు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ చెత్తాచెదారాలు పేరుకుపోయి ఉండడాన్ని గమనించి డిప్యూటీ ఎంపీడీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయశాఖ జిల్లా నోడల్ అధికారి పి. యస్. కుమార్, డిపిఓ చంద్రశేఖర్, స్థానిక ఎంఈఓ, సిడిపిఓ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు



**కోటబొమ్మాళి, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఫుల్ అడిషనల్ ఛార్జి జూనియర్ సివిల్ జడ్జి కుమారి ఎస్. వాణి ఆదేశాలు మేరకు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలకు సమాజంలో బాలికలు ఎదుర్కొనే అసమానతల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. బాలికలను రక్షించడం, పిల్లల లింగ నిష్పత్తులు, బాలికలకు ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడం. ఆడ శిశుహత్య లేదా భ్రూణ హత్యలను నిరోధించుట ఈ జాతీయ బాలిక దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యము. అలాగే లైంగిక వేధింపులు, ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలను ఎత్తిచూపడం, ఆడపిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం మరియు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతతో సహా అవగాహనను ప్రోత్సహించడం దీని వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం. ఈ రోజుల్లో కూడా లింగ వివక్ష అనేది బాలికలు లేదా మహిళలు వారి జీవితాంతం ఎదుర్కొనే ప్రధాన సమస్య. ఈ వివక్షను తగ్గించడానికి ఆడపిల్లను రక్షించండి, బేటీ బచావో బేటీ పఢావో, ఆడపిల్లలకు ఉచిత లేదా సబ్సిడీ విద్య, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో మహిళలకు రిజర్వేషన్లు వంటి అనేక ప్రచారాలు మరియు కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. నేడు దేశంలోని ఆడపిల్లలు దాదాపు అన్ని రంగాలలో ముందు స్థానము లో ఉన్నారు, కానీ ప్రజలు తమ కడుపులో ఆడపిల్లలను చంపే కాలంను అందరమూ వ్యతిరేకించాలి. పేదరికము లేదా తల్లిదండ్రుల అసహాయతల వల్ల ఆడపిల్లలు పుట్టినా బాల్య వివాహాల మంటల్లోకి నెట్టబడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, భారత ప్రభుత్వం ఆడ, మగ మధ్య వివక్షకు వ్యతిరేకంగా, వారు ఎదుర్కొంటున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా ప్రయత్నిస్తోంది. సమాన ఆస్తి హక్కును కూడా మహిళలకు అందించడము జరుగుతున్నది. న్యాయ సేవా సంస్థల ద్వారా బాలికలకు, మహిళలకు వారి హక్కులను సాధించుకొనుటకు ఉచిత న్యాయ సహాయమును, న్యాయ సేవలను అందించడము జరుగుతున్నది. మహిళా సంరక్షణ కొరకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వము. ధన్ లక్ష్మీ పథకం – భారతదేశం ప్రభుత్వం (కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ) బంగారు తల్లి–ఆంధ్ర ప్రదేశ్ వంటివి ఉన్నాయి. నిజమైన మహిళా సాధికారతను సాధించాలంటే, మనం ఆడపిల్లలతో ప్రారంభించడం చాలా ముఖ్యం. ఎందుకంటే నేటి ఆడపిల్లలే రేపటి స్త్రీలు. మగపిల్లల కంటే ఆడపిల్లలు ఏ విధంగానూ తక్కువ కాదనే విషయాన్ని గుర్తించాలి. వారి ప్రతిభను మరియు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి సరైన అవకాశాలు ఇచ్చినప్పుడు, వారు జీవితంలోని వివిధ రంగాలలో రాణించగలరు. ఈ కార్యక్రమంలో ఎం. రామ రావు, పారా లీగల్ వాలంటీర్ మరియు మండల ఎడ్యుకేషనల్ అధికారి మరియు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గున్నారు.

# డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ...



**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛంద్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. కళాశాలలోని వాటర్ ట్యాంకులు, వాష్ రూమ్స్ విద్యార్థులు శుభ్రపరిచారు. మొక్కలకు రక్షణ కవచం విద్యార్థులు ఏర్పాటు చేశారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం లభిస్తుందని, విధిగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని ప్రిన్సిపల్ డాక్టర్ పి. లత అన్నారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేం వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రం ద్వారా 80% వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని , అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని సూచించారు. అధ్యాపకులు రవికుమార్ సారధ్యంలో విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు డిల్లేశ్వరరావు, నాగరాజు, అధ్యాపకులు అన్నాజీరావు, పవిత్ర, శ్రీవిద్య, పూజ భరద్వాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సా హకాలు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు - అధిక యూరియాతో నేల గుల్ల.. నానోతోనే మేలు - సేంద్రీయ పదార్థం దెబ్బతింటే దిగుబడులకు గండి**



కోటబొమ్మాళి, జనవరి 24, మేజర్ న్యూస్: యూరియాను అవసరానికి మించి వాడటం వల్ల సాగు భూములు సారం కోల్పోయి, దీర్ఘకాలంలో నేల బలహీనపడే ప్రమాదం ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ రూపొందించిన 'మినుము సాగు' బ్రోచర్‌తో పాటు, యూరియా మితిమీరిన వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. యూరియా వాడకం తగ్గిం చే రైతులకు ప్రోత్సా హకాలు ఇవ్వ నున్నామని అన్నారు.

**– నానో యూరియా దిశగా రైతులు మళ్లాలి**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకం పెరగడం వల్ల నేలలో ఆమ్లత్వం పెరిగి, సేంద్రీయ పదార్థం తగ్గిపోతోందని అన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమై ప్రజారోగ్యంపై కూడా ప్రభావం పడుతోందని హెచ్చరించారు. సాంప్రదాయ యూరియాకు బదులుగా రైతులు నానో యూరియాను విస్తృతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. తక్కువ మోతాదులో ఎక్కువ ఫలితాన్ని ఇచ్చే నానో యూరియా వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, నేల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వివరించారు. సమతుల్య ఎరువులతోనే సుస్థిర సాగు రైతులు తమ పొలాల్లో విచ్చలవిడిగా ఎరువులు వేయకుండా, తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. నేల స్వభావాన్ని బట్టి సమతుల్య పద్ధతిలో ఎరువులు వాడితేనే నాణ్యమైన దిగుబడులు వస్తాయని, మినుము సాగులో విత్తన శుద్ధి నుంచి తెగుళ్ల నివారణ వరకు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నానో యూరియాపై శిక్షణ ఇచ్చి, వారిని ఆధునిక సాగు దిశగా ప్రోత్సహించాలని ఆదేశించారు. మినుము సాగులో వచ్చే రసం పీల్చు పురుగులు, బూడిద తెగులు, మారుక మచ్చల పురుగు వంటి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కరపత్రాల ద్వారా రైతులకు చేరవేస్తున్నట్లు తెలిపారు. 2025-26 రబీ సీజన్?లో రైతులు వీటిని అనుసరించి లాభసాటి దిగుబడులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి త్రినాధ స్వామి, ఏడీఏ జగన్మోహన్ రావు, ఏడీ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే ఘనత వైయస్ ఆర్సీపీదే...

**● రీ సర్వే ఘనత వైయస్ ఆర్సీపీదే ● రీ సర్వే క్రెడిట్ చోరీ చేస్తున్న చంద్రబాబు : మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్**



**నరసన్నపేట, జనవరి 24, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన 'భూముల రీ సర్వే' ఒక చారిత్రాత్మక సంస్కరణ అని మాజీ డిప్యూటీ సీఎం, వైకాపా జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. నాడు తాము ప్రవేశపెట్టిన పథకాన్ని విమర్శించిన తెలుగుదేశం పార్టీ, నేడు అదే రీ సర్వే అంశంలో గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని దుయ్యబట్టారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రెవెన్యూ మంత్రిగా తన పర్యవేక్షణలోనే ఈ బృహత్తర రీ సర్వే ప్రక్రియ ప్రారంభం కావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు కృష్ణదాస్ తెలిపారు. "వందేళ్ల తర్వాత అత్యున్నత సాంకేతికతతో చేపట్టిన ఈ సర్వేను అప్పట్లో ప్రపంచ దేశాలే కొనియాడాయి. కానీ, అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ దీనిని అడ్డుకోవడమే కాకుండా అనేక తప్పుడు ఆరోపణలు చేసింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అదే సర్వేపై కేంద్రం నుంచి ప్రశంసలు, ప్రోత్సాహకాలు అందుతుంటే తమ ఖాతాలో వేసుకోవాలని చూడటం పచ్చ పార్టీ నైజానికి నిదర్శనం" అని ఆయన ఘాటుగా విమర్శించారు. భూ రక్ష.. రైతులకు భరోసా... దాదాపు 6,000 కోట్ల రూపాయల వ్యయంతో, వేలాది మంది సిబ్బందిని వినియోగించి ఇంటిగ్రేటెడ్ సర్వే నిర్వహించామని ఆయన గుర్తు చేశారు. రైతులకు శాశ్వత భూ హక్కు కల్పించాలనే జగన్మోహన్ రెడ్డి సంకల్పం వల్లే నేడు గ్రామాల మధ్య, పొలాల మధ్య సరిహద్దు తగాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి, అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని కూటమి ప్రభుత్వ నేతలు క్రెడిట్ చోరీని మానుకోవాలని హితవు పలికారు.

# ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి

## - అన్నిచోట్ల స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు



**దేవరాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధితో పాటు పారిశుధ్య అభివృద్ధి చెందుతుందని ఎం. అలమండ సర్పంచ్ దాడి జగన్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎం. ఆలమండ గ్రామంలో శనివారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాడి జగన్, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు స్వయంగా చీపురు చేతబట్టి హరిత రాయబారులతో కలిసి వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు, శుభ్రతతోనే ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యమవుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోతల వెంకట్రావు, బండారు ప్రసాద్ రావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బి. కింతాడ లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో నియోజకవర్గ రైతు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డ్ కు తరలించే కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కూడా ఆరుబయట చెత్త వేయకుండా తెల్లవారు బండి తెచ్చి ఆ బండిలో డబ్బాలతో చెత్త వేసే కార్యక్రమం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఆరుబయట మలవిసర్జన చేయవద్దని, స్త్రీల ఆత్మగౌరవం కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, వియ్యపు అప్పారావు, బొగత శ్రీను, రాము కొప్పాక సత్తిబాబు, గణేషు బొగత రమణ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ విధానంపై విద్యార్థులకు అవగాహన




**అనకాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** స్థానిక రోటరీ క్లబ్, ఎన్టీఆర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం గాంధీనగరం హైస్కూల్లో విద్యార్థులకు ప్రథమ చికిత్స (సిపిఆర్) ఏ విధంగా చేయాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల సేవ కార్యక్రమాలలో భాగంగా గాంధీనగరం జీవీఎంసీ హైస్కూల్లో శనివారం సిపిఆర్ అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ ఆసుపత్రి డాక్టర్ పృధ్వి మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ వచ్చిన రోగులకు తక్షణమే సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చునని తెలియజేశారు. సిపిఆర్ చేయడం వల్ల గుండె మళ్లీ కొట్టుకొని ఊపిరితిత్తులు పనిచేసి బ్రెయిన్ కు రక్త సరఫరా అవుతుందని అన్నారు. గుండె సాధారణ స్థితికి వస్తుందని అప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లాలని తెలియజేశారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల శరీరంలో రక్తప్రసరణ సాఫీగా జరుగుతుందన్నారు. అలాగే మనిషి స్పృహ ఉందా లేదా ఒకసారి కొట్టి తనిఖీ చేసి ఊపిరితిత్తుల్లోనికి రెండుసార్లు గాలి (ఊపిరి) పేషెంట్ ముక్కుమూసి నోటితో ఊపిరిని పంపించాలన్నారు. ఈ కార్యక్రమం క్లబ్ కార్యదర్శి కెవిపిఎస్ ప్రకాష్ రావు, కోశాధికారి బి సర్వారావు, హెచ్ఎం టి.సంధ్యారాణి, క్లబ్ సభ్యులు సాన తిరునాద్, కాదా బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గౌరమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ప్రజలను ఉత్సాహవంతులని చేస్తూ తెలుగుజాతి సంస్కృతి సంబరాలతో ఒక్కటిగా నిలిచి సాటిలేని ఉత్సవంగా 172 సంవత్సరాల చరిత్ర కలిగిన అనకాపల్లి వేల్పుల వీధి, గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా శనివారం అనకాపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాసనసభ్యులను మేళతాళాలు మరియు పూర్ణకుంభం తో స్వాగతం పలుకారు. అనంతరం పురోహితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు మరియు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా గౌరీ పరమేశ్వర రథయాత్రను ప్రారంభించారు. అనంతరం ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలను తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ లైటింగ్లను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,కూటమి నాయకులు,వీధి పెద్దలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథం ప్రారంభం



**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం రూరల్ మండలం సిలగాం సింగవలసలో స్వచ్ఛ రథమును శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటిలో పేరుకుపోయిన పాత ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్, ఇతర పాత వస్తువులు తీసుకుని అవసరమైన కిరాణా సరుకులు అందజేసే నూతన విధానం రాష్ట్రంలో తీసుకొచ్చామని పేర్కొన్నారు. ప్రజలంతా స్వచ్ఛరథం ద్వారా పాత పనికిరాని, పాడైపోయిన వస్తువులు సుచరదానికి అందజేసి అవసరమైన గృహపకరణాలు, కిరాణా సరుకులు తీసుకోవచ్చని అన్నారు. వినూత్న కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రతి ఇల్లు పరిశుభ్రంగా ఉండే విధంగా పరిసరాలను ఆహ్లాదకరంగా ఆరోగ్యవంతమైన జీవన విధానానికి తోడ్పాటు అందించే విధంగా అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలో ప్రతి గ్రామము సుచరర్ పర్యటిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు దోహదపడతారని పేర్కొన్నారు. మండల అధికారులు, స్థానిక సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**విమాడుగుల, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలం ఎంపీడీవో కొంకే అప్పారావు ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద స్వచ్ఛ రథం ను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ అనకాపల్లి జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉండూరు దేముడు పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు టౌన్ టిడిపి పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ వడ్డీ రాజ్ కుమార్ జనసేన నాయకులు రోబ్బా మహేష్ ఐ సి డి ఎస్ వివో జి అరయమ్మ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణలి



**నర్సీపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు, అయ్యన్న కాలనీలో కొలువై ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారి ఆలయ తృతీయ వార్షికోత్సవ తీర్థ మహోత్సవాల కరపత్రాలను శనివారం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఫిబ్రవరి 1వ తేదీ, 2026 (ఆదివారం) నాడు ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఆ రోజు ఉదయం 8 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకం, నూతన వస్త్రధారణ, తులసి పూజ జరుగుతాయని పేర్కొన్నారు. అలాగే సాయంత్రం 4 గంటలకు హరిభజన, రాత్రి 7 గంటల నుండి భజనలు, తప్పెటగుళ్ళు, తీన్మార్, బాణాసంచా కాల్పులతో తీర్థ మహోత్సవం కన్నుల పండువగా జరగనుందని వివరించారు. ఈ వేడుకలకు భక్తులందరూ హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్, మార్కెట్ రాజా, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణమూర్తి స్వామిని దర్శించుకున్న ఎంపీపీ, జడ్పిటిసి



**దేవరాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదనందిపల్లి శ్రీ సత్యనారాయణ మూర్తి తీర్థ మహోత్సవ సందర్భంగా స్వామివారిని దేవరాపల్లి జడ్పీటీసీ కర్రి సత్యం, మండల పరిషత్ అధ్యక్షురాలు చింతల బుల్లి లక్ష్మీ, మాజీ డిప్యూటీ సీఎం సతీమణి బూడి రమణమ్మ , ఏ కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ దర్శించుకుని స్వామి వారి కరుణాకటాక్షాలు అందరిపైన ఉండాలని, మండలంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ముప్పల నగేష్ హత్య కేసును సిబిఐ కి అప్పగించాలి

- నగేష్ మృతి చెంది రెండు సంవత్సరాలు కావస్తున్నా మత్స్యకార విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగలేదు - అధికారంలోకి వస్తే వంద రోజుల్లో న్యాయం చేస్తామన్న నారా లోకేష్ ఎక్కడ? - శివాని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు సూన్యం - పోలీసులపై నమ్మకం లేకనే సిబిఐ విచారణ కు డిమాండ్ - కాశీబుగ్గ బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం ఎదుట నిరసన - నగేష్ కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమం చేపట్టిన న్యాయవాది దువ్వాడ శ్రీధర్(బాబా) - స్తంభించిన ట్రాఫిక్,పలాసలో నెలకొన్న ఉద్రిక్తత - నిరసన కార్యక్రమానికి తరలివచ్చిన నువ్వల రేవు మత్స్యకారులు - రంగ ప్రవేశం చేసిన పోలీసులు - సినీ ఫక్కీలో దువ్వాడ శ్రీధర్ (బాబా) ను అరెస్టు చేసిన పోలీసులు - పోలీసులు వాహనాన్ని అడ్డుకున్న మత్స్యకారులు - ఎట్టికేలకు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు దువ్వాడ శ్రీధర్ తరలింపు






**పలాస, జనవరి 24, మేజర్‌న్యూస్:** మత్స్య సామాజిక వర్గానికి చెందిన ముప్పల నగేష్ మరణించి దాదాపు 600 రోజులు గడిచినప్పటికీ ఇంతవరకు ఆ ఘటనపై ప్రభుత్వం స్పందించక పోవడం పట్ల నిరసనగా పలాస కాశీబుగ్గ కు చెందిన ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) నేతృత్వంలో శనివారం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట మృతుడి కుటుంబ సభ్యులతో పాటు నువ్వల రేవు గ్రామస్తులతో కలిసి ఆకస్మిక నిరసన కార్యక్రమం చేపట్టారు.వందలాదిమంది మత్స్యకారులు ప్ల కార్డులు చేపట్టి .. శివాని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ముప్పల నగేష్ మృతి పై సిబిఐ విచారణ చేపట్టాలంటూ.. చనిపోయిన కుటుంబానికి ఆదుకోవాలంటూ, వారంతా ముక్తకంఠంతో నినాదాలు చేశారు.ఒక దశలో మూడు రోడ్ల కూడలి నుంచి పలాస వైపు వెళ్లేందుకు ట్రాఫిక్ స్తంభించిపోయింది.శాంతి యుతంగా కొనసాగిన ఈ నిరసన కార్యక్రమం కొనసాగినంతసేపు పలాసలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.ఈ సందర్భంగా న్యాయవాది దువ్వాడ శ్రీధర్(బాబా) ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..ముప్పల నగేష్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి ఎచ్చెర్ల లోని శివాని ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతుండగా,అనూహ్యంగా మరణించాడని,అందుకు ఇంతవరకు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం స్పష్టమైన సమాధానం చెప్పలేదని,గడచిన ఎన్నికలలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ వ్యవహారంపై మాట్లాడుతూ,తాము అధికారం లోకి వస్తే వంద రోజులలో విచారణ చేపట్టి న్యాయం చేస్తామంటూ హామీ ఇచ్చారని దువ్వాడ శ్రీధర్ గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతున్న గాని ఇచ్చిన మాట నారా లోకేష్ తో పాటు జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా మత్స్యకారుడైన ముప్పల నగేష్ కుటుంబానికి న్యాయం చేయలేక పోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.నిరుపేద మత్స్యకారులైన ముప్పల నగేష్ తల్లిదండ్రులు కటిక పేదరికం అనుభవిస్తున్నారని,నగేష్ చనిపోయి దాదాపు 600 రోజులు కావస్తున్న గాని ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని, ప్రస్తుతం మృతుడి కుటుంబం వీధిన పడిందని,ఇంతవరకు ఈ కేసు ఎటువంటి పురోగతి సాధించలేదని,స్థానిక పోలీసులపై నమ్మకం లేకపోవడం వల్లే తాము సిబిఐ విచారణ కోరుతున్నామని దువ్వాడ శ్రీధర్ డిమాండ్ చేశారు.మృతుడు నగేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ వారికి అండగా నిలిచి శాంతియుతంగా పోరాటం చేస్తామని,తక్షణం శివాని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం పై చర్య తీసుకోవడమే కాక,ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేయాలని, అలాగే బాధిత మత్స్యకార కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఒక దశలో నిరసన కార్యక్రమం కొనసాగుతుండగా కాశీబుగ్గ పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎటువంటి అనుమతి లేకుండా నిరసన కార్యక్రమం చేపట్టడం నేరమని,తక్షణం ఈ నిరసన కార్యక్రమాన్ని విరమించాలంటూ పోలీసులు హుకుం జారీ చేశారు.దాంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.నాటకీయ పక్కిలో దువ్వాడ శ్రీధర్ కు అరెస్ట్ చేయడానికి బలవంతంగా పోలీసులు పోలీస్ వాహనం ఎక్కిస్తుండగా,నిరసన కార్యక్రమం చేపట్టిన మత్స్యకారులు వాహనాన్ని చుట్టుముట్టి బైఠాయించారు.తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ఉండి నిరసన చేస్తామంటూ మత్స్యకారులు పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.చాలాసేపు మత్స్యకారులకు పోలీసులు మధ్య వాగ్వివాదశీ జరిగింది.ఎట్టకేల కు పోలీస్ అధికారులు దువ్వాడ శ్రీధర్ తో ఫోన్లో మాట్లాడిన తర్వాత ఆయన్ని కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు తరలించారు.నిరసనకారులు కూడా స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్ కి తరలి వెళ్లారు.తమకు న్యాయం జరగాలంటూ .. తమ తరపున న్యాయ పోరాటం చేస్తున్న దువ్వాడ శ్రీధర్ ను పోలీసులు బలవంతంగా తీసుకువెళ్లి అరెస్టు చేయడం సబబు కాదని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మత్స్యకారుడైన ముప్పల నగేష్ కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని వారంతా స్పష్టం చేశారు.

# భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్పించొద్దు

### - బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఐజి గోపీనాథ్ జట్టి



**శ్రీకాకుళం, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆరోగ్య ప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో నిర్వహించనున్న రథసప్తమి మహోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ ఐజి గోపీనాథ్ జట్టి జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి తో కలిసి శనివారం సాయంత్రం ఆలయ పరిసరాల్లో చేపట్టిన పోలీసు బందోబస్తు, భద్రతా చర్యలు, క్యూ లైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల సౌకర్యాల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఆటంకాలు, అసౌకర్యాలు కలగకుండా ప్రశాంతంగా దర్శనం కల్పించే విధంగా అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఐజి సూచించారు. భద్రతా పరంగా సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ నిఘా, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర మానిటరింగ్ చేపట్టాలని ఆదేశించారు. రథసప్తమి సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, క్యూ లైన్లను సక్రమంగా నిర్వహించి భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హోరెత్తిన సిక్కోలు..!

- తమన్ మ్యూజికల్ నైట్‌తో రథసప్తమి వేడుకలకు ఘన ముగింపు - కోడి రామ్మూర్తి స్టేడియంలో సందడి.. ఉర్రూతలూగిన యువత ! - హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు





**శ్రీకాకుళం, జనవరి 24 మేజర్‌న్యూస్:** సూర్య భగవానుడి రథసప్తమి వేడుకలకు ఆరు రోజుల పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభను అద్దిన శ్రీకాకుళం నగరం, శనివారం రాత్రి కోడి రామ్మూర్తి స్టేడియంలో జరిగిన తమన్ మ్యూజికల్ నైట్‌తో హోరెత్తిపోయింది. వేల సంఖ్యలో తరలివచ్చిన యువత, ప్రజలతో స్టేడియం కిక్కిరిసిపోయింది. సినీ సంగీత దర్శకుడు తమన్ తన సంగీత ప్రదర్శనతో ప్రేక్షకులను ఉర్రూతలూగించగా, గాయకుల సందడి ఈ వేడుకలకు అదనపు ఆకర్షణగా నిలిచింది.

### - ప్రముఖుల సమక్షంలో..

ఈ అద్భుతమైన ముగింపు వేడుకలకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, తదితర జిల్లా యంత్రాంగం, వేల సంఖ్యలో ప్రజలు ఈ సంగీత విభావరిని తిలకించారు. యువ కథానాయకుడు ఆది కూడా హాజరై ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపారు. సంగీతం, సురభి నాటకం, రాంప్రసాద్, బుల్లెట్ భాస్కర్ జబర్దస్త్ స్కిట్లు, మిమిక్రీ, గోరటి వెంకన్న పాటలు, పల్సర్ బైక్ రమణ, కండక్టర్ ఝాన్సీ నృత్యాలు, డ్రోన్ షో, లేజర్ షో, శోభాయాత్ర, గ్రామీణ క్రీడలతో సాగిన ఆరు రోజుల శోభ రథసప్తమి ఉత్సవాల్లో చివరి రోజు కార్యక్రమాలు అద్భుతంగా సాగాయి. షెడ్యూల్ ప్రకారం జరిగిన ప్రతి ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ప్రదర్శనల చివరి రోజు శ్రీ సాయి నృత్య కళానికేతన్ (డి.దాత్రి టీమ్), జోషివ శివ డ్యాన్స్ అకాడమీ టీమ్?ల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 'ఢీ' సెలబ్రిటీలైన అక్సా ఖాన్, మణికంఠ, తేజస్వినిల గ్రూప్, సోలో డ్యాన్స్ పెర్ఫార్మెన్స్?లు యువతను ఉత్సాహపరిచాయి. రాజు బ్రదర్స్, మావుడూరి మ్యూజిక్ అకాడమీ సహా అన్ని వినూత్న ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. చివరగా రాత్రి 8 గంటల నుంచి మొదలైన ఎస్.ఎస్. తమన్ మ్యూజిక్ కచేరీతో వేడుకలు శిఖరాగ్రానికి చేరాయి. తమన్ తన మార్క్ ట్యూన్స్?తో స్టేడియాన్ని హోరెత్తించారు. యువత డ్యాన్స్?లతో, కేరింతలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ సంగీత ప్రదర్శన రథసప్తమి ఉత్సవాలకు అద్భుతమైన ముగింపునిచ్చింది. చివరగా డ్రోన్ షో కార్యక్రమాలకే హైలైట్ గా నిలిచింది.

# స్వచ్ఛతకు ప్రాధాన్యతనివ్వండి

## - లక్ష్యంగా జీరో గ్యాప్ శానిటేషన్ లో పిలుపునిచ్చిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**విశాఖపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా విశాఖ లో పారిశుధ్యం,పరిశుభ్రత లో లోపాలను గుర్తించి సవరిస్తూ స్వచ్ఛత కు ప్రాధాన్యత నివ్వాలని, స్వచ్ఛ విశాఖ అభివృద్ధికి సహకరించాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన బీచ్ రోడ్డు వైఎంసిఏ సమీపంలో "జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అందరితో కలిసి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2026 కు సంబంధించి ప్రతినెల మూడవ శనివారం నిర్వహించవలసిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల మార్గదర్శకాలను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రూపొందించి విడుదల చేసిందన్నారు. ఆ మార్గదర్శకాలలో భాగంగా నేడు "జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర " కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగిందన్నారు. విశాఖ నగరంలో అన్ని వార్డులలో స్వచ్ఛతలో , పారిశుద్ధ్యంలో లోపాలు లేకుండా లోటుపాట్లను గుర్తించి సవరించాలని అధికారులకు సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర , స్వచ్ఛ విశాఖ నా బాధ్యత, నా ఇంటి పరిసరాలు పరిశుభ్రతకు నా వంతుగా కృషి చేస్తానని ప్రతి పౌరుడు భావించేలా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.విశాఖ నగరానికి ఎన్ని పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చినా ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే ప్రథమ కర్తవ్యం గా కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి స్వస్తి పలకాలని, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని, బహిరంగ మల ,మూత్ర విసర్జనకు స్వస్తిపలికి ప్రజా,సామాజిక మరుగుదొడ్లను వినియోగించాలని, స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ధ్యేయంగా స్వచ్ఛ విశాఖ అభివృద్ధికి విశాఖ నగర ప్రజలు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, అధికారులు కలిసి ప్రైవేట్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలకు లైసెన్స్ సర్టిఫికెట్లను, పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ సామాగ్రిని అందించి, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన పోస్టర్ను విడుదల చేశారు.నగరంలోనున్న సెప్టిక్ ట్యాంకు ఉన్నవారు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పరిశుభ్రత దిశగా 14420 ఫోన్ నెంబర్ కు సంప్రదించి సెప్టిక్ ట్యాంకులను పరిశుభ్రపరచుకోవాల్సిందిగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి.నరేష్ కుమార్ ఈ కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, సహాయక వైద్యాధికారి బి ప్రసాదరావు, బయాలజిస్ట్ సాంబమూర్తి, శానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ, సచివాలయ కార్యదర్శులు, పలువురు నివాసితులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను ప్రారంభించిన మేయర్




## - మేళాలో 350 మంది విద్యార్థులు ఎంపిక

విశాఖపట్నం, మేజర్ న్యూస్:

నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన పెందుర్తిలోని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ కోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూటమి ప్రభుత్వముతోనే సాధ్యమని పేర్కొన్నారు.బాలాజీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ సౌజన్యంతో నిర్వహించిన మెగా జాబు మేళాకు విశేష స్పందన లభించిందని, ఈ జాబ్ మేళాలో 27 కంపెనీలు పాల్గొన్నాయని, దాదాపు 800 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 300 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ నిరుద్యోగులైన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు తో పాటు ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ కోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 300 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ అయిత సింహాచలం, ఆంధ్రప్రదేశ్ డిగ్రీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జెర్రిపోతుల రమణాజీ, విశాఖ స్కిల్ డెవలప్మెంట్ అధికారి టి. చాముండేశ్వరరావు, కళాశాల ప్రతినిధి దాసరి శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**పద్మనాభం, జనవరి 24, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మండలంలో ఉన్నటువంటి అన్ని శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కాకర ఆనందరావు మాట్లాడుతూ అందరు తమ వంతుగా మొక్కలు నాటాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో శ్రద్ధ చూపించాలని తెలిపారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని ఆఫీసులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఇంచార్జ్ ఎంపీడీవో వి నగేష్ మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.తడి చెత్త, పొడి చెత్తను ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి సేకరిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, అందరూ తమ వంతుగా మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. ఈ



కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వి నగేష్ ,తహశీల్దార్ కాకర ఆనందరావు, మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు, ఏపిఓ రమణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామల,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,మండల నాయకులు పాల్గొన్నారు.

## ఏయూ బాల్ బ్యాడ్మింటన్ మహిళ టీమ్ ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం బాల్ బ్యాడ్మింటిన్ మహిళల యూనివర్సిటి జట్టు ఎంపికలు ఏయూ టెన్నిస్ ప్రాంగణంలో జరిగాయి. ఈపోటీలను ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి పాల్గొని శనివారం ప్రారంభించారు. బాల్ బ్యాడ్మింటెన్ పోటీల్లో పాల్గొన్న వివిధ కళాశాలల క్రీడాకారులను అభినందించారు. ఇక్కడం ఎంపికయిన క్రీడాకారులు సౌత్ ఇండియా బాల్ బ్యాడ్మింటెన్ పోటీల్లో పాల్గొనేందుకు అకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఐఐపిఈ స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సమతా కళాశాల పీడీ రామకృష్ణ, పి డి రాజేష్, గాయత్రీ కళాశాల పీడీ డాక్టర్ ఉమాదేవి, పిడి మంగళగౌరి, సెంట్ యాన్స్ వీడీ సంధ్యారాణి. వివిధ కళాశాలలు నుంచి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 19వ అయిష్ట టెన్నిస్ టోర్నమెంట్ లో ప్రారంభమైన క్వాలిఫైయింగ్ రౌండ్స్

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 24, మేజర్‌న్యూస్:** 19వ సీఎం ఆర్ అయిష్ట టెన్నిస్ టోర్నమెంట్లో శనివారం 35 ప్లస్ 45 ప్లస్ 55 ప్లస్ 65 ప్లస్ 75 ప్లస్ లో సింగిల్స్ క్యాటగిరిలో క్వాలిఫైయింగ్ మొదటి రౌండ్ మ్యాచులు హోరాహోరీగా జరిగాయి. ఈ మ్యాచ్ లని ఆఫీసర్ క్లబ్, సెంచరీ క్లబ్, మరియు వాల్తేర్ క్లబ్ లో జరిగాయి. క్వాలిఫైయింగ్ రౌండ్ల 45 ప్లస్ లో మణిపూర్ కు చెందిన అక్కో జామ్ ఆంధ్రకు చెందిన చైతన్య పై 9-6 తో గెలిచారు అలాగే 45 ప్లస్ లో డాక్టర్ నవీన్, సందీప్ పై 9-2 తో గెలిచారు 65 ప్లస్ లో డాక్టర్ రాంబాబు, పి వి వి శంకర్ రావు పై 9-5 తో గెలిచారు 70 ప్లస్ క్యాటగిరిలో మూర్తి రాజు తెలంగాణకు చెందిన గౌతం పై 9-5 స్కోర్ తో గెలిచారు. రేపటి నుంచి అన్ని క్యాటాగిరిలో డబల్ క్వాలిఫైయింగ్ మ్యాచులు జరుగుతాయి . కార్యక్రమంలో టోర్నమెంట్ డైరెక్టర్ కే సతీష్ టోర్నమెంట్ సెక్రెటరీ డి ఎస?న్ రాజు, అయిస్ట్ వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు భద్రత, విద్య, వైద్యం, హక్కులు, కల్పించాలిన అవసరం ఉంది

- డైరెక్టర్ ఆచార్య ఎ. పల్లవి




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 24, మేజర్‌న్యూస్:** బాలికలకు భద్రత. విద్య, వైద్యం హక్కులు కల్పించాల్సిణ అవసరం ఉందని ఏయూ డాక్టర్ దుర్గాబాయ్ దేశముఖ్ సెంటర్ ఫర్ విమెన్స్ స్టడీన్ డైరెక్టర్ ఆచార్య ఎ. పల్లవి అన్నారు. శనివారం ఏయూ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని బాలికలకు చిత్రలేఖనం, పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది జనవరి 24న భారతదేశంలో జాతీయ బాలికా దినోత్సవం జరుపుతారని ఈ నేపథ్యంలో బాలికలకు ఎదుర్కోనే వివక్ష వంటి సమస్యలపై అవగాహన పెంచడం కోసం ఈ కార్యక్రమం ద్వారా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బాలికలు ఎదుర్కొనే వివక్ష అణచివేత ను నిర్మూలించడానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం బాలికల కోసం బేటీ బచావో బేటీ పడావో సుక్య సమృద్ధి యోజన వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆచార్య నిరూపరాణి మాట్లాడుతూ బాలికలు కుటుంబానికే కాకుండా దేశ అభివృద్ధికి కూడా కీలక పాత్ర పోషిస్తారన్నారు. బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గీతం ప్రొఫెసర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బాలికలకు సమాన అవకాశాలు బాలికలను గౌరవించడం వంటి భవిష్యత్తు కార్యక్రమాలు ప్రధానంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ విమెన్స్ స్టడీస్, స్టాఫ్, ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ జి. సుధారాణి, కోకరస్పాండెంట్ నాగేశ్వరరావు డాక్టర్ రవి. ఉష తదితరులు స్థాన్నారు.

## కెజిబివి పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



**ఆనందపురం, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆనందపురం కెజిబివి పాఠశాలలో భీమిలి ఐ సి టి ఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమిలి ప్రాజెక్ట్ సీడీపీఓ శ్రీమతి ఎం. శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, బాలికా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. బాలికలు తమ ఉన్నత భవిష్యత్తు కోసం శ్రమించి, అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగరాజు మాట్లాడుతూ, విద్యే బాలికల జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని, చదువుతోనే స్వావలంబన సాధ్యమవుతుందని తెలిపారు. బాలల రక్షణాధికారి దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ, స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని బాలికలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఎస్ ఐ హరీష్ బాలికలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పిస్తూ, తమ హక్కులు తెలుసుకొని అవసరమైనప్పుడు చట్టపరమైన సహాయం పొందాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డా. సబీనా భాను బాలికలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ఆరోగ్యమే మంచి జీవితానికి పునాది అని పేర్కొన్నారు. లీగల్ ఆఫీసర్ అనిజ కుమారి బాల్యవివాహాల దుష్పరిణామాలను వివరించి, బాల్యవివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణ, కెజిబివి ప్రిన్సిపాల్ నాగమణి, సూపర్వైజర్ రత్నం, చైల్డ్?లైన్ ప్రతినిధి గిరిబాబు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థుల కు శక్తి యాప్ తోడు...

- విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన విశాఖ పోలీసులు
- శక్తి యాప్ నుంచి సైబర్ నేరాల వరకు కీలక అంశాలపై మార్గనిర్దేశం




(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడంతో పాటు, నేరాల నివారణపై ముందస్తు జాగ్రత్తలు కల్పించే లక్ష్యంతో విశాఖ నగర పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలో విద్యార్థుల కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు విద్యార్థులకు "శక్తి" యాప్ వినియోగ విధానంను వివరించి, అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందేందుకు ఈ యాప్ ఎలా ఉపయోగపడుతుందో అవగాహన కల్పించారు. అలాగే ట్రాఫిక్ నియమాల పాటింపు, రోడ్డు భద్రతపై కీలక సూచనలు అందించారు. అవగాహన కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాల కార్మిక వ్యవస్థ, పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, అలాగే మత్తు పదార్థాల వలన కలిగే దుష్పరిణామాలు వంటి అంశాలపై విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. చట్టాన్ని గౌరవిస్తూ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఈ కార్యక్రమానికి మంచి స్పందన తెలుపుతూ, తమ సందేహాలను పోలీస్ అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులను సురక్షిత భవిష్యత్తు వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పాఠశాల యాజమాన్యం అభిప్రాయం వ్యక్తం చేసింది. నగరంలో నేరాల నివారణకు ప్రజల సహకారం అత్యంత అవసరమని, ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని విశాఖ నగర పోలీసులు తెలిపారు.

# అఖిలాంధ్ర సాధు పరిషత్ కు చిన్న శ్రీను రూ. 1లక్ష విరాళం

- అఖిలాంధ్ర సాదు పరిషత్ 60వ మహాసభలో ప్రకటన



**పద్మనాభం, జనవరి 24, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం మద్ది పంచాయతీ పరిధిలో ఎం వి వి బిల్డర్స్ లేఔట్ లో అఖిల ఆంధ్ర సాధు పరిషత్ 60వ మహాసభలలో రెండవ రోజు ప్రముఖులు ఈ మహాసభలలో పాల్గొన్నారు. ముఖ్యంగా భీమిలి నియోజకవర్గం వైఎస?ర్సిపి ఇన్చార్జ్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) హాజరై పుణ్య సాధువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం స్వాములు చిన్న శ్రీనుకు సాలువతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ ధర్మ ప్రచారానికి కృషి చేస్తున్న సాధువుల సేవలు అమూల్యమైనమని కొనియాడారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ అఖిల ఆంధ్ర సాధు పరిషత్తు షష్ట్యబ్ది (60)వ మహాసభలకు వచ్చి స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలని, అందరూ ఒకరినొకరు గౌరవించుకోవాలని చెప్పారు. భారీ ఎత్తున రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడానికి సహకరించిన స్థానికంగా ఉన్న నాయకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇంత మంచి కార్యక్రమానికి తన వంతు సహాయంగా రూ.1 లక్ష లు విరాళాన్ని అందించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావు ఈ భక్తి మహాసభల్లో పాల్గొని స్వాముల ఆశీర్వాదం పొందారు. ఆయనను ఘనంగా సాలువాతో సన్మానించి నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు హాజరై భక్తి ఉపన్యాసాలను ఆలకించినారు. ఈ భక్తి మహాసభలకు స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, టిడిపి మాజీ



మండల అధ్యక్షులు కాళ్ళ నగేష్ కుమార్, టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల వెంకట సత్యనారాయణ, వైసీపీ యువత అధ్యక్షులు బి.సత్యనారాయణ, పద్మనాభం నాయకులు కంటుబోతు ఎర్రి నాయుడు , తాళాడు పద్దు, వివిధ మండలాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపురం-2 టౌన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్

- విశాఖ పోలీసుల కట్టుదిట్టమైన తనిఖీలు
- సరైన ధృవపత్రాలు లేని 19 వాహనలు సీజ్

(మల్కాపురం : మేజర్ న్యూస్)

నగరంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో విశాఖ పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ను నిర్వహించారు. డా. శంఖబ్రత బాగ్చి, కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, మల్కాపురం మరియు 2-టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రత్యేక తనిఖీలు అధికారులు చేపట్టారు. ఆపరేషన్?లో భాగంగా పోలీసు బృందాలు శనివారం ఉదయం నుంచే ప్రాంతాన్ని పూర్తిగా కవర్ చేసి, ప్రతి వీధి,ప్రతి ఇంటిని నిశితంగా తనిఖీ చేశాయి. అనుమానాస్పద



వ్యక్తులు, వాహనాలు, పత్రాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలనలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో సరైన ధృవపత్రాలు లేని 19 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నేరాలకు అవకాశం లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వల్ల స్థానికంగా భద్రతాభావం మరింత పెరిగిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనుమానాస్పద కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి అంశాలను సహించేది లేదని, నేర నియంత్రణలో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్ వంటి ప్రత్యేక ఆపరేషన్లు తరచుగా నిర్వహిస్తామని పోలీస్ అధికారులు తెలిపారు.

# మధురవాడ లో విషాద ఘటన..!

- స్విమ్మింగ్ పూల్ లో వృద్ధుడు మృతి
- దర్యాప్తు చేస్తున్న పీఎంపాలెం పోలీసులు

**మధురవాడ, జనవరి 24, మేజర్‌న్యూస్:** మధురవాడ చంద్రంపాలెం శిల్పారామంలో ఉన్న జానూస్ ది వాటర్ పార్కు స్విమ్మింగ్ పూల్‌లో ఈతకు దిగిన వృద్ధుడు మృతి చెందడం విషాదం కలిగించింది. స్విమ్మింగ్ పూల్ లోకి దిగిన సమయంలో కనకం ఆనంద్ (63) అకస్మాత్తుగా అపస్మారక స్థితికి చేరుకుని మృతి చెందినట్లు సిబ్బంది తెలిపారు. స్విమ్మింగ్ పూల్ సిబ్బంది వెంటనే స్పందించి ఆనంద్?ను నీటి నుంచి బయటకు తీసి సీపీఆర్ చేయగా, ఎలాంటి ఫలితం లేకపోయినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పీఎంపాలెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ఒడిశా రాష్ట్రం జైపూర్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ప్రస్తుతం మధురవాడలోని సాయి ప్రియా గార్డెన్స్, పారడైస్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నట్లు సమాచారం. ఇటీవల చెన్నై వెళ్లిన ఆనంద్, తన భార్య సంవత్సరికం కార్యక్రమాన్ని జనవరి 21న నిర్వహించేందుకు విశాఖకు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం తిరిగి చెన్నై వెళ్లేందుకు రేపు ఉదయం విమాన టికెట్ కూడా బుక్ చేసుకున్నట్లు తెలిసింది. కనకం ఆనంద్?కు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారు కనకం పృథ్వి రాజ్, అక్షయ్, వంశీగా గుర్తించారు. ముగ్గురు కుమారులు వేర్వేరు ప్రాంతాల్లో



ఉద్యోగాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రాంభించారు పీఎంపాలెం పోలీసులు.

## పరిసరాల శుభ్రత మన అందరి బాధ్యత

**- కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ**



**ఆరిలోవ, జనవరి 24, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డులో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు శివాజీనగర్-2(40గజాలు) లో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి మీ ఇంటికి మీ ఇంటి ముందుకు వచ్చే క్లాప్ వాహనాలకు అందించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రి కళ్యాణ్ సూపర్వైజర్లు బంగారు నాయుడు,మౌళి, కూటమి నాయకులు కృష్ణ, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే ప్రాణ నష్టమే



**ఆనందపురం, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం సత్తారు చెక్ పోస్ట్ దగ్గర ఉన్నటువంటి ట్రాన్స్ఫారం వైర్లు చుట్టుపక్కల ప్రజలను భయాందోళనకు గురి చేసే విధంగా బయటకు వేలాడుతూ ఉన్నాయి. పక్కనే టిఫిన్ షాపు ఉండటంతో ట్రాన్స్ఫారం వైర్లు చేతుకు అందేటట్లు ఉండటం వలన ఎవరికైనా తగిలితే జరిగే నష్టంపై ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా బస్ స్టాప్ ఉండటం, పెందుర్తి వెళ్లడానికి మెయిన్ జంక్షన్ అయినటువంటి ఈ ప్రాంతంలో ఇలా ట్రాన్స్ఫారం వైర్లు బయటకు వదిలేయడంపై అధికారులపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ జంక్షన్ లో ఇలా భయంకరమైన పరిస్థితిలో వైర్లు బయటకు కనిపిస్తున్నా అధికారులు మాత్రం మాకేంటి సంబంధం అనే విధంగా చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత తోనే ఆరోగ్యం

**- విమ్స్ డైరెక్టర్ రాంబాబు**

**- విమ్స్ లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర**



**ఆరిలోవ, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆరోగ్యంగా ఉండటంలో వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో కీలకమని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విమ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విమ్స్ సిబ్బంది చేత వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత కోసం రోజులో కొంత సమయాన్ని కేటాయించాలని తద్వారా ఆరోగ్యంగా ఉండటంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అన్నారు. మనం మన వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇతరులకు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ వారిని కూడా ఈ మహా యజ్ఞములో భాగ్యస్వాములు అయ్యే విధంగా ప్రోత్సహించాలన్నారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు మనం ఎప్పటికప్పుడు చేతులు కాళ్లు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణంలో రోగులకు వ్యక్తిగత పరిశుభ్రత పై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.. అలాగే ఆసుపత్రిలో ఉన్న మరుగుదొడ్లు పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణంలో బయో మెడికల్ మేనేజ్మెంట్ వ్యర్థాలను ఎలా వేరు చేస్తున్నారో పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు..

# రెండు ఎంటర్ ప్రెన్యూర్ షిప్-స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్స్

**విశాఖ ఎద్యుకేషన్, జనవరి 24, మేజర్‌న్యూస్:** గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ కోర్సుల కళాశాలలో రెండు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ --స్కిల్ డెవలప్?మెంట్ ప్రోగ్రామ్స్ ఈ ఎస్ డి పి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో స్కిల్ బేస్డ్ ట్రైనింగ్ ఇన్ సోలి?డవర్క్స ఫర్ 3డి మోడల్లింగ్ అండ్ ఇంజనీరింగ్ అప్లికేషన్స్ "స్కిల్ బేస్డ్ ట్రైనింగ్ ఆన్ రియల్ టైం అప్లికేషన్స్ యూ సింగ్ ఐఓటీ ఉన్నాయి.ప్రధానాంశాలలో భాగంగా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి స్కిల్ డెవలప్?మెంట్ కార్యక్రమాలు ఎంతో అవసరంని ఎం.టెక్, డిప్యూటీ డైరెక్టర్ (ట్రైనింగ్ ఏ పి సి యూ ఏం ఎస్ ఏం ఈ టూల్ రూమ్ - సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ సి ఐ టీ డి సాలిడ్ వర్క్స ఐ ఒ టీ ఎస్. వెంకట కృష్ణ అన్నారు.



ఇటు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై ప్రాక్టికల్ శిక్షణ విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను విస్తృతంగా పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొని అవసరమైన హాజరు తుది అంచనాల్లో అర్హత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయబడతాయన్నారు.

# ప్రజ సమస్యలపై సిపిఎం పార్టీ పోరాటం

**ఆరిలోవ, జనవరి 24, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలో గల రామకృష్ణాపురంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా, విద్యుత్ చార్జీలు పెంపుదలకు, నిత్యావసరవస్తుల పెంచిన ధరలు తగ్గించాలని, అదాని స్మార్ట్ మీటర్లు ఒప్పందం రద్దు చేయాలని సిపిఎం పార్టీగా పాదయాత్ర చేయడం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు ఇస్తూ నినాదాలతో ఈ పాదయాత్ర జరిగింది. ఆరిలోవ సిపిఎం పార్టీ నాయకులు వి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పనికి ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతంలో అమలు చేయడానికి వామపక్షాలు పోరాటం ఫలితంగా చట్టం చేశారని ఆ చట్టాన్ని మార్చడానికి ప్రస్తుత కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగిస్తూ పని దినాలు పెంచాలని రోజు కూలి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ చట్టంలో మార్పులు చేయడం వల్ల పని దినాలు తగ్గడంతో పాటు వారికి వచ్చే రోజు కూలి కూడా తగ్గుతుందని, నిధులు కూడా తగ్గించడం అన్యాయమని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం



మాదిరిగానే పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని విమర్శించారు. మరో ప్రక్క కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై భారాలు వేయడం అన్యామని అన్నారు. పనిచేసే కరెంటు మీటర్లు ఉండగా అదాని స్మార్ట్ మీటర్లు ఒప్పందాన్ని అమలు చేస్తూ ఈ స్మార్ట్ మీటర్లు వేయటం అన్యాయమని అన్నారు. దీనివలన ప్రజలపై మరింత కరెంటుభారాలు పెరుగుతాయని విమర్శించారు. తక్షణం పెంచిన ధరలతో పాటు కరెంటు చార్జీలు తగ్గించాలని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, అదాని స్మార్ట్ మీటర్లు ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని, పని గంటల పెంపుదల రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో సిపిఎం కార్యకర్తలు 20 మంది పాల్గొన్నారు. వి నరేంద్ర కుమార్,పి.శంకర్రావు, ఐ సి నాయుడు, ఆదినారాయణ పాదయాత్రకు నాయకత్వం వహించారు.

# దారపాలెంలో అక్రమ నిర్మాణాలపై బాదుడు

- **కనికారం లేదు - కరుణ అసలే లేదు**
- **బిల్డింగ్ గోడలపై బి. పి. ఎస్ అని రాస్తే చర్యలు తప్పవు**
- **విశాఖ జీవీఎంసీ కమిషనర్**

**ఆరిలోవ, జనవరి 24, మేజర్‌న్యూస్:** ఆరిలోవ పరిసర ప్రాంతాలపై ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న భవనాలపై జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెర్ర చేశారు. గత కొంతకాలంగా బి పి ఎస్ పేరుతో అదనపు అంతస్తులు చేపట్టి బీపీఎస్ లేని వారు కూడా బిల్డింగ్ గోడలపై బి పి ఎస్ అని రాసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులను మోసగిస్తూ, జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతున్నారు. గత ప్రభుత్వంలో సచివాలయాలలో ఎక్కువ సిబ్బంది ఉండడం తో నిర్మాణాలు చేపట్టడానికి భయపడేవారు. అనుమతులు లేకుండా కట్టడాలు జరిగితే వాటిపై చర్యలు కఠినంగా ఉండేవి. ప్రభుత్వం మారిన తర్వాత సచివాలయం వ్యవస్థ పని విషయంలో నిర్లక్ష్యం, సిబ్బంది కొరత ఇబ్బందులకు



గురవుతున్నారు. దీనితోపాటు టిడిపి నాయకులకు ఒత్తిడి వంటి వాటికి సచివాలయం సెక్రటరీలు బలైపోతున్నారు. జోన్ల మార్పిడి తో ఏసీపీలు మారడం వంటివి ఏర్పడడంతో ఇప్పుడిప్పుడే అధికారుల వ్యవహారాల శైలి మార్చుకున్నట్లు తెలుస్తుంది. ఇదే విధంగా విధులు నిర్వహిస్తుంటే ఎంతటి వాడైనా భయపడవలసిందే అంటున్నారు పలువురు. వివరాల్లోకి వెళితే జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో గల దారపాలెంలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా మూడు వందల గజాలపైగా హెవీ హై టెన్షన్ టవర్స్ వైర్ల కింద ఓ వ్యక్తి భారీ నిర్మాణం చేపట్టారు. దానికి తోడు జీవీఎంసీని మోసగిస్తూ అతనే సొంతంగా ప్లాన్ గీసుకొని నిర్మాణం చేపడుతున్న వద్ద ప్లాన్ పెట్టి సచివాలయం సిబ్బందిని, అధికారులను మోసగించారు. ఈ విషయం తెలిసిన వెంటనే పైనాపిల్ కాలనీ సచివాలయం సెక్రటరీ రాము స్పందించి వెనువెంటనే అక్రమ నిర్మాణం పై కొరడా గులిపించి స్లాబ్ చుట్టూ పెద్ద రంధ్రాలు పెట్టించారు. అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు, బిపిఎస్ పేరును ఉపయోగించి అక్రమ కట్టడాలు జరిపితే చర్యలు తప్పవని జీవీఎంసీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి, అధికారులు హెచ్చరించారు.

# పండగలో పెందుర్తి పోలీసుల అవగాహన

## క్రీడలతో పాటు మత్తు పదార్థాల నివారణపై సందేశం

(పెందుర్తి : మేజర్ న్యూస్)

పులగానిపాలెం గ్రామ దేవత మర్లమాంబ పండగ సందర్భంగా, శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్లు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్ల ప్రారంభోత్సవానికి పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఐ సతీష్ క్రీడాకారులు మరియు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, పండగను అందరూ క్రమశిక్షణతో, కలిసిమెలిసి, ఆనందంగా జరుపుకోవాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకుండా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలనే భావంతో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో భాగంగా, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ద్వారా మత్తు పదార్థాల వినియోగం, నిల్వ మరియు రవాణా వల్ల కలిగే తీవ్రమైన నష్టాలను గ్రామస్తులకు వివరించారు. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, కుటుంబాలు మరియు సమాజం దెబ్బతింటాయని స్పష్టంగా



అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే, వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడలతో పాటు సామాజిక బాధ్యతను కలిపి, గ్రామస్థుల్లో మత్తు పదార్థాలపై చైతన్యం కలిగించడంలో పోలీసులు కీలక పాత్ర పోషించారు. గ్రామస్తులు కూడా ఈ అవగాహన కార్యక్రమాన్ని హర్షాతిరేకంగా స్వీకరించారు.